తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

epaper.vaartha.com WWW.VAARTHA.COM fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

12-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 133 పేజీలు: 10+4 వెల: 6.50



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



18న వారణాసికి ప్రధాని మోడీ 5లో

ఉద్ధవ్ ధాకరేకు గాలం వేస్తున్న బిజెపి 7లో




## కొత్త మంత్రుల బాధ్యతల స్వీకారం

2లో



## రేపు ఇటలీకి ప్రధాని మోడీ

జి-7 సదస్సుకు హాజరు

3లో



## ఒడిశా సిఎంగా మోహన్ మాఝీ

నేడు ప్రమాణం

5లో



మంగళవారం విజయవాడలో ఎన్డీయే శాసన సభాపక్ష భేటీలో పవన్, చంద్రబాబు

### ఏపి సిఎంగా చంద్రబాబు

# ప్రమాణం నేడే

ముహూర్తం ఉదయం 11.27 గం

హాజరుకానున్న ప్రధాని మోడీ, అమిత్‌షా, చిరంజీవి

అమరావతే రాజధాని: చంద్రబాబు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు ఇవ్వని అపూర్వమైన తీర్పును ప్రజలు అందించారని,ఇది తానెన్నటికి మరువలేని విషయమని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు.ఇక రాష్ట్రంలో మూడు రాజధానుల ఆటలాడే పరిస్థితి లేద న్నారు.అమరావతే రాజధానిగా ఉంటుందన్నారు.విశాఖను ఆర్థిక, ఆధునిక రాజధానిగా చేసుకుం దామన్నారు.మంగళవారం తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ,బిజెపి మహాకూటమి శాసనసభా పక్ష బేటీ విజయవాడ ఎ-వన్ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది.ఈ బేటీలో

>>2

# 40కి పెరిగిన కారుణ్యం

ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం

నెరవేరిన ముఖ్యమంత్రి రేవంత్ హామీ





**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్11:** సింగరేణి కార్మిక కుటుంబాలు ఏళ్లుగా డిమాండ్ చేస్తున్న కారుణ్య నియామకాలు వయో పరిమితి పెంపు కార్యరూపం దాల్చింది. సింగరేణిలో ఉద్యోగం చేస్తూ అకాల మరణం చెందిన వారి కుటుంబాల్లో ఒకరికి, అనారోగ్యంతో (మెడికల్ అన్‌ఫిట్) ఉద్యోగ విరమణ చేసిన వారి పిల్లలను బదిలీ కార్మికునిగా కారుణ్య నియామకాల కిందఉద్యోగంలోకి తీసుకుంటారు. గతంలో 18 ఏళ్ల నుంచి 35ఏళ్లలోపే వారినే కారణ్యనియామకాల కింద దీసుకునేవారు. కరోనా కాలంలో రెండేళ్ల పాటు వైద్య పరీక్షలు నిర్వహించకపోవడంతో సింగరేణి కార్మికుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణంలోకి తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కారుణ్య నియామకాల వయో పరిమితిని పెంచుతామని హామీ ఇచ్చారు. సిఎంమ రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు కారుణ్య నియామకాల వయోపరిమితిని 35నుంచి 40 ఏళ్లకు పెంచుతూ సింగరేణి సంస్థ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. వయో పరిమితి సడలిస్తూ ఇచ్చిన ఉత్తర్వును 2018 మార్చి 9వ తేదీ నుంచి అమలు చేస్తారు. ప్రస్తుత ఉత్తర్వుతో సింగరేణిలో వందలాది కుటుంబాలకు ప్రయోజనం కలగనుంది.

**2018 మార్చి నుండి వర్తింపు-సిఎండి బలరామ్**

సింగరేణ సిఎండి ఎన్ బలరామ్ మాట్లాడుతూ 2018 మార్చి 9వ తేదీ నుండి ఈ గరిష్ట వయోపరిమితి సడలింపును వర్తింప చేయను న్నట్లు చెప్పారు. ఇందువల్ల 300 మందికి తక్షణమే ప్రయోజనం చేకూరనుందన్నారు. రానున్న రోజుల్లో మరింత మందికి ఈ నిర్ణయం వల్ల లబ్ధి చేకూరుతుందని వివరించారు. కాగా వయో పరిమితి దాటిన వాళ్లు సింగరేణి ద్యోగాల కోసం దొంగ ధృవీకరణ పత్రాలతో, తప్పుడు మార్గాలను ఆశ్రయించడం వల్ల అటువంటి వారు విజిలెన్స్ కేసులు ఎదుర్కొంటున్నారని, వయో పరిమితి పెంపు నిర్ణయంతో ఇటువంటి అక్రమాలకు తెరపడుతుందన్నారు. సిఎం, డిప్యూటీ సిఎం సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడిచారు. దీంతో అర్హులైన కారుణ్య కుటుంబాలకు చెం దిన వారికి వెంటనే ఉద్యోగాలు కల్పిం చడం జరుగతుందన్నారు. దీని కోసం సంబంధిత ఏరియాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అయితే ఇదే సమయంలో ఇప్పటికే ఉద్యోగానికి బదులు ఏక మొత్తంలో సొమ్ము తీసుకున్న (పరిహారం) వారికి కాని, అర్హులైన వేరే వారసునికి ఉద్యోగం పొందిన వారు కాని ఈ కొత్త సవరణ ప్రకారం తిరిగి ఉద్యోగం పొందే అవకాశం లేదని సిఎండి స్పష్టం చేశారు.

## సిఎం, మంత్రులకు బయోమెట్రిక్!

సెక్రటేరియట్ సహా రాష్ట్రవ్యాప్తంగా అమలుకు సిఎం యోచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్11:** త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్ హాజరను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. సచివాలయలోకి వెళ్లేటప్పుడు, బయటకు వెళ్లేటప్పుడు ముఖ్యమంత్రి,మంత్రులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,కార్యదర్శుల

>>2





### రాష్ట్ర బిజెపి ఛీఫ్‌గా

## ఈటల ఖరారు?

జాతీయ ప్రధాన కార్యదర్శిగా అరుణ!


**హైదరాబాద్,నజూన్ 11 ప్రభాతవార్త:** కేంద్రమంత్రి వర్గం కూర్పు పూర్తయింది. దేశ వ్యాప్తంగా రాష్ట్రాల వైపు బిజెపి అధిష్టానం దృష్టిసారిం చింది. సంస్థాగతంగా బలోపేతం చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా పలు రాష్ట్రా లో అధ్యక్ష మార్పులు అందులో భాగంగా తెలం గాణలో రాష్ట్ర అధ్యక్షుడు మార్పు చేయనున్నట్లు సమాచారం. రాష్ట్ర అధ్యక్ష పదవికి సీనియర్ నేత, మల్కాగిరి ఎంపి ఈటల రాజేందర్ పేరు దాదారు ఖరారు అయినట్లు తెలిసింది. అయితే దీనికి సంబంధించి మరో వారం రోజుల్లో ప్రక టించే అవకాశం ఉంది. కేంద్రమంత్రివర్గంలో కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్‌లకు అవకాశం దక్కింది. ఈ స్థానంలో కొత్త వారికి అవకాశం ఇవ్వనున్నారు. ఒకే వ్యక్తికి ఒకే పదవి అనే నినా దంతో ముందకు వెళ్లాలని నిర్ణయించారు. కేబినెట్ పదవి ఆశించి భంగపడిన ఎంపిలకు అవకాశంఇవ్వాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఇప్పటికే బిజెపి రాష్ట్ర

>>2

### 'ట్యాపింగ్'పై కోర్టులో

## ఛార్జిషీటు దాఖలు

భుజంగరావు, తిరుపతన్నల బెయిల్ పిటిషన్లపై వాదనలు పూర్తి, తీర్పు వాయిదా



**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసు కుంది. ఈ కేసులో ఇప్పటి వర కు వెలుగు చూసిన వివరాలు, అరెస్టయిన నిందితులు, పరారీలో వున్న వారి వివరాలను పశ్చిమ మం డల పోలీసులు మంగళవారం నాడు నాంపల్లి కోర్టుకు ఛార్జిషీట్ రూపంలో అందజేశారు. ఫోన్ ట్యాపింగ్ ఉదంతంపై గత మార్చి నెల పదవ తేదీన ఎఫ్ఐఆర్ నమోదు కాగా ఈ కేసులో మొదట ఎస్ఐబిలో పని చేసిన అప్పటి డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్ రావు అరెస్టవడం తెలిసిందే. అనంతరం అతను ఇచ్చిన సమాచారం మేరకు అప్పట్లో భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పిగా వున్న భుజంగరావు, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ వింగ్‌లో అదనపు ఎస్పిగా వున్న తిరుపతన్నలను అరెస్టు చేయడం విదితమే. దీని తరువాత వీరిచ్చిన సమాచారం ఆధారంగా హైదరా బాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావును కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఇలా ఫోన్ ట్యాపింగ్ కేసులో నలుగురు అరెస్టయ్యారు. ఇదే సమయంలో ఈ నలుగురిని కస్టడీలోకి తీసుకుని విచారించగా ఈ మొత్తం గోల్‌మాల్ వ్యవహారానికి అప్పట్లో ఎస్ఐబి చీఫ్‌గా వున్న ప్రభాకర్ రావు, మీడియా అధిపతి శ్రవణ్ రావు కారణమని తేలింది. అయితే వీరిద్దరు అమెరికాకు పారిపోవడంతో వారిని భారత్‌కు రప్పించేందుకు మొదట ఎల్ఓసి జారీ చేశారు. అయినప్పటికీ ప్రయోజనం లేక పో వడంతో నాంపల్లి కోర్టు నుంచి అరెస్టు వారంట్ తీసుకుని ఫ్రాన్స్‌లోని ఇంటర్ పోల్ ద్వారా రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసేందుకు ప్రయత్నాలు చేబట్టారు. వీరిద్దరికి రెడ్ కార్నర్ నోటీసులను ఇంటర్ పోల్

>>2





మంగళవారం ఎడ్‌సెట్ ఫలితాలను విడుదల చేస్తున్న ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ లింబాద్రి, తదితరులు

## ఎడ్‌సెట్‌లో 97% అర్హత

83 శాతానికిపైగా అమ్మాయిలే

నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన నవీన్ కుమార్‌కు మొదటి ర్యాంక్

**హైదరాబాద్,జూన్ 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బీఈడీ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహిం చిన ఎడ్‌సెట్-2024 పరీక్ష ఫలితాల్లో 96.90 శాత మంది అర్హత సాధించారు. గత ఏడాది కంటే 2 శాతం తక్కువ మంది అర్హత సాధించారు. గత ఏడాది 98.18 శాతం అర్హత సాధించగా.. ఈ ఏడాది 96.90 శాతం మాత్రమే అర్హత సాధించారు. అర్హత సాధించిన వారు కాలేజీల్లో చేరడానికి త్వరలో కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను జారీ చేయనున్నట్టు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. ఎడ్‌సెట్-2024 ఫలితాలను మంగళవారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఇన్‌చార్జ్ వీసీ ఐఏఎస్ అధికారి నవీన్ మిత్తల్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ మహమూద్, ఇన్‌ఛార్జ్ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేస్, ఎడ్‌సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ మృణాళిని, కోకన్వీర్ డాక్టర్ శంకర్ పాల్గొ న్నారు. నల్గొండలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఎడ్‌సెట్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఎడ్ సెట్ పరీక్ష కోసం తెలంగాణ, ఏపీలో 144 పరీక్షా కేంద్రాలను

>>2

### నీట్ పరీక్ష రద్దు

## అంత తేలిక కాదు

పిటిషన్ విచారణలో సుప్రీం ధర్మాసనం వెల్లడి





**న్యూఢిల్లీ, జూన్ 11:** వైద్యవిద్యాకోర్సుల్లోప్రవేశాలకోసం నిర్వహిం చిన నీట్‌యుజి 2024 పరీక్షలో అవకతవకలు జరిగినట్లు కొన్నిరోజులులుగా ఆరోపణలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే నీట్‌ప్రవేశపరీక్షను రద్దుచేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలయింది. దీనిపై జస్టిస్ విక్రమ్‌నాథ్; జస్టిస్ అమానుల్లాతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది.పరీక్షను క్యాన్సిల్‌చేయడం అంత సులువుకాదని ధర్మా సనం వెల్లడించింది. ఇది మీరు అనుకున్నంత సులభం కాదు. అలాచేస్తే ఆ పరీక్షకు ఉన్న గౌరవం పవిత్రత దెబ్బతింటాయి. అందువల్ల ఈ ఆరోపణలపై మాకు సమాధానాలు కావాలి అని ధర్మాసనం పేర్కొంది. దీనిపై స్పందన చెప్పాలని నేషనల్ టెస్టింగ్‌ఏజెన్సీకి నోటీసులు జారీచేసింది. ఇక ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల కౌన్సెలింగ్‌ప్రక్రియపై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను జులై8వ తేదీకి

>>2

# నేటి నుంచి స్కూళ్లు షురూ





పాఠశాలలకు చేరిన పుస్తకాలు, కొత్త యూనిఫాంలు

బడుల మరమ్మతులకు రూ. 2 వేల కోట్లు మంజూరు

మూసివేసిన స్కూళ్లు తెరవాలని సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేటి (బుధ వారం) నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. 50 రోజుల వేసవి సెలవుల అనంతరం నేటి నుంచి పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు అన్ని రకాల యాజమా న్యాలకు చెందిన పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో నేటి నుంచి స్కూల్స్ ప్రారంభం కానున్న నేపథ్యంలో కావల్సిన మరమ్మత్తులను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ. 2వేల కోట్లను విడుదల చేసింది. వాటితో పాఠశాలలు ప్రారంభం నాటికి అవస రమైన మరమ్మత్తులను చేపట్టడంతోపాటు.. కనీస సౌక ర్యాలైన మంచినీరు ఏర్పాటు, మరుగుదొడ్ల మరమ్మత్తులు, తరగతి గదులు శుభ్రంగా ఉంచడం వంటి పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా మరమ్మత్తులను పూర్తి చేసి పాఠశాలలను రెడీ చేసినట్టు చెబుతున్నారు. అయితే గత ఏడాదిలో విద్యార్థులు లేక మూతపడిన పాఠశాలలను ఈ ఏడాది తెరవాలని.. వాటిలో విద్యార్థులు చేరేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశిం చారు. అయితే పాఠశాలల్లో స్కావెంజర్ల నియామకం కోసం ఇంకా స్పష్టమైన ఆదేశాలు జారీ కాలేదు. ఈ నెల 6 నుంచి ప్రారంభమైన బడిబాట కార్యక్రమం 19 వరకు కొనసా గనుంది. ప్రతి ఏడాది విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్న పాఠ్యపుస్తకాలు..కొత్త యూనిఫామ్స్ పాఠశాలలకు చేరాయి. నేటి నుంచి ప్రారంభం కానున్న స్కూల్స్‌లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతోపాటు కొత్త యూనిఫామ్స్‌ను కూడా సరఫ రా చేయనున్నారు. పాఠ్యపుస్తకాలకు సంబంధించి ఇప్పటికే 100 శాతం పాఠ్యపుస్తకాలను జిల్లాలకు పంపించారు. ప్రైవేటు స్కూల్ విద్యార్థులకు అవసరమైన సేల్ కాంపోనెం ట్‌కు సంబంధించిన పాఠ్యపుస్తకాలను మార్కెట్‌లో అందుబాటులో ఉంచారు. ఇక కొత్త యూనిఫామ్స్‌కు సం బంధించి మొదటి రోజు పాఠశాలలు ప్రారంభం అయిన రోజే చాలా వరకు ఒక జత కొత్త యూనిఫామ్‌ను ఇవ్వను న్నారు.కొన్ని జిల్లాల్లో రెండు జతల యూనిఫామ్స్‌ను కూడా ఇవ్వడానికి సిద్ధం చేసినట్టు తెలిసింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 25,26,907 మంది

>>2

### 24 నుంచి ప్రత్యేక

## పార్లమెంటు!

**న్యూఢిల్లీ, జూన్ 11:** కేంద్రంలో ప్రధాని నరేం ద్రమోడీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరింది. ఈ క్రమంలో లోక్‌సభ కార్యకలాపాలు నిర్వహించేందుకు స్పీకర్‌ను ఎన్నుకోవాల్సి ఉంది. అంతకంటే ముందుగా కొత్తగా ఎన్నికైన ఎంపిలు ప్రమాణస్వీకారం చేయాల్సి ఉంది. వీటికోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడిం చాయి. జూన్ 24 నుంచి జులై 3 వరకు వీటిని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. జూన్ 24,25 తేదీల్లో ఎంపిల ప్రమాణస్వీకారం, జూన్ 26న స్పీకర్ ఎన్నిక ఉండవచ్చని సమాచారం. ఈ సమయంలో స్పీకర్ పదవి ఎవరికి దక్కొచ్చనే అంశం ఆసక్తిగా మారింది. మోడీ 3.0 ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా ఉన్న టిడిపి, జెడియు ఆ పదవినిఆశించినట్లు వార్తలు వచ్చాయి. ఇండియా కూటమి పార్టీలుసైతం స్పీకర్‌పోస్టుకు పట్టు బట్టాలని వీరిపై ఒత్తిడి తేవడం గమనార్హం. మరో పక్క ఓంబిర్లాకు మరోసారి అవకాశం ఇవ్వవచ్చని అంచనాలు ఉన్నాయి. ఎపిబిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి పేరు కూడా ప్రచారంలో ఉంది.

## కెసిఆర్‌కు నోటీసులు

విద్యుత్ ఒప్పందాలపై కీలక పరిణామం



30లోగా జవాబివ్వాలన్న నర్సింహారెడ్డి కమిషన్

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** చత్తీస్‌ఘడ్‌తో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలు, యాద్రాద్రి, భద్రాద్రి విద్యుత్‌న ఉత్పత్తి కేంద్రాల నిర్మాణం లో వచ్చిన అవినీతి అక్రమాలు, అవక తకవలపై జరుగుతున్న విచారణలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ అక్రమాలపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నియ మించిన జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ఇప్పటికే విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం మాజీ సీఎం, బిఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు విచారణ కమిషన్ నోటీసులు జారీ చేసింది. దీంతో ఇప్పటి వరకూ కేసీఆర్‌తో సహా25 మందికినోటీసులు ఇచ్చింది. పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న సమ యంలో విద్యుత్ కొనుగోళ్లు, ఒప్పందాలకు సంబంధించిన విషయాలపై మీ పాత్ర ఏంటో చెప్పాలంటూ విచారణ కమిషన్ నోటీసుల్లో పేర్కొంది. ఈ నెల 30వ తేదీ లోపుగా సమాధానం ఇవ్వాలంటూ నోటీసుల్లో స్పష్టం చేసింది. దీని ప్రకారం భద్రాద్రి, యాదాద్రి, చత్తీస్‌ఘడ్ విద్యుత్

>>2



మంగళవారం ఢిల్లీలో కేంద్రమంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన జైశంకర్, జెపి నడ్డా, అశ్వినీ వైష్ణవ్, కిరణ్ రిజిజు, శివరాజ్ సింగ్ చౌహాన్

# బాధ్యతలు స్వీకరించిన కేంద్ర మంత్రులు

**న్యూఢిల్లీ, జూన్11:** ఎన్డీయే ప్రభుత్వంమూడోసారి అధికార పగ్గాలుచేపట్టింది. ప్రధానినరేంద్రమోడీ ముందురోజు పోర్టుఫోలియోలు ప్రకటించడంతో వివిధ శాఖలకు చెందిన కేబినెట్‌మంత్రులు, సీనియర్లు, జూనియర్లు తమతమ శాఖల కార్యాలయాల్లో మంగళవారం పలువురు కేంద్ర మంత్రులు తమకు కేటాయించిన మంత్రిత్వ శాఖల బాధ్యతలు చేపట్టారు. మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు తరువాత పలువురు మంత్రులకుశాఖలు కేటాయించారు ప్రధాని నరేంద్రమోడీ. అంతేకాదు కేంద్రమంత్రులుగా బాధ్యతలు చేపట్టిన తరువాత వారంలో కనీసం నాలుగు రోజులు ఢిల్లీలో మంత్రిత్వశాఖ పనుల్లో ఉండాలని ప్రధాని సూచించారు. ఆయా మంత్రిత్వ శాఖలపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని, పూర్తి పట్టు సాధించాలని మంత్రులకు చెప్పారు ప్రధాని. తొలి వంద రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణను రూపొందించుకోవాలని సూచించారు. ప్రధాని సూచనలకు అనుగుణంగా కేంద్ర మంత్రులు బాధ్యతలు చేపడుతున్నారు. ఈ రోజు బాధ్యతలు చేపట్టిన కేంద్ర మంత్రుల వివరాలు.. కేంద్ర హోంమంత్రిగా అమిత్‌షా, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగా గజేంద్రసింగ్ షెకావత్, వ్యవసాయశాఖ మంత్రిగా శివరాజ్‌సింగ్ చౌహాన్. ఆరోగ్యశాఖ మంత్రిగా జెపి నడ్డా. కమ్యూనికేషన్ శాఖ మంత్రిగా జ్యోతిరాధిత్యసింధియా. విద్యుత్ శాఖ మంత్రిగా మనోహర్‌లాల్. ఓడరేవులు, ఓడల శాఖ మంత్రిగా సర్బానంద సోనోవాల్. కార్మికశాఖ మంత్రిగా మన్‌సుఖ్ మాండవియా. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా కిరణ్ రిజిజు. రైల్వేశాఖ మంత్రిగా అశ్వనీ వైష్ణవ్. ఎంఎస్‌ఈశాఖ మంత్రిగా జితిన్ రాం మాంఝీ. శాస్త్ర, సాంకేతిక, పిఎంఓ శాఖల సహాయ మంత్రిగా డాక్టర్ జితేంద్రసింగ్. ఎరువులు, రసాయనాల శాఖ సహాయ మంత్రిగా అనుప్రియ పటేల్. న్యాయశాఖ మంత్రిగా అర్జున్‌రాం మేఘవాల్. సమాచార, ప్రసారాల శాఖ సహాయ మంత్రిగా ఎల్ మురుగన్. పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రిగా ఎంఎల్‌ఖట్టర్. విద్యా, నైపుణ్యాభివృద్ధి శాఖల సహాయ మంత్రిగా జయంత్ చౌదరి బాధ్యతలు చేపట్టారు. బుధవారం రహదారి రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రిగా నితిన్‌గడ్కరీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన తరువాత కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు బాధ్యతలు చేపట్టనున్నారు.

## నేటి నుంచి స్కూళ్లుషురూ

>> విద్యార్థులకు రూ. 150 కోట్లతో ఒక్కో విద్యార్థికి రెండేసి జతల యూనిఫామ్స్‌ను అందించనున్నారు. రాష్ట్రంలోని 28,606 ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలల్లో సుమారు 25,26,907 మంది విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారు. ఇక 11వేల ప్రైవేటు స్కూల్స్‌లో సుమారు 31 లక్షల మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. రాష్ట్రంలో గత ఏడాది కంటే ఈ ఏడాది ఉచిత పాఠ్యపుస్తకాల సంఖ్య తగ్గినట్టు తెలుస్తోంది.

గత ఏడాది 2.03 కోట్ల పాఠ్యపుస్తకాలను ముద్రించి పంపిణీ చేయగా.. ఈ ఏడాది 1.90 కోట్ల పాఠ్యపుస్తకాలను ముద్రించారు. అయితే రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలకి సంబంధించి మొదటి విడతలో ఇప్పటికే 1.43 కోట్ల ఉచిత పాఠ్యపుస్తకాలను జిల్లాల్లోని పాఠశాలల వరకు చేర్చారు.

**పాఠశాల వరకు ఉచిత పాఠ్యపుస్తకాలు చేరాయి.. శ్రీనివాసాచారి**

రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలకు అవసరమైన ఉచిత పాఠ్యపుస్తకాలను పాఠశాలలకు చేర్చినట్టు గవర్నమెంట్ టెక్స్ట్‌బుక్ ప్రెస్ డైరక్టరన శ్రీనివాసాచారి వార్త ప్రతినిధికి చెప్పారు. సేల్ కాంపొనెంట్ పుస్తకాలు కూడా అందుబాటులో ఉంచినట్టు తెలిపారు.

రాష్ట్రంలో గత ఏడాది 2 కోట్ల 3 లక్షల పుస్తకాలు ముద్రించగా.... ఈ ఏడాది ఒక కోటి 90 లక్షలు ముద్రించినట్టు తెలిపారు. అందులో మొదటి ఫేజ్‌లో 1.43 కోట్ల పుస్తకాలు ఇప్పటికే జిల్లాలకి పంపిణీ చేసినట్టు స్పష్టం చేశారు. అలాగే సేల్ కాంపొనెంట్ పుస్తకాలను ఇప్పటికే షాపుల్లో అందుబాటులో ఉన్నాయని.. విద్యార్థులకు అవసరమైనన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు.

## ఎడ్‌సెట్‌లో 97% అర్హత

>> ఏర్పాటు చేశారు. మే 23న నిర్వహించిన ఎడ్‌సెట్ పరీక్షకు 97 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షకు 33,879 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 29,463 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 28,549 మంది(96.90 శాతం) అర్హత సాధించారు.

పరీక్షకు హాజరైన వారిలో 24,633 మంది బాలికలు ఉండగా వారిలో 23,780 మంది(96.54 శాతం) అర్హత సాధించారు. బాలురు 4830 మంది హాజరు కాగా.. వారిలో 4769 మంది(98.74 శాతం) మంది అర్హత సాధించారు.

రాష్ట్రంలో 208 కాలేజీల్లో సుమారు 20వేల సీట్లు అందుబాటులో ఉన్నాయని లింబాద్రి తెలిపారు. గత ఏడాది 18,350 సీట్లలో సుమారు 75 సీట్లు భర్తీ అయినట్టు తెలిపారు.

**నాగర్‌కర్నూల్‌కి చెందిన నవీన్ కుమార్ మొదటి ర్యాంక్**

ఎడ్‌సెట్-2024లో నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన ఎం నవీన్ కుమార్ 118.37 మార్కులతో మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. హైదరాబాద్ జిల్లాకి చెందిన అశిత నారాయణ్ 114.10 మార్కులతో 2వ ర్యాంక్‌ను.. హైదరాబాద్‌కి చెందిన సీ శ్రీతేజ 113.33 మార్కులతో 3వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. టాప్-10లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం జిల్లాకి చెందిన గుద్దాటి ధృవ సంహిత్ 108.62 మార్కులతో 9వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు.

## సిఎం, మంత్రులకు బయోమెట్రిక్!

>> నుంచి కింది స్థాయి అడెండర్ల నుంచి పంచ్ తీయడం తప్పనిసరి చేయాలనే ఆలోచనలో ఉన్నారని ప్రభుత్వ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఉద్యోగుల్లో క్రమశిక్షణ,జవాబుదారీతనం పెంచేందుకు బయోమెట్రిక్ హాజరును తప్పనిసరి చేయాలని సిఎం యోచిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ ఉద్యోగులపై వచ్చిన విమర్శలను సిఎం సీరియస్‌గా తీసుకున్న సంగతి తెలిసిందే. దీంతో ముందుగా సచివాలయంలో బయోమెట్రిక్ హాజరు అమలు చేయాలని సిఎస్ శాంతికుమారికి సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రతి ఒక్కరికీ బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేయాలని యోచిస్తున్నారు. ఫలితంగా మంత్రులు, ఐఎఎస్‌లు,సచివాలయ ఉద్యోగులకు కూడా పంచ్‌లు వేయాల్సి ఉంటుంని సిఎం అధికారులతో తాజాగా అన్నట్లు సమాచారం. సిఎం,సిఎస్,మంత్రులందరూ బయోమెట్రిక్ హాజరను పాటిస్తే కింది స్థాయి ఉద్యోగుల విమర్శలకు ఆస్కారం ఉండదని సిఎం భావిస్తున్నట్లు సమాచారం. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా బయోమెట్రిక్ విధానాన్ని త్వరలోనే ప్రవేశపెట్టనున్నారని సమాచారం. కార్యాలయానికి వచ్చినప్పుడు,ఇంటికి తిరిగి వెళ్లేటప్పుడు కూడా పంచ్‌లు వేస్తే ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజల్లో ఉన్న ప్రతికూల అభిప్రాయం తొలిగిపోతుందని సిఎం అభిప్రాయపడినట్లు సమాచారం. ఇందుకోసం త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కార్యాలయాల్లో బయోమెట్రిక్ హాజరును అమలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించడం చర్చనీయాంశంగా మారింది.

## సచివాలయంలోకి నార్త్ గేట్ నుంచి ఎంట్రీ ఇచ్చిన రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్11:** నిన్న మొన్నటి వరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సింహ ద్వారం నుంచి సచివాలయానికి వెళ్లేవారు. కానీ మంగళవారం మాత్రం సింహ ద్వారాన్ని పోలీసులు మూసేశారు. ఎన్టీఆర్ గార్డెన్‌కు ఆనుకొని ఉన్న నార్త్ గేట్ నుంచి సచివాలయంలోకి రేవంత్‌రెడ్డి ఎంట్రీ ఇచ్చారు. ఇక ముఖ్యమంత్రి కార్యాలయం ప్రస్తుతం 6వ అంతస్తులో ఉంది. దీన్ని ఇప్పుడు 9వ అంతస్తులోకి మార్చేందుకు పనులు చేపడుతున్నట్లు తెలిసింది. అగ్నేయ ద్వారం నుంచి ఐఏఎస్,ఐపిఎస్,ఇతర ఉన్నతాధికారుల రాకపోకలు కొనసాగేలా ప్రభుత్వం మార్పులు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. సచివాలయం లోపల కూడా పలు మార్పులు చేపట్టినట్లు సమాచారం.



మంగళవారం విజయవాడలో కేంద్ర మంత్రులు అమిత్‌షా, నడ్డాతో చంద్రబాబు కుటుంబ సభ్యులు

## ఎపి సిఎంగా చంద్రబాబు ప్రమాణం నేడే

>> చంద్రబాబు కూటమి శాసనసభా పక్షనేతగా ఎన్నుకున్నారు.సీఎం అభ్యర్థిగా ఎన్నుకున్నారు.ఆయన పేరును జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రతిపాదించగా,మూడు పార్టీల ఎంఎల్‌ఏలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అన ఆయన కూటమి శాసనసభా పక్షనేతగా చంద్రబాబు ఎన్నికైనట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రకటించారు.ఈ ఏకగ్రీవ తీర్మానాన్ని కూటమి నేతలు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పంపనున్నట్లు వెల్లడించారు.బుధవారం ఉదయం 11.27గంటలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ 14 ఏళ్ళు సీఎంగాను,15 ఏళ్ళు ప్రతిపక్షనేతగా ఉన్నాను. ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుని ముందుకు వెళ్ళాం అన్నారు. ఏపీలో చాలా సమస్యలు ఉన్నాయి. రాష్ట్రం పూర్తిగా శిథిలమైందన్నారు.ఆర్థికంగా సంక్షోభంలో ఉందన్నారు.అన్ని వర్గాలు దెబ్బతిన్నాయి.రైతులు అప్పుల పాలయ్యారు.పదేళ్ళ తరువాత రాజధాని ఏదంటే చెప్పుకోలేని పరిస్థితి ఉందన్నారు.కక్షపూరిత రాజకీయాల లేకుండా నిర్మాణాత్మకంగా ముందుకు వెళ్ళాలన్నారు.మూడు రాజధానులంటూ ఆటలాడే పరిస్థితి ఉండదన్నారు.ఓటర్లు ఇచ్చిన తీర్పు రాష్ట్ర చరిత్రలో నిలుస్తుంది.పదవి వచ్చిందని విర్రవీగితే ఇదే పరిస్థితి వస్తుందన్నారు.తప్పుచేసిన వారిని క్షమిస్తే అలవాటుగా మారుతుంది.వారికి చట్టపరంగా శిక్ష పడాల్సి ఉందన్నారు. పవన్ కల్యాణ్ సమయస్ఫూర్తిని ఎప్పటికి మరచిపోలేను.నేను జైలుఓ ఉన్నప్పుడు ఆయన వచ్చి పరామర్శించారు. టీడీపీ.జెఎస్పీ పొత్తు పెట్టుకుంటున్నట్లు చెప్పారు. రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని చెప్పారు.రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా పొత్తు పెట్టుకున్నాం, ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా కలిసి పనిచేసామన్నారు. ప్రజలందరి సహకారంతో బుధవారం సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్నాను.కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీ, ఎన్డీఏ నేతలు హాజరవుతున్నారు.

## 'ట్యాపింగ్'పై కోర్టులో ఛార్జిషీటు దాఖలు

>> జారీ చేయాల్సి వుండగా ఈ ప్రక్రియ కోసం రాష్ట్ర సిఐడి, సిబిఐకి లేఖ రాయగా దీనిని సిబిఐ అధికారులు ఇంటర్‌పోల్‌కు పంపారు. ఈ లేఖను అందుకున్న ఇంటర్‌పోల్ ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను అరెస్టు చేసేందుకు రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చే ప్రక్రియను వేగం చేసింది. ఈ నోటీసులు త్వర లోనే జారీ అయ్యే వీలుంది. దీని తరువాత వీరిద్దరిని భారత్ రప్పించడం, ఒకవేళ రాకుంటే ప్రత్యేక బృందం అమెరికాకు వెళ్లి అరెస్టు చేయడం చేస్తారు. ఇదంతా నెల రోజుల్లోనే పూర్తయ్యే వీలుందని తెలిసింది. ఇక ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసుల విచారణలో అనేక సంచలన విషయాలు వెలుగు చూడడం తెలిసిందే. ముఖ్యంగా బిఆర్‌ఎస్ హయాంలో ప్రతిపక్ష నేతలతో పాటు స్వపక్షంలో వుంటూ దిక్కార స్వరం వినిపించే నాయకులు, కొందరు మీడియా అధిపతులు, హైకోర్టు జడ్జిల ఫోన్‌లు ట్యాపింగ్ అవడం సంచలనం రేపింది. హై కోర్టు జడ్జిల ఫోన్‌ల ట్యాపింగ్‌పై హైకోర్టు సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేబట్టడం తెలిసిందే. ఇదే సమయంలో ఫోన్ ట్యాపింగ్‌లో అప్పట్లో ప్రతిపక్ష నేతగా వున్న రేవంత్ రెడ్డి సహా అనేక మంది ఫోన్‌లను తాము ట్యాపింగ్ చేసినట్లు అరె స్టయిన నలుగురు నిందితులు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు.

**భుజంగరావు, తిరుపతన్నల బెయిల్ పిటిషన్లపై వాదనలు పూర్తి...తీర్పు వాయిదా**

ఇదిలావుండగా ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్న అదనపు ఎస్‌పిలు భుజంగరావు, తిరుపతన్నల బెయిల్ పిటిషన్లపై మంగ ళవారం వాదనలు పూర్తయ్యాయి. ఈ కేసులో భుజంగరావు, తిరుపతన్నలను అన్యాయంగా అరెస్టు చేశారని, ఇందులో వారికి ఎలాంటి సంబంధం లేదని, దీని వెనుక రాజకీయ కుట్ర వుందని వారి తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. ఈ కేసు ఏక పక్షంగా వుందని, తన క్లయింట్ల చేత పోలీసులు బలవంతంగా వాంగ్మూలం తీ సుకున్నారని న్యాయవాది కోర్టుకు తెలిపారు. కాగా ఈ వాదనలపు పోలీసు శాఖ తరపున వాదించిన పిపి ఖండించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి రాజకీయ కు ట్ర కోణం లేదని, అంతా పక్కాగా వుందని ఆయన వాదించారు. ఫోన్ ట్యాపింగ్ వెనుక అప్పటి సర్కారుతో పాటు నాటి నాయకుల ప్రమేయం వుందని ఆయన వాదిం చారు. ఈ కేసు విచారణ ఇంకా పూర్తి కానందున నిందితులకు ఈ పరిస్థితుల్లో బెయిల్ ఇవ్వవద్దని ఆయన కోరారు. ఇరువర్గాల వాదనలు పూర్తయ్యాక భుజంగరావు, తిరుపతన్నల బెయిల్ పిటిషన్లపై తీర్పును న్యాయమూర్తి బుధవారానికి వాయిదా వేశారు.

## వారం - వర్జ్యం

తేది : 12-06-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
షష్ఠి రా. 7.17,
మఖ రా. 2.11,
వర్జ్యం మ. 12.55-2.41,
దు.ఉ. 11.49-12.42,
శుభ సమయం : ఉ. 9.00-9.40,
సా. 6.00-6.40,
రాహుకాలం - మ. 12.00-1.30

## వారాఫలం

**మేషం :** ఋణవత్తిడుల నుండి బయటపడతారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**వృషభం :** కుటుంబ సమస్యలు ఎదురైనా సోదరుల సహాయంతో తీర్చుకుంటారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. వృత్తి వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**కర్కాటకం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**సింహం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం పొందుతారు. సంఘంలో ఆదరణ, బాకీలు వసూలవుతాయి.

**కన్య :** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**తుల :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడుతుంది.

**వృశ్చికం:** భూవివాదాలు తీరి ఊరట చెందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైనా ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మకరం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**మీనం :** అనుకోనిఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రద్దు అంత తేలిక కాదు

>> వాయిదావేసింది. ఆలోగా ఎన్టీయే తమ సమాధారం తెలియజేయాలని కోర్టు ఆదేశించింది. ఈ ఏడాది మే 5వ తేదీ నీట్ యూజి 2024 ప్రవేశపరీక్ష జరిగింది. జూన్4న ఫలితాలుప్రకటించారు. అయితే తొలుత జూన్ 14న ఫలితాలను వెల్లడిసానతమని చెప్పి అంతకంటే ముందే ఓట్లలెక్కింపు జరుగుతుం డగా విడుదలచేయడం వివాదానికి దారితీసింది. ఈ ఫలితాల్లో 67 మందికి ఆలిండియా మొదటిర్యాంక్‌రాగా వారిలో ఒకే పరీక్ష కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం పలు అనుమానాలకు దారితీసింది. ఈపరీక్షలో పేపర్ లీకేజి జరిగిందని ఫలితాల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్‌సహా పలు విపక్షాలు ధ్వజమెత్తాయి. దీనితో ఆరోపణలపై విచారణకు యుపిఎస్సీ మాజీ ఛైర్మన్ సారథ్యంలో 4సభ్యులతోకమిటీ వేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ క్రమంలోనే దీనిపై సుప్రీం కోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

## కెసిఆర్‌కు నోటీసులు

>> ఒప్పందాలపై అప్పటి సీఎంగా ఉన్న చంద్రశేఖర్‌రావు పాత్రపై అనుమానాలు, లోగుట్టు తదితర సందేహాలకు వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. దీనిపై కేసీఆర్ బృందం స్పందించిందని, అయితే జూలై 30వ తేదీ లోపుగా సమాధానం ఇచ్చేందుకు సమయం కావాలని కోరినట్లు తెలిసింది. కానీ ఇందుకు కమిషన్ నిరాకరించింది. ఈ నెల 30 లోపుగానే సమాధానం చెప్పాలని కమిషన్ తేల్చిచెప్పింది. కేసీఆర్ లిఖితపూర్వకంగా ఇచ్చే సమాధానం సంతృప్తి కలిగించ లేక పోయినట్లయితే ప్రత్యక్ష విచారణకు పిలవాని కమిషన్ నిర్ణయించింది. కాగా యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ యూనిట్ల నిర్మాణం పనులు, టెండర్లు తదితర అంశాలతో పాటు, చత్తీస్‌ఘడ్‌తో రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేసే నిమిత్తం చేసుకున్న ఒప్పందాలు, టెండర్ల ప్రక్రియ లేకుండానే నేరుగా అనుమతులు ఇవ్వడం, వాటి పర్యవసానం, అవి అమలు జరిగిన తీరుపై ఇప్పటికే విచారణ కమిషన్ అప్పటి ట్రాన్స్‌కో, జెన్‌కోసిఎండి డి ప్రభాకర్ రావు,విద్యుత్ శాఖముఖ్యకార్యదర్శి అరవ్వింద్ కుమార్‌ను విచారించింది. కాగా, ఇప్పటికే అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికల్లో పరాజయంతో సతమతమవుతున్న బిఆర్ఎస్ అధినేతకు కెసిఆర్‌కు నర్సింహారెడ్డి కమిషన్ నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశంగానే మారింది.

### బిజెపి ఛీఫ్‌గా ఈటల ఖరారు?

>> నాయకులు అందరూ ఢిల్లీలో మకాం వేశారు. అధ్యక్షపదవి కోసం లాబీయింగ్ ముమ్మరం చేశారు. ఎంపిలుగా గెలుపొందిన డికె అరుణతో పాటు రఘునందన్‌రావులు సైతం అధ్యక్ష పదవులను ఆశిస్తున్నారు. బిజెపి అధిష్టానం రాష్ట్ర అధ్యక్ష పదవిని ఈటల రాజేందర్‌కు అప్పగిస్తే డికె అరుణకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించే అవకాశం ఉంది. సామాజిక సమీకరణాల దృష్ట్యా బిసికి అధ్యక్ష పదవి కేటాయిస్తే రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షు పదవుల్లో ఎస్సీ, ఎస్టీలకు అధిష్టానం పెద్ద పీట వేసే అవకాశం ఉంది.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:11/06/24

DAY - SINGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 254405
2nd Prize Rs.7000/- 26295
3rd Prize Rs.3500/-
15107 15316 22032 37845 42728
49365 50705 66430 81916 99390
4th Prize Rs.200/-
1152 1474 1956 2281 2518 2520 3592
7531 8310 9779
5th Prize Rs.100/-
0430 2743 4499 5755 5991 6418 6448
7160 7299 9448
6th Prize Rs.50/-
0198 1362 3067 4722 5830 7297 8871
0225 1426 3212 4800 6002 7639 8943
0362 1505 3249 4960 6170 7651 8973
0408 1568 3291 4977 6460 7714 9150
0433 1570 3419 5161 6522 7771 9222
0532 1578 3488 5190 6560 7947 9288
0589 1632 3690 5209 6608 8052 9298
0808 1664 3897 5242 6667 8096 9328
0839 1896 3918 5334 6698 8212 9368
1014 2252 4273 5360 6821 8270 9369
1020 2450 4309 5512 6876 8328
1177 2527 4428 5568 6964 8425
1210 2625 4462 5620 7004 8434
1327 2769 4529 5724 7130 8559
1346 2920 4535 5789 7166 8770

DAY - KUIL SERIES Dr No:243
1st Prize Rs.100000/- 441264
2nd Prize Rs.7000/- 75937
3rd Prize Rs.3500/-
00095 10170 22184 35060 71606
73533 74000 74759 74897 87058
4th Prize Rs.200/-
0194 2899 3947 5426 5877 6564 7928
8299 9107 9953
5th Prize Rs.100/-
0192 0333 0456 0884 1549 3945 4270
7878 8292 9502
6th Prize Rs.50/-
0211 2042 3107 4457 6243 7429 8705
0252 2055 3213 4465 6348 7450 9024
0357 2153 3469 4915 6460 7549 9140
0405 2165 3580 5215 6501 7637 9181
0414 2183 3582 5371 6506 7822 9235
0595 2284 3735 5375 6673 7863 9333
0731 2364 3768 5379 6701 7917 9541
0872 2550 3823 5393 6906 8041 9602
0939 2554 3876 5479 6980 8048 9756
0985 2607 4084 5584 6982 8070 9888
1006 2613 4295 5672 6999 8102
1440 2795 4344 6004 7085 8143
1536 2885 4399 6024 7135 8201
1573 3001 4411 6046 7146 8218
1734 3030 4436 6067 7293 8419

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:11/06/24

DAY - ROSA SERIES Dr No:243
1st Prize Rs.100000/- 939721
2nd Prize Rs.7000/- 68413
3rd Prize Rs.3500/-
09478 19280 39341 52638 58285
79462 93309 93647 95023 99542
4th Prize Rs.200/-
0261 0636 1620 2236 4361 5058 5952
8263 8364 9742
5th Prize Rs.100/-
0429 0514 1765 1980 4892 5761 5810
6104 7719 9361
6th Prize Rs.50/-
0141 1610 3752 4982 6083 8026 9419
0331 1646 3987 5045 6208 8027 9453
0466 1981 4071 5117 6270 8102 9457
0548 1985 4118 5132 6411 8119 9592
1064 2204 4200 5194 6518 8255 9612
1065 2494 4357 5281 6714 8295 9629
1141 2523 4372 5317 6800 8507 9649
1150 2530 4542 5377 6868 8812 9695
1335 2649 4560 5519 7048 8821 9784
1357 2727 4681 5599 7375 8846 9855
1394 3020 4744 5659 7519 8876
1419 3233 4748 5748 7612 9044
1421 3285 4783 5793 7741 9109
1436 3344 4876 5904 7799 9192
1474 3385 4974 5940 7951 9379

DAY - DEAR SERIES Dr No:243
1st Prize Rs.100000/- 359136
2nd Prize Rs.7000/- 84996
3rd Prize Rs.3500/-
16199 22754 25512 31926 35143
36117 50090 57171 88936 98796
4th Prize Rs.200/-
0354 0447 4945 5614 6431 6858 7439
7496 8446 9882
5th Prize Rs.100/-
2534 3489 3686 4418 4611 6580 6907
7037 7861 8986
6th Prize Rs.50/-
0098 1254 2762 4785 6363 7972 9194
0141 1290 2857 4787 6646 8004 9218
0226 1311 2911 5102 6805 8116 9283
0301 1489 3052 5205 6949 8195 9288
0331 1633 3252 5269 6950 8400 9408
0435 1634 3513 5330 7081 8562 9447
0610 1742 3524 5374 7164 8635 9612
0612 1820 3643 5397 7230 8699 9799
0622 1867 3710 5440 7313 8783 9906
0650 1977 3793 5775 7476 8801 9962
0696 2114 3985 5887 7565 8807
0718 2209 4199 5907 7640 8817
0754 2334 4468 6096 7790 8981
0882 2650 4485 6116 7853 9038
0967 2668 4759 6285 7954 9166

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:11/06/24

DAY - THANGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 116710
2nd Prize Rs.7000/- 04760
3rd Prize Rs.3500/-
03782 08416 15469 23042 23238
23937 47119 57627 60332 98824
4th Prize Rs.200/-
0264 2408 4395 4969 6018 6091 7201
7767 8945 9941
5th Prize Rs.100/-
0468 2321 5216 5647 6526 6810 7279
7597 9150 9329
6th Prize Rs.50/-
0171 1371 2811 4732 6362 7461 9370
0299 1517 2824 4737 6495 7567 9372
0300 1636 3023 4774 6608 7675 9430
0534 1734 3085 4819 6763 7712 9526
0673 1959 3121 5046 6765 7807 9546
0699 1977 3344 5169 7003 8024 9618
0734 2039 3357 5238 7053 8063 9773
0787 2061 3375 5271 7091 8150 9877
0820 2308 3429 5326 7101 8413 9879
0836 2317 3433 5398 7162 8514 9967
0952 2397 3499 5733 7256 8578
1044 2476 3630 5737 7257 8743
1215 2556 3656 5825 7273 8759
1247 2672 4518 6259 7323 8906
1266 2673 4707 6264 7425 9273

DAY - VAIRAM SERIES Dr No:102
1st Prize Rs.50000/- 276779
2nd Prize Rs.7000/- 06435
3rd Prize Rs.3500/-
20350 24136 31966 38559 69076
72866 72880 85704 89779 95879
4th Prize Rs.200/-
0582 0756 1051 1078 2290 2438 4021
4130 5593 9766
5th Prize Rs.100/-
0291 0668 0853 2348 3186 3264 6456
7797 9662 9998
6th Prize Rs.50/-
0251 2350 3438 5334 6772 7683 8949
0320 2357 3561 5353 6846 7703 9005
0453 2392 3577 5588 6948 7772 9070
0569 2449 3605 5662 6962 7794 9144
0651 2555 3667 5782 7010 7808 9276
0751 2613 3695 5858 7013 7847 9301
0811 2680 3718 5864 7114 8200 9470
1017 2813 3755 6050 7142 8216 9530
1180 2910 3760 6240 7228 8396 9621
1301 3029 4029 6319 7273 8637 9917
1473 3046 4268 6368 7451 8734
1476 3074 4396 6482 7504 8773
1701 3298 5119 6508 7533 8861
1788 3409 5129 6542 7572 8866
2112 3434 5171 6584 7625 8935

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:11/06/24

DAY - NALLANERAM SERIES Dr No:243
1st Prize Rs.50000/- 419482
2nd Prize Rs.7000/- 83346
3rd Prize Rs.3500/-
07296 17523 49794 53336 63606
68559 69292 69523 73834 75264
4th Prize Rs.200/-
0400 1036 1168 1490 1567 3179 3252
7599 9094 9102
5th Prize Rs.100/-
0068 0162 0379 2130 4719 7285 7368
7369 9467 9493
6th Prize Rs.50/-
0252 1269 2751 4376 6452 7764 8882
0322 1329 2885 4497 6538 7819 8927
0332 1428 2950 4647 6559 7839 9098
0443 1480 3020 4936 6612 7917 9169
0544 1600 3181 4965 6886 7933 9337
0597 1953 3204 5042 6997 8087 9439
0605 1959 3264 5062 7101 8126 9649
0688 1964 3515 5356 7108 8258 9729
0786 2105 3584 5603 7137 8304 9808
0858 2386 3918 5767 7467 8415 9827
1127 2387 4061 5773 7607 8458
1170 2513 4078 5779 7704 8547
1175 2567 4159 5809 7709 8589
1202 2574 4176 5909 7732 8710
1263 2721 4230 5937 7763 8745

DAY - MANI SERIES Dr No:102
1st Prize Rs.50000/- 735823
2nd Prize Rs.7000/- 69192
3rd Prize Rs.3500/-
05371 12238 34025 34080 57502
68295 74555 93697 95403 97346
4th Prize Rs.200/-
0628 0658 2285 3498 5968 6027 7447
7516 8818 9158
5th Prize Rs.100/-
0058 0297 1489 2198 3393 4225 4882
8412 8562 9575
6th Prize Rs.50/-
0031 1608 3772 5759 7023 8108 9438
0032 1731 4265 5846 7181 8191 9441
0198 1956 4362 5972 7191 8214 9456
0483 1958 4463 5973 7224 8233 9495
0704 1971 4585 6119 7477 8257 9504
0728 2063 4914 6317 7482 8349 9516
0754 2341 4960 6325 7487 8365 9523
0797 2441 5100 6373 7503 8764 9714
0911 2609 5180 6577 7751 8847 9721
0933 2705 5193 6650 7756 8869 9976
0942 3106 5279 6719 7770 8932
1017 3163 5315 6797 7799 9044
1333 3415 5367 6814 7829 9074
1482 3750 5559 6902 7888 9080
1495 3767 5755 6970 8095 9284

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:11/06/24

DAY - KUMARAN SERIES Dr No:243
1st Prize Rs.50000/- 739611
2nd Prize Rs.7000/- 29838
3rd Prize Rs.3500/-
02049 25914 31146 32040 41114
47580 52146 52728 55343 71691
4th Prize Rs.200/-
1133 2527 4029 4895 5647 6559 6711
7187 8582 9474
5th Prize Rs.100/-
0595 1996 2853 3494 4279 6080 7812
7888 8392 8534
6th Prize Rs.50/-
0049 1773 3211 4237 5943 7460 9008
0060 1925 3220 4578 5957 7509 9171
0158 1982 3228 4660 6009 7707 9326
0468 2048 3268 5051 6104 7737 9331
0517 2052 3324 5128 6147 8090 9415
0526 2066 3372 5195 6148 8099 9543
0564 2325 3393 5302 6182 8135 9673
0768 2374 3511 5339 6325 8154 9691
0777 2489 3547 5507 6333 8436 9699
0853 2648 3704 5567 6482 8444 9832
1087 2769 3871 5599 6532 8638
1203 2879 3911 5654 6672 8701
1331 2897 3943 5662 6695 8717
1347 2976 3961 5829 6824 8787
1576 3177 4151 5918 6966 8808

DAY - VISHNU SERIES Dr No:243
1st Prize Rs.50000/- 364545
2nd Prize Rs.7000/- 58747
3rd Prize Rs.3500/-
21737 37766 40221 40796 45450
46329 61455 80863 85214 94080
4th Prize Rs.200/-
0909 3574 4426 4558 4598 5491 6976
7223 8804 8832
5th Prize Rs.100/-
1306 2010 3413 3668 4102 5259 5293
7322 9024 9143
6th Prize Rs.50/-
0046 1180 3054 4554 6371 7402 9244
0135 1231 3074 4792 6382 7407 9300
0190 1465 3081 4793 6403 7538 9358
0206 1474 3095 4796 6481 7678 9410
0216 1532 3153 4903 6487 7748 9426
0292 1566 3418 4983 6579 7827 9442
0366 1717 3776 5117 6598 7966 9531
0663 1771 3823 5348 6607 7990 9615
0692 1990 4047 5375 6998 7991 9945
0767 2031 4061 5386 7024 8103 9985
0801 2165 4081 5395 7047 8286
0811 2368 4262 5537 7074 8650
0877 2523 4270 5680 7100 8656
0999 2652 4278 5709 7318 8890
1141 2779 4365 5762 7372 8930

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:11/06/24

SWARNALAXMI SERIES Dr No:243
1st Prize Rs.50000/- 735827
2nd Prize Rs.7000/- 68127
3rd Prize Rs.3500/-
13310 24272 35209 46195 57151
57362 68863 79719 81433 92274
4th Prize Rs.200/-
1442 1960 2245 3333 3581 5670 5781
6231 7196 8937
5th Prize Rs.100/-
3023 3097 3356 3383 3414 3657 4782
5885 6559 7130
6th Prize Rs.50/-
0035 1834 3218 4461 5182 6955 8761
0060 1966 3265 4557 5277 7161 8784
0061 2067 3334 4602 5586 7417 8868
0189 2085 3418 4624 5597 7459 9091
0382 2206 3480 4682 5604 7566 9522
0386 2372 3488 4767 5620 7568 9552
0506 2390 3501 4850 5851 7761 9558
1098 2473 3539 4852 6045 7848 9705
1305 2487 3666 4866 6066 8180 9978
1424 2527 3709 4886 6092 8208 9982
1463 2610 3815 4935 6119 8272
1621 2753 3848 4997 6337 8314
1636 2781 3983 5021 6567 8353
1745 2902 4102 5043 6676 8386
1810 3186 4184 5174 6793 8442

DAY - LION SERIES Dr No:102
1st Prize Rs.50000/- 256929
2nd Prize Rs.7000/- 56233
3rd Prize Rs.3500/-
12159 23370 34500 34865 45200
56696 67812 78963 89126 91505
4th Prize Rs.200/-
2236 2616 2986 3892 4300 4906 6235
6386 8328 8563
5th Prize Rs.100/-
0350 1599 2498 4846 5676 6326 8359
8467 8861 9993
6th Prize Rs.50/-
0036 1519 2425 3635 5468 6810 9288
0092 1540 2534 3739 5719 6920 9470
0267 1557 2641 3786 5775 7259 9492
0269 1614 2644 3805 5869 7336 9568
0412 1621 2674 4185 5927 7692 9600
0714 1934 2844 4243 5961 7822 9737
0816 1977 2967 4485 6094 7894 9814
1018 2006 3055 4687 6125 8219 9879
1150 2124 3112 4745 6236 8397 9938
1160 2178 3148 4821 6388 8446 9964
1273 2186 3237 5011 6430 8501
1282 2189 3311 5052 6538 8514
1322 2200 3329 5098 6654 8669
1410 2342 3344 5201 6701 8702
1432 2407 3523 5279 6755 9244

## నేడు టెట్-2024 పరీక్షల ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)- 2024 పరీక్షల ఫలితాలను బుధవారం విడుదల చేయనున్నారు. టెట్-2024 షెడ్యూల్‌కి సంబంధించి ప్రకటించిన తేదిల్లో భాగంగానే నేడు(జూన్ 12.. బుధవారం) ఫలితాలను విడుదల చేయనున్నారు. టెట్-2024 పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. టెట్-2024 పరీక్షలు మే 20 నుంచి జూన్ 2 వరకు 10 రోజులపాటు జరిగాయి. పేపర్-1కి కి 86.03 శాతం మంది హాజరు కాగా.. పేపర్-2కి 80.73 శాతం మంది హాజరయ్యారు. మొత్తంగా టెట్ పరీక్షలకి 82.58 శాతం హాజరయ్యారు. మే 20 నుంచి 24 వరకు.. తిరిగి మే 28, 29తో పేపర్-2 పరీక్షలు ముగిశాయి. మే 30 నుంచి జూన్ 2 వరకు పేపర్-1 పరీక్షలు జరిగాయి. 10 రోజుల పాటు టెట్-2024 పరీక్షలను నిర్వహించారు. మొదటిసారి టెట్ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. రాష్ట్రంలోని 11 జిల్లా కేంద్రాల్లో టెట్ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. టెట్-2024కి 2,86,381 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో పేపర్- 1కి 99,958 దరఖాస్తు చేసుకోగా వారిలో 85,996 మంది పరీక్షలకు హాజరయ్యారు.

# దేశ ఆర్థికాభివృద్ధికి యువత అన్ని రంగాల్లో రాణించాలి

### తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ తృతీయ స్నాతకోత్సవంలో గవర్నర్ సిపి రాధాకృష్ణన్

**ములుగు, జూన్ 11, ప్రభాతవార్త:** ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన మన దేశం మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే యువత విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ, జార్ఖండ్ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ తెలిపారు. మంగళవారం సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలోని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం తృతీయ స్నాతకోత్స వానికి గవర్నర్ రాధాకృష్ణన్ హాజరయ్యారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి తృతీయ స్నాతకోత్స వాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో 156 మంది విద్యా ర్థులకు ఉద్యాన డిగ్రీ, 50 మంది విద్యార్థులకు ఫారెస్ట్ డిగ్రీ, 45 మంది విద్యార్థులకు ఉద్యాన పీజీ, 30 మంది విద్యార్థులకు ఫారెస్ట్ పీజీ, అలాగే మరో ఆరుగురికి పిహెచ్‌డి డాక్టరేట్ పట్టాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ భారత స్థూల జాతీయోత్పత్తికి 18 శాతానికిపైగా వ్యవసాయమే ఆధారమైన నేపథ్యంలో మరింత వృద్ధిరేటుకై ప్రభుత్వం సహజ సేంద్రీయ వ్యవసాయానికి మరింత మద్ద తు నిస్తుందని తెలిపారు. వ్యవసా యంతోపాటు ఉద్యాన, అటవీరంగాలకు ప్రాధాన్యత పెరుగు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు విజయమే ధ్యేయంగా ముందుకు సాగాలని, కష్టాలు ఎదురైతే వెనకడుగు వేయవద్దని గవర్నర్ పిలుపునిచ్చారు. విద్యలో నాణ్యతను పెంపొందిం చేందుకు రాజ్‌భవన్ ఎప్పుడు సిద్ధంగానే ఉంటుందని గవర్నర్ అన్నారు.

అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు బిఎస్సీ హానర్స్ హార్టికల్చర్‌లో అత్యధిక ఒజిపిఎ సాధించినందుకు 2023 బ్యాచ్‌కు చెందిన ఆర్.వరలక్ష్మి మూడు బంగారు పతకాలు అందుకున్నారు. బిఎస్సీ హానర్స్ ఫారెస్ట్రీలో పిసిసిఎఫ్ గోల్డ్ మెడల్ కె.రవళి, డ్యాన్స్ గోల్డ్‌మెడల్ కె.ప్రత్యూష అందుకు న్నారు.

ఎంఎస్సీ హార్టికల్చర్‌లో అన్ని విభాగాల్లో అత్యధిక మార్కులు సాధించి నందుకు ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్ గోల్డ్‌మెడల్, అలాగే



విద్యార్థినికి డిగ్రీ పట్టా అందజేస్తున్న గవర్నర్ సిపి రాధాకృష్ణన్

విద్యార్థినుల్లో అత్యధిక మార్కులు సాధించినందుకు, ఇంకా కూరగాయల విభాగంలో టాపర్‌గా నిలిచి నందుకు ఎం.మాళవిక మూడు గోల్డ్‌మెడల్స్, పండ్ల శాస్త్రవిభాగంలో జిఎస్. దివ్య, పూల శాస్త్రవిభాగంలో పి.విద్యశ్రీ, ఔషధ, సుగంధద్రవ్య పంటల విభా గంలో పి.మహేశ్వరి గోల్డ్‌మెడల్స్ సాధించగా వారికి గవర్నర్ చేతులమీదుగా గోల్డ్‌మెడల్స్‌ను, డిగ్రీ పట్టాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.భగవాన్, డీన్ డాక్టర్ ఎం.రాజశేఖర్, పరిశోధన సంచాలకులు డాక్టర్ కిరణ్, డిఎస్‌ఏ డాక్టర్ విజయ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ శ్రీనివాసన్, ఉద్యాన శాఖ కమిషనర్ అశోక్‌రెడ్డి, బోర్డు మెంబర్ డాక్టర్ ఆర్‌కె.మాథూర్, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
**వికారాబాద్ మునిసిపల్ కౌన్సిల్ :: వికారాబాద్ జిల్లా**
Email: vikarabadmunicipality@gmail.com, Fax: 08416253429, Phone: 08416252128, 08416200079

No.MCV/E/540/2024 తేది: 10.06.2024

**కొటేషన్ నోటీస్**

వికారాబాద్ మునిసిపాలిటీలో శివారెడ్డిపేట ఫిల్టర్ బెడ్ వద్ద ఫిల్ట్రేషన్ ప్లాంట్‌కు మరమ్మతులు నిమిత్తం 15వ FC గ్రాంట్స్ క్రింద ఈ క్రింది ఐటమ్‌లకు స్థానిక అధీకృత ఏజెన్సీలు/సరఫరాదారులు/తయారీదారులు/కాంట్రాక్టరులు నుండి కార్యాలయవేళలలో 12.06.2024 తేదీ నుండి 14.06.2024 తేదీ వరకు రేట్స్ పొందడానికి సీల్డు కొటేషన్‌లు కోరబడుతున్నవి. **వివరణలు: క్ర.సం.1:** 150m3/Hr ట్విన్ లోబ్ ఎయిర్ బ్లోయర్ 10 HP మోటార్‌తోసహా (ఎయిర్ బ్లోయర్ A1 మేక్ బ్లోయర్ మోటార్-క్రాంప్టన్/ కిర్లోస్కర్ ఎయిర్ ఫిల్టర్, సైలెన్సర్, బైపాస్ వాల్వ్, nrv, ప్రెషర్ గేజ్, PRV వగైరాలతో) దాని యొక్క సరఫరా, నిర్మించడం, కమిషనింగ్. **క్ర.సం.2:** ఎయిర్ బ్లోయర్‌కు MS-63 MM-B క్లాస్ పైప్ లైన్ బటర్ ఫ్లై కంట్రోల్ వాల్వ్, MS ఫ్లాంజ్‌లు, ఎల్బో మరియు ఎయిరేషన్ గ్రిడ్‌తో హెడర్. యూనిట్స్ సెట్, **క్ర.సం.3:** ఎయిర్ బ్లోయర్‌కు ఎలక్ట్రికల్ ప్యానల్ DOL/ స్టార్టర్ L & T లేదా స్టాండర్డ్. **క్ర.సం.4:** బ్యాక్ వాష్ కొరకు కిర్లోస్కర్ మేక్ 63 mm x 63 mm మోనో బ్లాక్ పంప్ సెట్, సెల్ఫ్ ప్రైమింగ్ ISI త్రీ ఫేజ్ 5 HP యొక్క సరఫరా, స్థాపన, కమిషనింగ్. **క్ర.సం.5:** బ్యాక్ వాష్ పంప్ DOL/స్టార్టర్ L & T లేదా స్టాండర్డ్ కొరకు ఎలక్ట్రికల్ ప్యానల్. **క్ర.సం.6:** బ్యాక్ వాష్ పంప్‌కు UPVC 63 mm పైప్, ఫిట్టింగ్‌లు, ఎల్బో, టీ, MTA, బాల్ వాల్వ్ యూనియన్ సరఫరా. ఈ పై ఆరు ఐటమ్‌లకు పరిమాణం ఒక్కొక్కటి మరియు యూనిట్‌లు 2, 6 సెట్, లాట్ కాగా మిగిలినవి నం.లు. **క్ర.సం.7: వివరణ:** ఫిల్టర్ బెడ్‌రూమ్‌కు, కోరేస్ బబ్బుల్ డిఫ్యూసర్స్, బాటమ్ మేక్ STEP, సైజ్ 63x1000 MM సరఫరా స్థాపన టెస్టింగ్ పరిమాణం-30 -యూనిట్‌లు-నం.లు. **క్ర.సం.8: వివరణ:** పాడైన విస్తరణ రాడ్స్ తొలగించడంచే, వాల్వ్ విస్తరణ రాడ్ ఏర్పాటు ఐటమ్ 25 mm MS సాలిడ్ రాడ్ మరియు హెడ్ స్టాక్ రాడ్ బిట్స్‌తో కలిపి పరిమాణం: 3. యూనిట్‌లు: నం.లు **క్ర.సం.9: వివరణ:** క్లారిఫైర్ మెకానిజం (స్క్రేపర్, షాఫ్ట్, గేర్‌బాక్స్, (స్ప్రకెట్ డయా 8 మీటర్ మరియు లోతు 4 మీటర్‌తో MS క్లాస్ ఎపాక్సీతో సరఫరా. పరిమాణం: 1. యూనిట్‌లు: సెట్. **క్ర.సం.10: వివరణ:** ఎక్విప్‌మెంట్స్ ఛార్జ్‌సల స్థాపన. **క్ర.సం.11: వివరణ:** బ్లోయర్ పంప్‌లు, మీడియా వగైరాలకు రవాణా ఛార్జీలు. **క్ర.సం.12:** పైప్ లైన్‌కు పెయింటింగ్ ఛార్జీలు లేబర్‌తో. 10, 11, 12 మూడింటికి పరిమాణం: 1, యూనిట్: LS. **క్ర.సం.13: వివరణ:** డిపార్ట్‌మెంట్ అధికారుల సూచన ప్రకారం యూనిఫాం లేయర్స్‌లో ఫిల్టర్ బెడ్స్‌లో ఫిల్టర్ మీడియా యొక్క 40 mm నుండి 6 mm సైజ్ ఉన్న స్మూత్ గులకరాళ్లు, గ్రాబిల్స్, స్టాండర్డ్ స్పెసిఫికేషన్ ప్రకారం ఇసుక, ఫైన్ ఇసుక నింపడం కొరకు వాటి సరఫరా. పరిమాణం: 12000. యూనిట్‌లు: కెజీలు. **క్ర.సం.14: వివరణ:** క్లోరిన్ డోసింగ్ విధానాల యొక్క పరీక్ష, నెలకొల్పడం, సరఫరా. 500 లీటర్ డోసింగ్ ట్యాంక్‌తో మిల్టన్‌రాయ్/ఇ-డోస్-మేక్. పరిమాణం: 2. యూనిట్‌లు. నం.లు. **క్ర.సం.15: వివరణ:** ట్యాంక్ నుండి వృధా బురద తీసివేయడం, ట్యాంక్ నుండి బయటకు ఓల్డ్ మీడియా తరలింపు. అన్ని ట్యాంక్‌ల క్లీనింగ్, వృధా బురద తొలగింపు. **క్ర.సం.16: వివరణ:** పైప్ లైన్‌కు లేబర్‌తో పెయింటింగ్ ఛార్జీలు: 15, 16 ఐటమ్‌లకు పరిమాణం: 1. యూనిట్‌లు: రెండింటికీ LS.

సం/- మునిసిపల్ కమిషనర్, వికారాబాద్ మునిసిపాలిటీ

DIPR.No.409-PP/CL/Advt/1/2024-25, తేది: 11.06.2024


# రేపు ఇటలీకి ప్రధాని మోడీ

### జి-7 సదస్సుకు హాజరు

### 3.0 ప్రధాని తొలి విదేశ పర్యటన

**న్యూఢిల్లీ, జూన్ 11:** సార్వత్రిక ఎన్నికల అనంతరం మూడో సారి ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్రమోడీ తొలి విదేశీ పర్యటనగా ఇటలీకి వెళ్ళనున్నారు. అక్కడ జరిగే జీ7 దేశాల వార్షిక సదస్సులో పాల్గొంటారు. కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయనచేపడుతున్న తొలి విదేశీ పర్యటన ఇదే. ఇటలీలోని బోర్గో ఎ గ్నాజియా ప్రాంతంలోని ఒక లగ్జరీ రిసార్టులో ఈనెల 13,,14,15 తేదీల్లోజీ7 దేశాల సదస్సు జరుగుతుంది. అమెరికా ఫ్రాన్స్ అధనయక్షుడు జోబైడెన్, ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్, జపాన్, కెనడా ప్రధానమంత్రులు పుమియో కిసిడా, జస్టిన్‌ట్రూడో తదితరులు ఈ సదస్సులో పాల్గొంటారు.



ఈనెల 13న ప్రధానిమోడీ ఇటలీకి వెళ్లి 14వ తేదీ రాత్రికి తిరిగి స్వదేశానికి రానున్నట్లు తెలింది. దీనిపై కేంద్రం ఇంకా అధికారిక ప్రకటన విడుదచేయాల్సి ఉంది. ప్రధాని వెంట విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్, విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాట్రా, జాతీయభద్రతా సలహాదారు అజిత్‌దోబాల్ తదితర ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం ఇటలీ వెళ్లనున్నట్లు సమాచారం. సదస్సులో భాగంగా పలువురు ప్రపంచ నేతలతో మోడీ ద్వైపాక్షిక చర్చలు కూడా జరుపుతారు. దౌత్యవిభేదాలు కొనసాగుతున్న వేళ కెనడా ప్రధాని ట్రూడోతో ముఖాముఖీ భేటీ ఉంటుందాలేదా అనేది స్పష్టత రావాల్సి ఉంది. గత ఏడాది జపాన్‌లోని హిరోషిమా వేదికగా జీ7 దేశాల సదస్సుకు మోడీ హాజరయానయరు. అందులో భాగంగానే ఉక్రెయిన్ అద్యక్షుడు జెలెన్‌స్కీ ఇతర ప్రపంచ నేతలతో ఆయన భేటీ అయ్యారు. ఈ ఏడాది కూడా ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రతోపాటు గాజాలో ఇజ్రాయిల్‌యుద్ధం అంశాలపై నేతలు చర్చలుజరిపే అవకాశాలు న్నాయి. జీ7 కూటమిలో అమెరికా, యూకె, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ, కెనడా, జపాన్ సభ్య దేశాలుగా ఉన్నాయి. వార్షిక సమావేశానికి భారత్‌తో పాటు, ఆఫ్రికా, దక్షిణ అమెరికా, ఇండోపసిఫిక్ ప్రాంతంలోని 11 అభివృద్ధి చెందుతున్న నేతలను కూడా ఇటలీ ప్రత్యేకించి ఆహ్వానించింది.


భారతీయ ప్రతిభూతి और विनिमय बोर्ड
**సెక్యూరిటీస్ మరియు ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా**

ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా క్రింద పేర్కొన్న పట్టికలోని నోటీస్(లు)కు షోకాజ్ నోటీస్(లు) (SCNs) జారీ చేయబడినవి. సదరు SCN(s) రికార్డ్‌లో లభ్యమైన చివరిగా తెలిసిన చిరునామాలకు అందచేయలేకపోవడమైనది. SCNs ఒక/పలువురు వివరాలు ఈ క్రింది పట్టికలో ఏర్పాటు చేయడమైనది.

| నోటీస్ యొక్క పేరు | నోటీస్ యొక్క చిరునామా | స్క్రిప్/కేస్ పేరు | నోటీస్ తేదీ మరియు నం. |
|---|---|---|---|
| శిలంకోటి అభిలాష్ | 12-11-1019 వారాసీగూడ మారేడ్‌పల్లి ముషీరాబాద్ హైదరాబాద్ తెలంగాణ-500061 | బోధ్‌ట్రీ కన్సల్టింగ్ లిమిటెడ్ | జూన్ 16, 2023 EAD-4/ADJ/GR/PU/24768/1/2023 |

ఇందుమూలముగా నోటీస్(లు) ఒకరైనా/పలువురైనా సూచించునది ఏమనగా (SCNs)ను, డివిజన్ 8, ఎంక్వైరీలు మరియు ఎడ్జ్యుడికేషన్ డిపార్ట్‌మెంట్, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా, SEBI భవన్ II,, ప్లాట్ C-7, 'G' బ్లాక్, బంద్రా కుర్లా కాంప్లెక్స్, బంద్రా (ఈస్ట్) ముంబై 400051 సేకరించుకొనవలసినదిగా చూచించడమైనది. నోటీసులు SCN యొక్క ఒక కాపీని SEBI యొక్క అధికారయుత వెబ్‌సైట్ (www.sebi.gov.in) "అన్‌సర్వ్‌డ్ సమ్మన్స్/నోటీసెస్" హెడ్ క్రింద ఉన్న దాని నుండి డౌన్‌లోడ్ కూడా చేసుకొనవచ్చును. లేదా SCN యొక్క కాపీని shashikumarv@sebi.gov.in/ agnesj@sebi.gov.inకు అభ్యర్థనను పంపించడం ద్వారా పొందవచ్చును.

ఈ నోటీస్ ప్రచురణ నుండి 14 రోజులలోపుగా రిప్లై, ఏవైనా దాఖలు చేయవచ్చును.

తేది: 04.06.2024 శశికుమార్ వల్సాకుమార్
ప్రదేశం: ముంబై చీఫ్ జనరల్ మేనేజర్
CBC 15204/11/0009/2425 ఎడ్జ్యుడికేటింగ్ ఆఫీసర్


# ఆహారం కల్తీ చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం

### హైదరాబాద్‌ను మెడికల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం

### హోటల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** తెలంగాణలో ఆహారం కల్తీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. హోటల్ నిర్వాహకులు నాణ్యమైన అహారాన్ని ప్రజలకు అందించాలనీ, సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. మంగళవారం సచివాలయంలో ప్రభుత్వం, కమిషనర్ ఫుడ్ సేఫ్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి దామోదర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహారం కల్తీ చేసే వారిపై, నాణ్యత పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిజాం కాలం నుండి హైదరాబాద్ బిర్యానీకి అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉందన్నారు. హైద రాబాద్‌ను మెడికల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతు న్నా మనీ, ఫుడ్ క్యాపి టల్ ఆఫ్ ఇండి యాగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచుతున్నట్లు చెప్పారు. ప్రతీ 6 నెలలకు ఒకసారి వర్క్ షాప్‌ల నిర్వహణతో పాటు అవగాహన సదస్సులను నిర్వహిస్తామని చెప్పారు. హోటల్ యజమానులు సామాజిక బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా హోటల్ యజమానులు చేసిన పలు విజ్ఞప్తులపై మంత్రి దామోదర సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్, డైరెక్టర్ ఫుడ్ సేఫ్టీ డా.శివలీల, తెలంగాణ స్టేట్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, ఇండియన్ రెస్టారెంట్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం సచివాలయంలో కమిషనర్ ఫుడ్ సేఫ్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ




కార్పొరేట్ ఏఫైర్స్ ఉపసంహరణ notice:

भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस),
आई.आई.सी.ए. बिल्डिंग, 7वी मंज़िल,
प्लाट P-6,7,8, से.-5, आई.एम.टी. मानेसर, गुडगाँव,
हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in

భారత ప్రభుత్వం
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (C-PACE)
IICA బిల్డింగ్, 7వ అంతస్తు, ప్లాట్ P-6,7,8, సెక్టార్-5, IMT మనేసార్, గుర్‌గావ్, హర్యానా-122050
ఇ-మెయిల్: roc.cpace@mca.gov.in

**ఫారం నం. STK-6**
**బహిరంగ ప్రకటన**

(2013, కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 248 యొక్క ఉప సెక్షన్ (4) మరియు ఉప సెక్షన్ (2)కు అనుసరించి మరియు కంపెనీల యొక్క నిబంధన 7 (కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి కంపెనీల యొక్క పేర్లు తొలగింపు) నిబంధనలు, 2016)

బహిరంగ ప్రకటన: ROC/C-PACE/STK-2/248(2)/2024-25/207 తేది :- 29.05.2024

**రిఫరెన్స్ :**

1) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248 క్రింద తెలంగాణ రాష్ట్రంలోని కంపెనీలు (23) యొక్క పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం విషయంలో. వాటికి సంబంధించి:

| క్ర.సం. | పని వివరణ | CIN | కంపెనీ పేరు |
|---|---|---|---|
| 1 | AA7858539 | U62099TS2023PTC179601 | JOVETECH సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2 | AA7696161 | U72900TG2022PTC162144 | TAGIT టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 3 | AA7829948 | U52100TG2022PTC165545 | బజార్ 365 ఇన్ఫోట్రేడ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 4 | AA7911395 | U72900TG2021PTC153746 | హజెల్ డ్రీమ్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 5 | AA7864520 | U45100TG2013PTC090229 | గుమ్మడి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 6 | AA7873380 | U85320TG2019PTC135446 | ధృవ సైటోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 7 | AA7682996 | U74999TG2018PTC124877 | నిమయ రిక్రూటింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 8 | AA7765449 | U74999TG2016PTC109217 | B4U సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 9 | AA7209340 | U65990TG2017PTC113951 | నారాయణాద్రి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 10 | AA7889957 | U52100TG2016PTC110220 | ఆశ్రిత సారథి ఇ-కామర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 11 | AA8039860 | U15400TG2014PTC094519 | బన్వారిలాల్ శ్రీరామ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 12 | AA7447732 | U55101TG1999PTC032502 | యాంబియన్స్ రిసోర్ట్స్ అండ్ మోటెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 13 | AA7411358 | U50404TG2022PTC161928 | AXIA ఎలక్ట్రిక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 14 | AA7859422 | U72900TG2022OPC161554 | బ్లూ ప్లానెట్ ఇన్ఫోటెక్ (OPC) ప్రైవేట్ లిమిటెడ్ |
| 15 | AA7977642 | U24100TG2022OPC162745 | SYNAPT హెల్త్‌కేర్ (OPC) ప్రైవేట్ లిమిటెడ్ |
| 16 | AA7996689 | U22219TG2022OPC167171 | ప్రొడక్టిబిల్ ఇన్ఫోటెక్ (OPC) ప్రైవేట్ లిమిటెడ్ |
| 17 | AA7621663 | U74110TG2019PTC134719 | ఇంటిగ్రమ్ వాటర్ టెక్ & ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 18 | AA7954098 | U72502TG2020PTC141888 | టర్నోట్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 19 | AA7943322 | U74999TG2020PTC144106 | BIDADA టేబుల్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 20 | AA7876813 | U51909TG2018PTC127020 | SRITHANS ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 21 | AA7664587 | U74999TG2017OPC116623 | ఎథోస్ మీడియా మరియు మార్కెటింగ్ సర్వీసెస్ (OPC) ప్రైవేట్ లిమిటెడ్ |
| 22 | AA7824510 | U72200TG2013PTC087615 | హనీ డిజి-టెల్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ |
| 23 | AA76784742 | U01500TG2010PTC066804 | సిన్‌జెన్ అగ్రి ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |

2) పైన పేర్కొనబడిన కంపెనీల నుండి కంపెనీల యొక్క రిజిస్ట్రార్‌కు కంపెనీల చట్టం 2013 యొక్క 248(2) సెక్షన్ క్రింద కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి వారి పేరు(లు) తొలగించడానికి దరఖాస్తులు అందాయని ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమైనది. వారి కంపెనీ ఇన్‌కార్పొరేషన్ తర్వాత ఒక సంవత్సరంలోపుగా వ్యాపారం ప్రారంభించడంలో విఫలమైన కారణం కానీ లేదా ముందు వెనువెంట వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల కాలానికి ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం కారణం కానీ, మరియు అటువంటి కాలంలో నిద్రాణమైన కంపెనీ స్థితి పొందడానికి కారణంగా కానీ కంపెనీల చట్టం 2013 యొక్క 455 సెక్షన్ క్రింద ఎటువంటి దరఖాస్తు(లు) పెట్టకపోవడం కారణంగా కానీ లేదా కంపనీ(లు) నిద్రాణ కంపెనీ/చందాదారులుగా నిద్రాణ స్థితి పొంది మెమొరాండంకు కంపెనీ ఇన్‌కార్పొరేషన్ సమయంలో చెల్లించవలసిన చందా చెల్లించకపోవడం వలన కారణంగా కానీ మరియు దాని ప్రభావం కలిగించే డిక్లరేషన్ ఇన్‌కార్పొరేషన్ నుండి ఒక వంద మరియు ఎనభై రోజులలోపుగా ఫైల్ చేయకపోవడం వలన కానీ సెక్షన్ 10A/యొక్క సబ్ సెక్షన్ (1) క్రింద ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం వలన గానీ, సెక్షన్ 12 యొక్క సబ్ సెక్షన్ (9) క్రింద భౌతికంగా తనిఖీ తెలిపిన ప్రకారం ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ చేయకపోవడం వలన కానీ, వారికి దాని/వారి కంపెనీలుగా రిజిస్ట్రేషన్ కొనసాగింపునకు ఒక కోర్కెలేదని మరియు తొలగింపు/కొట్టివేయడానికి అర్థించారని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

3) ఆ ప్రకారం, కంపెనీల యొక్క రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లు, కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించుట లేదా కొట్టివేయడం ప్రతిపాదిస్తున్నారు.

4) కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం ప్రతిపాదనపై ఏ వ్యక్తికైనా అభ్యంతరం ఉంటే అతడు లేదా ఆమె అభ్యంతరాన్ని ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి ముప్పై రోజులలోగా పైన పేర్కొనబడిన కార్యాలయం చిరునామాకు పంపవచ్చును.

ఇర్ఫాన్ టిర్కీ
అసిస్టెంట్ రిజిస్ట్రార్
CBC 07123/11/0150/2425 సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్


# రాంచందర్, కల్యాణ్ విచారణ

### గొర్రెల కొనుగోలు స్కాం

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన గొర్రెల కొనుగోలు, పంపిణీ స్కాం కేసులో ఎసిబి కస్టడీలో వున్న పశు సంవర్ధక శాఖ మాజీ సీఈఓ సభావత్ రాంచందర్ నాయక్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ మాజీ ఓఎస్‌డి కల్యాణ్ కుమార్‌లను రెండవ రోజు కూడా అధికారులు విచారించారు. వీరికి మూడు రోజుల కస్టడీని నాంపల్లి కోర్టు విధించడం తెలిసిందే. ఇందులో భాగంగా సోమవారం నాడు ఎసిబి అధికారులు చంచ ల్‌గూడ జైలు నుంచి వీరిని తమ అదు పులోకి తీసుకుని వైద్య పరీక్షలు ముగిసిన తరువాత బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయానికి తరలించడం విదితమే.

మొదటి రోజు విచారణ ఆరు గంటలకుపైగా సాగినట్లుగానే రెండవ రోజు విచారణ జరిగింది. మొత్తం 700 కోట్ల రూపాయల ఈ స్కాంలో పశు సంవర్ధక శాఖ మాజీ సీఈఓ సభావత్ రాంచందర్ నాయ క్, మాజీ ఓఎస్‌డి కల్యాణ్ కుమార్‌ల పాత్రపై ఎసిబి అధికారులు కీలక సమాచారం సేకరిం చినట్లు తెలిసింది. మొదటిరోజు విచారణలో అధికారుల పాత్రపై ఆరా తీసిన ఎసిబి అధికా రులు రెండోరోజు విచారణలో ఈ స్కాంలో రాజకీయ పాత్రపై మరింత లోతుగా విచారిం చారు. ఇద్దరు నిందితులను ఆరు గంటలకు పైగా ఎసిబి అధికారులు విచారించారు.

ఈ కేసులో మొత్తం పది మంది నిందితులు వుండగా ఇప్పటి వరకు ఆరుగురిని అరెస్టు చేయగా మిగతా వారు పరారీలో వున్నారు. కాగా రాంచందర్ నాయక్, కల్యాణ్‌కుమార్ కస్టడీ విచారణలో కొత్త విష యాలు, ముఖ్యంగా రాజకీయనేతల పేర్లు వెలు గులోకి వస్తే నిందితుల సంఖ్య పెరిగే వీలుంది. కాగా ఎసిబి కస్టడీలో వున్న ఇద్దరిని బుధవారం నాడు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలిస్తారు.

# కుత్బుల్లాపూర్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

### రూ.2.50 లక్షల ఎండిఎంఎ స్వాధీనం, ఇద్దరి అరెస్టు

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త :** తెలంగాణలో డ్రగ్ మహమ్మారికి ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎక్కడికక్కడ చెక్ పెడుతున్నారు. మంగళవారం మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్‌టీఎఫ్ పోలీసులు రూ.2.50 లక్షల విలువ చేసే 21 గ్రాముల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ పరిధిలోని గండి మైసమ్మ ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు డ్రగ్స్ అమ్ముతు న్నారనే సమాచారంతో వాహనాలు తనిఖీ చేయగా, అనుమానాస్పదంగా కనిపించిన బైక్‌పై ఇద్దరు యువకులను తనిఖీ చేయగా, వారి వద్ద ఎండిఎంఎ రకం డ్రగ్స్ లభించినట్లు ఎస్‌టిఎఫ్ ఎస్ఐ పవన్ రెడ్డి తెలిపారు. ముందుగా ద్విచక్ర వాహనంపై తనిఖీ చేయగా ఏమీ లభించలేదు. ఆ తరువాత




టూల్‌కిట్ బాక్స్‌ను తెరిచి చూడగా, అందులో దాచిన ప్లాస్టిక్ కవర్‌లో ఎండిఎంఎ డ్రగ్ క్రిస్టల్స్ కనిపించాయి. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, బెంగళూరు నుంచి వచ్చిన కిరణ్ అనే వ్యక్తి హైదరాబాద్‌కు వచ్చి డ్రగ్స్‌ను క్రాంతి, మహమ్మద్ షోయల్‌కు ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ డ్రగ్స్‌ను విక్రయిం చడానికి వెళుతుండగా ఎస్‌టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న ఎండిఎంఎ డ్రగ్ విలువ రూ.2.50 లక్షలు ఉంటుందనీ, తెలి పారు. కాగా, డ్రగ్స్ పట్టుకున్న సిబ్బందిని ఎక్సైజ్ కమిషనర్ ఇ.శ్రీధర్‌తో పాటు ఇతర అధికారులు అభినందించారు. ఈ దాడిలో హెచ్‌సి వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్స్ చెన్నయ్య, శ్రీనివాస్, జ్యోతి పాల్గొన్నారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**టెండరు నం. 07-OEW-24-25-Sr.DEE-M-HYB**
PUB/0548

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/నిర్వహణ/హైదరాబాద్ వారు క్రింది వాటికి ఇ-టెండర్‌లు కోరుతున్నారు. టెండర్ల ముగింపు తేది: 03.07.2024 15.00గం. బిడ్డర్లు వారి ఒరిజినల్/సవరించబడిన బిడ్స్‌ను ముగింపు తేదీ, సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలరు. ఈ టెండర్‌కు చేతి రాత ఆఫర్‌లు అనుమతించబడవు మరియు అటువంటి చేతిరాత ఆఫర్‌లు వచ్చినా పట్టించుకోవడం జరగదు.

క్ర.సం:1 పని వివరణ : టెండర్ నం: 07-OEW-24-25-Sr.DEE-M-HYB : హైదరాబాద్ డివిజన్: హైదరాబాద్ డివిజన్‌లో 300Kwp ల్యాండ్ బేస్డ్ సోలార్ ప్లాంట్‌లు మరియు LC గేట్స్ మరియు నివాస భవనాలు, సర్వీస్ భవనాలు, స్టేషన్ భవనాల వద్ద వివిధ సామర్థ్యాలు గల సౌరవిద్యుత్ ప్లాంట్‌లు (రూఫ్‌టాప్) యొక్క 2.742 MW ఏర్పాటు. సుమారు ధర (రూ) : రూ.20,56,06,767/-. బయానా : (రూ) 11,78,400/-. పూర్తి చేయు కాలం : 4 నెలలు. ముగింపు తేది: 03.07.2024

వెబ్‌సైట్ వివరాలు : www.ireps.gov.in

పూర్తి టెండర్ వివరాలు చూపగల నోటీస్ బోర్డ్ వున్న ప్రదేశం : సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ కార్యాలయం/ నిర్వహణ/ హైదరాబాద్/ హైదరాబాద్ భవన్, సికిందరాబాద్-500071.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, హైదరాబాద్.

**బహిరంగ ఇ-టెండర్ ప్రకటన నం.: B/E.EGS/05/2024-25, తేది : 10-06-2024.**
PUB/0549

భారత రాష్ట్రపతి తరపున క్రింది సంతకందారులు క్రింది పనులకు క్రింద పేర్కొన్న తేదీన 15.00 గం. వరకు ఇ-టెండర్ కోరుతున్నారు.

1. B/E.29/I/EGS/09/24-25, తేది: 08.06.2024. పనిపేరు: విజయవాడ డివిజన్:- ELS / BZA - మూడు ఫేజ్ లోకో మోటివ్స్ (WAP7 & WAG9) - యొక్క నిర్వహణకు మౌళిక సదుపాయాల ఏర్పాటు- విద్యుత్ సంబంధిత ఏర్పాట్లు.

పూర్తి చేయు కాలం: 09 నెలలు. టెండర్ విలువ రూ: 36,45,706.52. బయానా/ బిడ్ సెక్యూరిటీ (రూ): 72,900/-. టెండర్ డాక్యుమెంట్ ధర: నిల్. ముగింపు తేది: 01.07.2024.

1) కాగోరు టెండర్‌దారులు టెండర్ ముగింపు తేదీకి ముందే ఏ టెండర్‌కైనా ఏవైనా మార్పులు/సవరణలు గమనించడానికి "www.ireps.gov.in" వెబ్‌సైట్ దర్శించవలసినదిగా సూచించడమైనది.


A0698 డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), విజయవాడ.

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.



**జాతీయ విద్యుత్ శిక్షణా సంస్థ**
విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
న్యూఢిల్లీ-110044

2024-25 ప్రవేశాల ప్రారంభం



**విద్యుత్ పంపిణీ వ్యవస్థ మరియు నూతన సాంకేతికల ఆవిష్కరణలలో ఒక సంవత్సర పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్స్**
న్యూఢిల్లీ NPTI వద్ద BSES భాగస్వామ్యంతో

**పాఠ్యాంశాలు**
ప్రాథమిక విద్యుత్ సంబంధిత, శక్తి ఉత్పాదన:- థర్మల్, జల, అణు మరియు సహజవాయు పంపిణీ లైన్‌లు, సబ్‌స్టేషన్స్, ట్రాన్స్‌ఫార్మర్, మీటరింగ్, AMI, కేబలింగ్, కమ్యూనికేషన్, రక్షణ, O&M, సైబర్ సెక్యూరిటీ మరియు సరికొత్త టెక్నాలజీలు, సమపునరుత్పాదన ఇంధన వనరులు ట్రాన్సిమిషన్, సురక్షిత మరియు క్రమబద్ధీకరణలు కాంట్రాక్ట్ మేనేజ్‌మెంట్, సాఫ్ట్ స్కిల్స్.

**అర్హత మరియు ఫీజు**
దరఖాస్తు చేయు అభ్యర్థి B.Tech./B.E. లేదా దాని సమానత కలిగి ఏ బ్రాంచ్‌లో అయినా గరిష్టంగా 60% మార్కులు కలిగి ఉండవలెను.
పురుష అభ్యర్థులకు: రూ.1,80,000/- +GST దరఖాస్తు లింక్: https://forms.gle/DcOnLoK8GYGEpHHt9
మహిళా అభ్యర్థులకు: రూ.1,62,000/- +GST దరఖాస్తు ఫీజు: రూ.500/-
స్కాన్ చేయండి

**పూర్వపు ప్లేస్‌మెంట్స్** RELIANCE Power tcgo Azure Power vedanta ESSAR
• NPTI వద్ద 06 నెలలు శిక్షణ
• BSES వద్ద 06 నెలలు చెల్లింపు ఇంటర్న్‌షిప్
అర్హులైన పాల్గొనేవారు అందరూ BSES రాజధాని పవర్ లిమిటెడ్, న్యూఢిల్లీలో ప్లేస్‌మెంట్ పొందగలరు BSES

ప్రవేశ సంబంధిత విచారణలకు సంప్రదించండి:
M.K. శర్మ, డిప్యూటీ డైరెక్టర్, NPTI న్యూఢిల్లీ | 9555529991 | pgdc.powerdistribution@gmail.com
విజయ్ రతన్: 8285606088 CBC 34107/12/0005/2425

వార్త

ఏ రాయిని విసిరాం అని కాదు చూడాల్సింది. యుద్ధానికి అది తనవంతు సాయం చేసిందా లేదా అనేది చూడాలి.

-విండ్సర్

# సూత్రధారులే మూలం

చట్టాలకు సామాన్యులు లోకువ. సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాల నిజమనిపిస్తున్నది. ఆర్థిక, అంగ, అధికార రాజకీయ బలం ఉన్నవారుతప్పు చేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తిచూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలాఉన్నా మానవజాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల వినియోగం, వ్యాపారాన్ని నియంత్రించడంలో అధికార యంత్రాంగం సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బంది ఉంది. నిఘా వ్యవస్థలు ఉన్నాయి. నార్కోటిక్ కంట్రోల్ బ్యూరోఉంది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ లాంటి విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. ఇటీవల కాలంలో చెన్నై, ముంబాయి, బెంగళూరు, తదితర నగరాల్లోని విమానాశ్రయాల్లో తరచుగా మాదకద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. వాటి విలువ యేడాదికి వెయ్యి కోట్లకుపైనే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆ మధ్య ఒకసారి కేరళ సమీపంలో అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అధికార వర్గాల అంచనా. మొన్న బెంగళూరులో ఒక రేవ్‌పార్టీలో పాల్గొన్నవారిలో అధిక శాతం మాదకద్రవ్యాలు సేవించిన వారేనని దర్యాప్తులో బయటపడింది. దాదాపు వందమందికిపైగా అక్కడ రేవ్ పార్టీలు చేసుకుంటున్నా పోలీసులు కానీ, నిఘా విభాగం కానీ పసిగట్టలేకపోయాయి. అర్థరాత్రి మత్తు మైకంలో వారు సృష్టించిన శబ్దాల హోరుతో ఆ ప్రాంతమంతా తల్లడిల్లింది. దీంతో ఆ ప్రాంతంలో కాలనీవాసులు స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి అక్కడ పరిస్థితి చూసి విస్తుపోయి పైఅధికారులకు సమాచారం ఇచ్చారు. దాదాపు మహిళలతో కలిపి వందమందికిపైగా పాల్గొన్నవారిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి పరీక్షలు చేయిస్తే మత్తుసేవించినట్లు బయటపడింది. అందులో ఒక సినీ నటికూడా ఉండడంతో ఆమెనుకూడా అదుపులోకి తీసుకున్నారు. విమానాశ్రయాల్లోపట్టుబడుతున్నది కానీ, ఇలా రేవ్‌పార్టీలతో బయటకు వస్తున్నది కానీ అధికారుల తనిఖీల్లో పట్టుబడుతున్నాయే తప్ప ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నవి కావు. ఇంత జరుగుతున్నా కొన్నిసార్లు పట్టుబడి జైళ్లకు వెళ్లినా ఈ రవాణా మాత్రం ఆగడం లేదు. మొన్న ఆ మధ్య ఇద్దరు మహిళలు సూట్‌కేస్‌లో రహస్యంగా వైర్‌బండిళ్ల మాటున తరలించే ప్రయత్నం చేశారు. ఆహారముసుగులో మత్తుపదార్థాలు పంపిణీ చేస్తున్న బాగోతం అసొంలో వెలుగు చూసింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, పంజాబ్, హర్యానా, తదితర రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. ముంబాయి మహానగరం కొకైన్ కేంద్రంగా మారినట్లు మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ అంగీకరించకతప్పడం లేదు. ఇక గంజాయిసాగు అనేక రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా భారీగానే సాగు చేస్తున్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి గంజాయి పంటను ధ్వంసంచేస్తున్నా మళ్లీ యధావిధిగా సాగులోకి వస్తున్నాయి. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతంలో ఉన్న రైతులు, రైతుకూలీలు ఈ కేసుల్లో ఇరుక్కుపోతున్నారు. అత్యంత విలువైన మాదకద్రవ్యాల వ్యాపారంలో కూడా పట్టుబడుతున్నది పాత్రధారులే. వారు వెనుక ఉండే సూత్రధారులను పట్టుకోలేకపోతున్నారు. మాదకద్రవ్యాలు అఫ్గానిస్థాన్ నుండి ఆఫ్రికా మీదుగా భారత్ చేరుకొని వివిధ మార్గాల ద్వారా భారత్‌లోని అన్ని నగరాలకు సరఫరా అవుతున్నాయి. కొన్ని మాదకద్రవ్యాల ముఠాలు ఈశాన్య భారతంలో వివిధ తీవ్రవాద బృందాలకు నిధులు అందిస్తున్నాయి. ఇది దేశ భద్రతకు అత్యంత ప్రమాదకరంగా మారింది. మొత్తంమీద సరఫరా ముఠాల కదలికలపై నిఘా వేసి నియంత్రించాల్సిన నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, పోలీసులు తదితర శాఖల మధ్య సమన్వయం లేకపోవడం కూడా ఈ మత్తుపదార్థాల విస్తరణకు కారణమవుతున్నది. తెలంగాణాలో మత్తుపదార్థాల వినియోగం కానీ, రవాణాను కానీ ఉక్కుపాదంతో అణచివేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్తున్నారు. ఆచరణలో ఆ పరిస్థితులు కన్పించడం లేదు. ఈ మహమ్మారి దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. చాపకిందనీరులా ఈ స్మగ్లర్లు తమ సామ్రాజ్యాన్ని పెంచుకుంటూపోతున్నారు. లక్షలాది కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది. ఈ జాడ్యం ఇలా విస్తరించడం మానవజాతికే అత్యంత ప్రమాదకరం. మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపించాల్సిన తరుణమిది. అన్నింటికంటే ముఖ్యంగా దర్యాప్తులో జరుగుతున్న జాప్యం, సాక్ష్యాల సేకరణలో లోపం తదితర కారణాలతో అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. దీంతో చట్టమన్నా, సంబంధిత అధికారులన్నా భయభక్తులు లేకుండాపోతున్నాయి. చట్టానికి మరింత పదును పెట్టాల్సిన సమయమిది. పట్టుబడుతున్న పాత్రధారులు కాకుండా సూత్రధారులను కూడా వెలికితీయాలి. అప్పటివరకు ఇవి ఆగే పరిస్థితులు కన్పించడం లేదు. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా యువతపై తీవ్ర ప్రభావం చూపి నేర ప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.

ఒకరితో స్నేహం చేసేటప్పుడు నెమ్మదిగా ప్రారంభించాలి. స్నేహం కలిసిన తర్వాత మరెన్నడూ విడిచిపెట్టకూడదు.



సోక్రటీస్

ఏదైనా పనిలో లీనమైనప్పుడు, ప్రపంచంలోని ఏ విషయమూ నీలో చొరబడకూడదు.



చార్లెస్ కింగ్స్లే

# బాలకార్మిక వ్యవస్థను అంతం చేయడమెలా?

*మారిన కాలానికి అను గుణంగా విద్య నేర్చుకోకపోవడం వలన పనిచేసే రంగంలో నాణ్యతను కోల్పోయి అక్కడినుండి నెట్టబడి నిరుద్యోగులుగా తయారవుతారు. తరువాత వీరికి ఉపాధి దొరకక దొంగలుగా, స్మగ్లర్లుగా, గుండాలుగా, మాఫియా ముఠా సభ్యులుగా తయారయ్యే అవకాశాలుంటాయి. అసంఘటిత రంగంలో పనిచేసే కారణాన్న హక్కులు, కనీస వసతులు మృగ్యమవుతాయి. తేలిగ్గా మోసానికి గురవుతారు. వారికి కష్టానికి తగిన వేతనం లభించదు. శ్రమదోపిడీకి గురవుతారు. సామాజిక భద్రతాచర్యలు వర్తించవు. వేతనాలు అతి తక్కువ. పని పరిస్థితులు భయంకరంగా ఉంటాయి. పేదరికాన్ని తగ్గించాలి. తల్లిదండ్రులు, కుటుంబంలో వయోజనులు జీవనోపాధి పొందితే పిల్లలు పనిచేయాల్సిన అవసరం ఉండదు. పని చేసే బాలకార్మికులను గుర్తించి విద్యనందించాలి. చట్టాలను ఉల్లంఘించే వ్యక్తుల మీద, సంస్థల మీదచర్యలు తీసుకోవాలి. వీళ్లకు ప్రత్యేక పాఠశాలలు తెరవాలి.*

**డి.జయరామ్**

రష్యా, ఉక్రెయిన్, పాలస్తీనా ఇజ్రాయిల్ యుద్ధాల వలన ఆయా దేశాల్లో ఎన్నో పాఠశాలలు మూతపడ్డాయి. ఎంతో మంది స్థానభ్రంశం చెందారు. అధిక సంఖ్యలో పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయారు. వీరందరూ బతుకు తెరువుకు తప్పకుండా ఏదో ఒక పని చేయవలసిందే. వీళ్లందరూ రేపటి బాలకార్మికులే. యుయన్ సుస్థిర అభివృద్ధి లక్ష్యం 8.7ని ప్రపంచదేశాలు 2025 సంవత్సరం నాటికి బాలకార్మికుల నిర్మూలన చేయాలని లక్ష్యించింది. కాని ఇవే పరిస్థితులు కొనసాగితే ఈ లక్ష్యాన్ని చేరుకోవడం అసాధ్యం. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ 2002 సంవత్సరంలో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని జూన్ 12గా నిర్ణయించింది. ఈ సంవత్సరం మన కట్టుబాట్లపై పనిచేద్దాం, బాలకార్మికులను అంతం చేద్దాం' అనే ఇతి వృత్తాన్ని తీసుకున్నారు. ఈరోజు బాలకార్మికులపై అవగాహన పెంచడానికి మార్పుకోసం ఉద్యమానికి, బాలకార్మికులు లేని భవిష్యత్తుకు సహకరించడానికి నిర్ణయాలు తీసుకుంటారు. కొన్ని దేశాలలో ఐదు నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారిని, ఇంకొన్ని దేశాలలో ఐదు నుండి 18సంవత్సరాల మధ్యలో ఉన్న వారిని బాలలుగా పరిగణిస్తారు. బాల్యాన్ని నాశనం చేసే రీతిలో బాలల శారీరక, మానసిక అభివృద్ధికి ఆటంకమై కనీస అక్షరాస్యతను వినోదాన్ని కూడా పొందని వారిని బాలకార్మికులని అంటారు. బాలకార్మిక వ్యవస్థ ఒక భారత దేశానికే పరిమితం కాలేదు. అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం బాలకార్మికులు ఉన్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం వ్యాప్తంగా 16 కోట్ల బాలకార్మికులున్నారు. వీరిలో 6.3 కోట్లు బాలికలు, 9.7 కోట్లు బాలురు. వీరిలో 7.9 కోట్లు ప్రమాదకరమైన పరిశ్రమలలో పనిచేస్తున్నారు. ప్రపంచంలో వీరు ప్రతీ పది మందిలో తొమ్మిది మంది ఆఫ్రికా, ఆసియా, పసిఫిక్ ప్రాంతాలలో ఉన్నారు. అత్యధికంగా సబ్‌సహారాన్ ఆఫ్రికా ప్రాంతంలో 8.66కోట్లు నమోదయ్యారు. వీరిలో 70 శాతం వ్యవసాయరంగంలో 20 శాతం సేవారంగంలో, 10శాతం ఇతర పరిశ్రమలలో పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో బాలకార్మికుల ప్రాబల్యం పట్టణ ప్రాంతాల్లో కంటే మూడు రెట్లు ఎక్కువ. నాడు, నేడు ఎప్పుడైనా ప్రధాన కారణం పేదరికమే. ఈ సమస్య 16, 17వ శతాబ్దాల నాటికే ఉందని చరిత్ర చెబుతుంది. పేద దేశాలలో పేద ప్రజలు వారి పిల్లలను ఆర్థిక అవసరాల కోసం వేరొకరికి అమ్మేసేవారు. కొనుగోలుదారులు పనులు చేయించుకునేవారు. ఇలాంటి బానిసలందరూ బాలకార్మికులే. పారిశ్రామిక విప్లవం తరువాత ఫ్యాక్టరీలలో పెద్దల కంటే తక్కువవేతనానికే పిల్లలు పనులలో కుదరడం వలన వీరి సంఖ్య పెరిగింది. తరువాత కాలంలో అన్నిరంగాల్లో బాలకార్మికులు పెరుగుతూ వచ్చారు. కోవిడ్ అనంతరం పెరిగిన ఆర్థిక అవసరాలు, పాఠశాలలు మూసివేతలు, ఇంటిపెద్దఉపాధి కోల్పోవడం, వ్యాపారంలో నష్టాలు, తల్లిదండ్రులమరణాలు, యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు బాలకార్మిక సంఖ్య వృద్ధికి దోహదపడ్డాయి. 2023సంవత్సరం చివరినాటికి వీరి శాతం పెరుగుతుందని ఐయల్‌ఓ తెలిపింది. నేడు ఎక్కువగా వ్యవసాయరంగం, గృహసంబంధ పనులు, బాణాసంచా, వస్త్ర, బొమ్మలు, గొడుగులు తయారీలోను, గనులు మైనింగ్ లాంటి రంగాలలో అధికంగా ఉన్నారు. ఇంకా వ్యవసాయ,



పాడి, మత్స్య, అటవీ, రిటైల్ రంగాలలో, రెస్టారెంట్, వస్తువులు లోడింగ్, చెత్తఏరుకోవడం, బూట్లు పాలిష్ చేయడం, పారిశ్రామిక యంత్రాల ఆపరేటింగ్‌లో, ఉప్పు, అద్దాలతయారీ పరిశ్రమలలోనూ ఉన్నారు. చైల్డ్‌ట్రాఫికింగ్ వలన అమ్మాయిలు వైశ్యవృత్తులలోకి, అబ్బాయిలను బిచ్చగాళ్లుగా మారుతున్నారు. కొన్నికుటుంబాలలో సంపాదించే వ్యక్తులు తక్కువగానూ, వారి మీద ఆధారపడేవారు ఎక్కువ మంది ఉండడం, చిన్నప్పుడే తల్లిదండ్రులు మరణించడం, రోడ్ల మీద వదిలివేయబడిన పిల్లలు, తప్పిపోయిన పిల్లలు, తల్లిదండ్రుల నిరక్షరాస్యత, తరచూ పిల్లలతో పనికోసం వలసలు వెళ్లడం, పాఠశాలలు దూరంగా ఉండడం, వ్యవసాయరంగంలో పెద్దలకు సాయంగా పిల్లలను తోడుగా ఉంచుకోవడం మొదలైన కారణాలవలన పిల్లలు బాలకార్మికులుగా తయారవుతున్నారు. పద్దెనిమిది సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారికి అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ కొన్ని హక్కులు ప్రసాదించింది. వీటిని బాలలకు అందచేయడంలో ప్రపంచం విఫలమైంది. హక్కులలో కొన్ని చూసినట్లయితే లింగ, జాతి, మతం, కులం, హోదాలతో సంబంధం లేకుండా అందరికీ విద్యను అందచేయాలి. పిల్లలకు వారికి నచ్చిన రంగంలో చదువుకోవచ్చు. ఇంకా జీవించే హక్కు, ఆర్థిక సామాజిక, పర్యావరణ, అభివృద్ధి హక్కులున్నాయి. కాని ఇవి కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ఇక మన దేశంలో రాజ్యాంగం బాలలకు కొన్ని హక్కులు కల్పించింది. ఆర్టికల్ 14లో సమానత్వం హక్కు, ఆర్టికల్ 15లో వివక్షతను వ్యతిరేకంగా ఉండే హక్కు, ఆర్టికల్ 21లో వ్యక్తిగత జీవించే హక్కు, ఆర్టికల్ 21(ఎ)లో ఆరుసంవత్సరాల నుండి 14 సంవత్సరాలలోపు పిల్లలందరూ నిర్బంధ ఉచిత విద్యను పొందేహక్కు, ఆర్టికల్ 23లో శ్రమదోపిడీ నుండి రక్షించబడే హక్కు. ఆర్టికల్ 24లో 14 సంవత్సరాల వయసు లోపు గల చిన్నపిల్లల చేత పరిశ్రమలలోనూ, గనులలోనూ, ఇతర ప్రమాదభరిత ఉత్పత్తి ప్రక్రియలలోను పనిచేయించరాదని, ఆర్టికల్ 45లో పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించడం వంటి హక్కులున్నాయి. అలాగే బాలకార్మిక వ్యతిరేక చట్టం 1986లో మనదేశం రూపొందించింది. మనదేశం చాలావరకూ బాలకార్మికులను తగ్గించింది. బాలకార్మికులు ఎక్కువగా ఉండడం వలన ఆయా దేశాల్లో వీరు విద్యకు నోచుకోకపోవడం వలన పేదరికంలోనికి నెట్టబడతారు. సరైన పోషకాహారం లేకపోవడం వలన శారీరకంగానూ, మానసికంగానూ, మేధోపరంగానూ అభివృద్ధి చెందలేరు. ఇవి అనేక వ్యాధులను కలిగిస్తాయి. మారిన కాలానికి అనుగుణంగా విద్య నేర్చుకోకపోవడం వలన పనిచేసే రంగంలో నాణ్యతను కోల్పోయి అక్కడినుండి నెట్టబడి నిరుద్యోగులుగా తయారవుతారు. తరువాత వీరికి ఉపాధి దొరకక దొంగలుగా, స్మగ్లర్లుగా, గుండాలుగా, మాఫియా ముఠా సభ్యులుగా తయారయ్యే అవకాశాలుంటాయి. అసంఘటిత రంగంలో పనిచేసే కారణాన్న హక్కులు, కనీస వసతులు మృగ్యమవుతాయి. తేలిగ్గా మోసానికి గురవుతారు. వారికి కష్టానికి తగిన వేతనం లభించదు. శ్రమదోపిడీకి గురవుతారు. సామాజిక భద్రతాచర్యలు వర్తించవు. వేతనాలు అతి తక్కువ. పని పరిస్థితులు భయంకరంగా ఉంటాయి. పేదరికాన్ని తగ్గించాలి. తల్లిదండ్రులు, కుటుంబంలో వయోజనులు జీవనోపాధి పొందితే పిల్లలు పనిచేయాల్సిన అవసరం ఉండదు. పని చేసే బాలకార్మికులను గుర్తించి విద్యనందించాలి. చట్టాలను ఉల్లంఘించే వ్యక్తుల మీద, సంస్థల మీదచర్యలు తీసుకోవాలి. వీళ్లకు ప్రత్యేకపాఠశాలలు తెరవాలి. సరైన పోషకాహారం అందేటట్లు చూడాలి. మానసిక వైద్యులచే కౌన్సిలింగ్ ఇప్పించాలి. కేవలం ప్రభుత్వాలు మాత్రమే ఈ పనిని చేయలేవు. స్వచ్ఛంద సంస్థలు సమాజంలో ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలి. ఈ అనాగరిక బాలకార్మిక వ్యవస్థను అంతం చేయాలి. •

# ఢిల్లీలో సామాజికం, గల్లీలో భూస్వామికం!

**బారి అశోక్ యాదవ్**

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ప్రచార హస్త్రాలుగా కాంగ్రెస్‌పార్టీ తీసుకున్న రాజ్యాంగ రక్షణ, సామాజిక న్యాయం, కులగణన అనేఅంశాలు ఆ పార్టీకి జీవగంజిపోశాయి. దశాబ్దాలుగా ఆదరణకు నోచుకోని వెనుకబడిన కులాల అభ్యున్నతే కాంగ్రెస్‌ని తిరిగి నిలుపగలదని, చారిత్రకంగా వెనుకబడిన కులాలను వారు విస్మరించిన విధానాన్ని సమీక్షించుకోవడంలో తప్పులేదు. వివిధ రాష్ట్రాల్లో అఖిలేష్ యాదవ్, సిద్ధా రామయ్య, స్టాలిన్ లాంటి నాయకుల సహకారాలతోనే వారు ఈ రోజు గౌరవించదగ్గ సీట్లు గెలిచారన్నది వాస్తవం. ఉత్తరప్రదేశ్‌లో మండల్ ఉద్యమ వారసుడు అఖిలేష్ యాదవ్ ధాటికి రాజకీయ ఉద్దండులు ఎవరు తాలలేకపోయారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌లో ఇటువంటి పరిస్థితులు పరిణమిస్తున్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం భిన్న వైఖరిని కనబరుస్తుంది. సామాజిక తెలంగాణ, ప్రజాపాలన పేరుతో ఏర్పడిన ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని కేవలం ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి పరిమితం చేసుకోని వారివారి కుటుంబాలలో సమాన వాటాలు పంచుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి. మెజారిటీ వర్గపు ప్రజల ప్రాతినిధ్యం లేని ప్రజాప్రభుత్వం నడపడం తెలంగాణ కాంగ్రెస్‌కే సాధ్యమవుతుంది. ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలుపు గుర్రాల పేరుతో అగ్రకులాలకే పట్టంకట్టిన పార్టీలు ఎంపి నామినేటెడ్ పదవుల్లో పూర్తిగా విస్మరించి బిసిలను కేవలం ఓట్లేసే యంత్రాలుగానే చూస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దూషించిన నాయకులను, అధికారులనే తిరిగి నియమించుకుంటూ ఆరునెలలోనే ప్రజామన్నలను కోల్పోయిందిప్రభుత్వం. ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా భారీ ప్రజాకర్షణ హామీలిచ్చిన కాంగ్రెస్ వాటి అమలులో సతమతమవుతుంది. ఉద్యమకారులకు ప్రభుత్వం లోభాగస్వామ్యం చేస్తామన్న ప్రభు త్వం వారిని గుర్తించడంలోనే విఫలమైంది. ప్రభుత్వ ఏర్పాటులో విద్యార్థి నిరుద్యోగుల పాత్ర ఎనలేనిది. ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే రెండులక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న నాయకులు ఇప్పటికీ కొత్తగా ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేకపోవడంవారిప్రభుత్వ ప్రతిష్టకు నిదర్శనం. విద్యావ్యవస్థను పునరుద్ధరిస్తామన్న ప్రభుత్వ నూతన విద్యాసంవత్సరం మొదలవుతున్నా ఇంత వరకు పాఠశాల, ఉన్నత విద్యను పట్టించుకున్న పాపానపోలేదు. రుతుపవనాల ఆగమనంతో గ్రామాలలో వ్యవసాయ పనులుమొదలు పెట్టి సన్న, చిన్నకారు రైతులు పెట్టుబడి సాయానికి ఎదురు చూస్తున్నారు. రైతుభరోసా పేరున యేటా ఎకరానికి 15వేలు ఇస్తామన్న కాంగ్రెస్ గెలిచాకవస్తున్న రెండో కారుపంటకుకూడా హామీలను అమలుచేసే ఆలోచనచేయట్లేదు. రాష్ట్రంలో 60శాతానికి పైగా ఓట్లు కలిగిన వెనుకబడిన కులాలను ఆకర్షించ డానికికర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధారామయ్య సమక్షంలో కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ని ప్రకటించారు. ఇన్ని రోజులు రాజకీయ అధికార విస్మరణకు గురైన బిసికులాలకు సామాజిక తెలంగాణ నిర్మాణంపేరుతో అధికారంలో భాగస్వాములను చేస్తామన్న హామీలతో ఆశలుచిగురించి కొత్తప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారుప్రజలు. కోరుకోని తెచ్చుకున్న నూతన ప్రభుత్వంలో ఆశించిన హామీలేని ఇంకా ఆచరణకు నోచుకోలేదు. ఎన్నికలముందు కులగణన చేస్తామన్న నాయకులు అధికారమొచ్చాక సాధ్యాసాధ్యా లను పరిశీలించకుండానే కేవలం బిసికులగణన చేస్తామని అసెంబ్లీలో తీర్మానంచేయడం ఆశ్చర్యకరం. అత్యంత వెనుకబడిన కులాలకు మంత్రిత్వశాఖను ఏర్పాటు చేస్తామని బిసికార్పొరేషన్ నుండిపదిలక్షల రుణసౌకర్యం కల్పిస్తామన్న ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. స్థానిక సంస్థలతోపాటు ప్రభుత్వసివిల్ కన్‌స్ట్రక్షన్‌లలో మేయింటెనెన్స్ కాంట్రాక్టులలో 42శాతంరిజర్వేషన్లు అమలుచేస్తామన్న ప్రభుత్వం వీటినిఅమలు చేయకుండానే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించి చేతులుదులుపుకునే ప్రయత్నంచేస్తుంది. ఇకనైనా బిసిలు జాగురుకతతో ఉండివారి వాటాకోసం పోరు చేయాలి. •




# ప్రజావాక్కు



## చెరువు భూముల రీసర్వే జరగాలి!

రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో గతఐదు సంవత్సరాలుగా చెరువులు, కుంటలు ప్రభుత్వ పెద్దలసహకారంతో ఆక్రమణలకు గురైనా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. కొన్ని చోట్ల వారి సహకారంతో కూడా ఆక్రమణలు చోటు చేసుకున్నాయి. మరికొన్ని చోట్ల ఇళ్లస్థలాలకు కూడా కేటాయింపులు జరిగినట్లు వార్తలు వచ్చాయి. చెరువులు ఆక్రమణలకు గురైతే పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమే కాకుండా నీటివనరులు లేకుండాపోయే ప్రమాదం ఉంది. భూగర్భజలాలు అడుగంటి తీవ్ర నీటికొరత ఎదుర్కోవలసిన దుస్థితి దాపురిస్తుంది. కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామంలో చెరువు భూముల సమగ్ర సర్వేచేయించి ఆక్రమణలను తొలగించాలి. అంతే కాకుండా చెరువులకు వర్షపు నీరు పారే వాగులు, వంకలను కూడా ఆక్రమణల నుంచి కాపాడాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలి

గత ప్రభుత్వం ద్వారా 6100 బోధనా స్థానాల కోసం జారీ చేసిన డిఎస్సీ నోటిఫికేషన్ 2024లో చాలాలోపాలు ఉన్నాయి. తక్కువ పోస్టులతో టీచర్స్ నోటిఫికేషన్ విడుదల చేయడమే కాకుండానూతనంగా ఎంపికైన ఉపాధ్యా యులు రెండు సంవత్సరాల బోధన, శిక్షణా కాలంలో కేవలం నామ మాత్రపు భృతిని మాత్రమే పొందవలసిన గత ప్రభుత్వ ఉత్తర్వుల వలన అనేక మంది నిరుద్యోగుల ఆశ యాలకు అన్యాయం చేయడం జరిగింది. అనేక ఉపాధ్యాయుల ఉద్యమాలు, పోరాటాల ద్వారా సాధించుకున్నహక్కు ఈ అప్రెంటీస్ విధానాన్ని రద్దుచేయడం. ప్రస్తుతం ఏర్పాటు కాబోతున్న ప్రభుత్వం ఈషరతులను పునఃసమీక్షించి, అప్రెంటిస్ నిబంధనలను రద్దు చేయాలి.

-బడగల సురేష్, శ్రీకాకుళంజిల్లా

## ఉగ్రదాడి పిరికిపంద చర్య

జమ్మూకాశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో యాత్రికుల బస్సు పై జరిగిన ఉగ్రదాడిఘటన పిరికి పందచర్య. బస్సు ప్రమాద వార్త ప్రతీ ఒక్కరిని తీవ్రంగాకలచివేసింది. ఈ క్రూరమైన చర్య మానవత్వానికి వ్యతిరేకంగా చేసిననేరం. ఉగ్రవాదులను పూర్తిగా మట్టుబెట్టాలి. ప్రతీ ఒక్కరూ ఈ ఘటనను ఖండించాలి. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో తొలగించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ప్రైవేట్ పెత్తనం

పాఠశాలలు తలుపులు తెరిచాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ని సౌకర్యాలు మెరుగుపరిచినా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకే పంపిస్తున్నారు. దీనికి అనేక కారణాలు ఉనప్పటికీ ప్రధాన కారణం ప్రభుత్వ పాఠశాలలో టీచింగ్ ఉంటుంది, ప్రైవేట్ పాఠశాలలో కోచింగ్ ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు లీజర్ ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వాలు మారినప్పుడు ప్రభుత్వ విధానాలు, అత్యంత విధేయత కలిగిన ఉన్నతస్థాయి అధికారుల అత్యాశ, ఉత్తీర్ణత చూపించాలనే నిబంధన, ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థిని విద్యార్థులను రానివ్వకుండా చేస్తున్నాయి. విద్యార్థిని విద్యార్థులకు ఎక్కువ వర్క్ ఉండేలా ఉపాధ్యాయులకు తక్కువ వరకు ఉండేలాంటి విధానాలు అవసరం. అప్రెంటీస్ విధానం వల్ల డిఎస్సీ 1996 సీనియర్ టీచర్లకు చాలాఅన్యాయం జరిగింది. దాదాపుగా 95 డిఎస్సీ వాళ్లకు మినహా ఎవరికీ పెద్దగా ప్రయోజనం కలగలేదు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## అగ్నిమాపక కేంద్రాల కొరత

ప్రాణం పోయాల్సిన ఆస్పత్రులు, వినోదాన్ని అందించాల్సిన ప్లేజోన్లు చిన్నారుల ప్రాణాలను బలిగొనడం అత్యంత విషాదకరం. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో తొమ్మిది మంది చిన్నారులతో సహా 28 మంది బూడిద కుప్పగా మారడం, డిఎన్ఎ ఆధారంగా వారిని గుర్తించాల్సిన దుస్థితి రావడం బాధాకరం. అదే రోజు ఢిల్లీలోని వివేక్ విహార్‌లోని బాలల ఆస్పత్రిలో ఏడుగురు నవజాత శిశువులు సజీవ దహనమయ్యారు. 2018 నాటి ఫిక్కి అధ్యయనం ప్రకారం మనదేశంలోని పట్టణప్రాంతాల్లో అవసరమైన అగ్నిమాపక కేంద్రాలకంటే 40 శాతం కంటే తక్కువగా ఉన్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రారంభించాలి

చాలా పార్టీలు ఎన్నికలలో అధికారమే లక్ష్యంగా హామీలు ఇస్తుంటాయి. పైసలు అన్ని పప్పు బెల్లాలుగా పంచుతామని హామీలు గుప్పిస్తాయి. అది తమిళనాడులో మొదలు ఆంధ్రా, తెలంగాణ వరకు విస్తరించిన విషయమే. అయితే అలా కాకుండా కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, కెసిఆర్ కిట్ లాంటి పథకాలు అమ్మఒడి లాంటి పథకాలు నిరంతరాయంగా చిరంతరాయంగా ఉండి తీర్చాల్సిన పథకాలు. ఉదాహరణకు కల్యాణలక్ష్మీ పథకం వల్ల పేదింటి ఆడబిడ్డ తండ్రికి వేన్నీళ్లలో చన్నీళ్లుగా ఉంటుంది.

-భారత అవినాష్, జనగామ


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రభుత్వ ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలే కీలకం



డాక్టర్ తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో ఏ పార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీరాలేదు. గత రెండులోక్‌సభ ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ స్వయంగాప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని సాధించినా ఈ లోక్‌సభ ఎన్నికలలో 240 లోక్‌సభ స్థానాలలో గెలిచి మెజార్టీకి 32 స్థానాల దూరంలో నిలబడిపోయింది. కాబట్టి ఒక దశాబ్దం తర్వాత మరొకసారి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు అయింది. 2014, 2019లో కేంద్రంలో ఏర్పాటు అయిన ఎన్డీయే ప్రభుత్వానికి ప్రస్తుతం ఏర్పాటు అవుతున్న ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వానికి స్పష్టమైన తేడా కనిపిస్తుంది. బిజెపికి ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీ లేకపోవడం వలన ఎన్డీయే మిత్రపక్షాల సహకారంతో మాత్రమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. కాబట్టి గత రెండు ఎన్డీయే ప్రభుత్వాలకి భిన్నంగా ఈ ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వం కనిపిస్తుంది. ఈ లోక్‌సభ ఎన్నికలకు ముందు జాతీయ స్థాయిలో 28 పార్టీలతో ఏర్పాటైన ఇండియా కూటమి కూడా అనూహ్య విజయాలను సాధించి బలమైన పక్షంగా ఎదగడంతో భవిష్యత్తులో దేశ రాజకీయాలలో కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. జాతీయ రాజకీయాలలో రెండు బలమైన కూటములు రాజకీయాలను రక్తి కట్టించబోతున్నాయి. భారతీయ జనతాపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మరొక 32 లోక్‌సభ స్థానాలు అవసరమవుతాయి. అయితే భారతీయ జనతాపార్టీతో ఉన్నఎన్డీయే భాగస్వామ్యపక్షాలు 52లోక్‌సభ స్థానాలలో విజయం సాధించాయి. కాబట్టి ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వామ్యపక్షాలు కీలకం కాబోతున్నాయి. మొత్తం ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు గెలిచిన 52 లోక్‌సభ స్థానాలలో తెలుగుదేశం పార్టీ గెలిచిన 16 లోక్‌సభ స్థానాలు, జెడియు గెలిచిన 12 లోక్‌సభ స్థానాలు, శివసేన గెలిచిన 7లోక్‌సభ స్థానాలు, లోక్‌జనశక్తి పార్టీ గెలిచిన 5 లోక్‌సభ స్థానాలు కీలకపాత్ర పోషించబోతున్నాయి. ఈ నాలుగు పార్టీలు గెలిచిన 40లోక్‌సభ స్థానాలే ప్రభుత్వ ఏర్పాటులో కీలక భాగస్వామ్యం. ఈ నాలుగు పార్టీల మద్దతు లేకుండా బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశాలు దాదాపులేవు. ఎన్డీయే గెలిచిన 292 లోక్‌సభ స్థానాల నుండి ఈనాలుగు పార్టీల మద్దతును మినహాయిస్తే ఎన్డీయే బలం 252 లోక్‌సభ స్థానాలకే పరిమితం అవుతుంది. కాబట్టి కేంద్రంలో బిజెపి తన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే చంద్రబాబు నాయుడు, నితీష్‌కుమార్ ఏక్‌నాథ్ షిండే చిరాగ్ పాశ్వాన్‌ల మద్దతు కీలకంగా మారింది. 38పార్టీల ఎన్డీయే కూటమిలో బిజెపి తరువాత చెప్పుకోదగిన లోక్‌సభ స్థానాలు గెలిచింది కూడా ఈ నాలుగు పార్టీలే. ఈ నాలుగు పార్టీలు తమ 40 లోక్‌సభ స్థానాల బలంతో ఇండియా కూటమికి మద్దతు



ఇచ్చినా ఇండియా కూటమి కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. కాబట్టి కొత్త ప్రభుత్వ ఏర్పాటులో ఈ నాలుగు పార్టీలే కీలకం. అలాగే ఈ నాలుగుపార్టీల అధినేతలు దేశ రాజకీయాలలో భవిష్యత్తులో చక్రం తిప్పబోతున్నారు. కాబట్టే కేంద్రమంత్రివర్గ ఏర్పాటులో ఈ నాలుగు పార్టీలకు అవకాశం కల్పించి ఆరుమంత్రి పదవులు కేటాయించారు. దేశంలో ఉన్న ఆరు జాతీయ పార్టీలు 346 లోక్‌సభ స్థానాలలో గెలుపొందితే ప్రాంతీయ పార్టీలు 196 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించి ఈ లోక్‌సభ ఎన్నికలలో తమ బలాన్ని పెంచుకున్నాయి. ఎన్డీయే కూటమిలోని ప్రాంతీయ పార్టీలు 52లోక్‌సభ స్థానాలలో విజయంసాధిస్తే ఇండియా కూటమిలో కూడా ప్రాంతీయ పార్టీలదే హవా. ఇండియా కూటమిలోని ప్రాంతీయ పార్టీలు దరిదాపు 128 లోక్‌సభ స్థానాలలో జయకేతనం ఎగరవేసినాయి. ఏ కూటమిలో లేని మరొక ఏడు పార్టీలు 10 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించినాయి. సమాజ్‌వాది లాంటి ప్రాంతీయ పార్టీ 37 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించి బిజెపి, కాంగ్రెస్‌పార్టీల తరువాత లోక్‌సభలో మూడవ అతిపెద్ద పార్టీగా అవతరించింది. అలాగే తృణమూల్ కాంగ్రెస్, ద్రవిడ మున్నేట్ర కజగం కూడా లోక్‌సభలో తమ ప్రాతినిధ్యాన్ని పెంచుకొని సత్తాచాటాయి. ప్రాంతీయ పార్టీల సహకారం లేకుండా ఏ కూటమి కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసే స్థితిలో లేకపోవడం ప్రాంతీయ పార్టీలబలాన్ని చాటిచెబుతుంది. మోడీ ప్రధానిగా మూడోసారి ఏర్పడుతున్న ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వ సుస్థిరతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ మనుగడ చంద్రబాబు నాయుడు, నితీష్‌కుమార్, ఏక్‌నాథ్ షిండే, చిరాగ్ పాశ్వాన్‌లపై ఆధారపడిఉంది. మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం నిలబడే అవకాశం మళ్లీ గెలిచే అవకాశాలు కనిపించడంలేదు. పల్టీరామ్‌గా పేరుగాంచిన నితీష్‌కుమార్ ఎంతకాలం మోడీప్రభుత్వానికి మద్దతిస్తారో అనే విషయంలో స్పష్టత లేదు. గతంలో మోడీ ప్రభుత్వం రామ్‌విలాస్ పాశ్వాన్ మరణించిన తర్వాత అతని సోదరుడు పశుపతి పాశ్వాన్‌నీ కేంద్రమంత్రివర్గంలోకి తీసుకొని చిరాగ్ పాశ్వాన్‌నీ ఘోరంగా అవమానించింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేకహోదా లాంటి కీలక హామీ విభజన చట్టంలో ఉన్నహామీలు నెరవేర్చకపోతే చంద్రబాబు నాయుడు మద్దతు కొనసాగడంపైకూడా అనుమానాలు ఉన్న నేపథ్యంలో గతంలో చంద్రబాబు నాయుడు, నితీష్‌కుమార్ కాంగ్రెస్‌తోకూడా కలిసిపనిచేసిన నేపథ్యంలో ఎన్డీయే ప్రభుత్వమనుగడ ప్రశ్నార్థకమయ్యే అవకాశాలు కూడా లేకపోలేదు. కేంద్రమంత్రివర్గ ఏర్పాటు తరువాత ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి ఒక్క మంత్రి పదవి, అది సహాయ మంత్రి పదవి కేటాయించడంతో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత ప్రఫుల్లపటేల్ అసంతృప్తి వ్యక్తం చేశారు. భాగస్వామ్య పార్టీలకు సముచితమైన స్థానం కల్పించడం కోరుతున్న మంత్రిత్వశాఖలు కేటాయించడం కూడా మోడీకి అంతసులభం కాదు. రాబోయే ఐదుసంవత్సరాలలో భాగస్వామ్య పార్టీలను సంతృప్తిపరచడం వారి డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించడం వారిలో అసంతృప్తి వ్యక్తం కాకుండా చూసుకోవడం ప్రతిపక్షాల నుండి ఎదురయ్యే రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడం మోడీకి కత్తి మీద సాము లాంటిదే. రాజకీయాలు ఎలా ఉన్నా లోక్‌సభలోని రెండు బలమైన పక్షాలు దేశం కోసం దేశ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తాయని ఆశిద్దాం. •

# ఒడిశా తొలి బిజెపి సిఎంగా మోహన్‌చరణ్ మాఝీ

## డిప్యూటీ సిఎంలుగా కనకవర్ధన్ సింగ్‌దేవ్, ప్రవతి ఫరీదా



**భువనేశ్వర్, జూన్ 11:** ఒడిశాలో మొట్టమొదటిసారి ఏర్పడుతున్న బిజెపి ప్రభుత్వానికి కొత్త సీఎం అభ్యర్థిని ఎంపికచేసారు. మంగళవారం జరిగిన పార్టీ శాసనసభా పక్ష సమావేశంలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గిరిజన నాయకుడు మోహన్‌చరణ్‌మాజీని బిజెపిశాసనసభా పక్ష నాయకునిగా ఎంపికచేసారు. కియోంఝర్ నియోజకవర్గం నుంచి మాఝీ నాలుగుసార్లు ఎన్నికయ్యారు. 52 ఏళ్ల వయసున్న మాఝీ ఒడిశా బిజెపికి తొలిసిఎం కావడంతోపాటు పిన్నవయసులోనే సీఎం పదవిని అధిష్టించిన నేతగా రికార్డుసాధించారు. ఆయనతోపాటే కనక్‌వర్ధన్ సింగ్ దేవ్, ప్రవతి ఫరీదాలు డిప్యూటి ముఖ్యమంత్రులుగా ఎంపికయ్యారు. కొత్తసీఎం, డిప్యూటి సీఎంలు బుధవారం సాయంత్రం ప్రమాణస్వీకారంచేస్తారని బిజెపి ఒడిశా ఇన్‌ఛార్జి విజయ్‌పాల్‌సింగ్ తోమర్ చెప్పారు. ముఖ్యమంత్రి ఎంపికకోసం నియమించిన సీనియర్ కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్; భూపేందర్ యాదవ్‌లు ఉదయంనుంచి కూడా భువనేశ్వర్‌లో కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలతో అభిప్రాయాలు స్వీకరించారు. బుధవారం ఉదయం కూడా ఎమ్మెల్యేలతో సమావేశం అనంతరం గవర్నర్‌ను కలిసి లేఖ ఇస్తారు. సాయంత్రం మాఝీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేస్తారని తోమర్ చెప్పారు. కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేసిన అశ్విని వైష్ణవ్, ధర్మేంద్రప్రధాన్, జువల్ ఓరమ్‌లు కూడా సమావేశానికి వచ్చారు. 147 మంది సభ్యులున్న ఒడిశా అసెంబ్లీలో బిజెపి 78 స్థానాలు గెలుచుకుంది. అయితే ఇప్పటివరకూ పార్టీపరంగా సీఎం అభ్యర్థిని నిర్ణయించడంలో జాప్యం జరిగింది. మోడీ.3.0 ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగా ధర్మేంద్రప్రధాన్ ప్రమాణం చేయడంతో ఒడిశా సీఎం అవకాశాలు లేకుండాపోయాయి. ఆ తర్వాత బ్రజరాజ్‌నగర్ ఎమ్మెల్యే సురేష్ పూజారిపైనా చర్చలు నడిచాయి. ఒకదశలో కాగ్ చీఫ్ గిరిష్ చంద్రముర్మును కూడా ఒడిశా సీఎంగా ఎంపికచేస్తారన్న వార్తలు కూడా నడిచాయి. అయితే ఆయన పేరు ఎక్కడా కేంద్ర పరిశీలకుల వద్దకానీ సమావేశంలో కానీ ప్రస్తావనకు రాలేదు. బిజెపి లెజిస్లేచర్ పార్టీలోనే అభ్యర్థి నిర్ణయం జరుగుతుందని చెప్పిన తోమర్ మంగళవారం సీఎం, డిప్యూటిసీఎంల పేర్లను వెల్లడించడంతో ఒడిశా సీఎం ఎవరన్న సస్పెన్స్‌కు తెరపడింది. ఎమ్మెల్యేల బృందం జగన్నాథ మందిరానికి వెళ్లి ప్రమాణస్వీకారానికి దేదేవుడిని ఆహ్వానించారు. అన్ని శుభకార్యాలకు ఒడిశాలో జగన్నాథుడిని ఆహ్వానించడం సాంప్రదాయం. అందువల్లనే పార్టీ ఆయన ఆశీస్సులు కూడా తీసుకుంటుందని పరీదా చెప్పారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ ఒడిశా పిసిసి చీఫ్‌ను ఇతర రాజకీయ పార్టీలను కూడా ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌ను కూడా ప్రమాణస్వీకారానికి రావాలని ఆహ్వానించారు. ఐదుగురు సభ్యులున్న బిజెపి ఒడిశా యూనిట్ అధ్యక్షుడు మన్మోహన్ సమాల్ ఆధ్వర్యంలో నవీన్ నివాసానికి వెళ్లారు. సాయంత్రం ఐదు గంటలకు జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. సీనియర్ నాయకులు సురేష్ పూజారి, బసంత పాండా, సమీర్ మొహాభంతి, నిత్యానంద గోండ్ వంటివారు సమాల్ వెంట వెళ్లారు.

# 18న వారణాసికి ప్రధాని మోడీ

## రైతులతో సమావేశం!



**లక్నో, జూన్ 11:** ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఈ నెల 18న తొలిసారిగా తన నియోజకవర్గం వారణాసికి వెళ్లనున్నారు. అక్కడ ఆయన 'కిసాన్ సమ్మేళన్'లో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మోడీ వారణాసి వెళ్లడం ఇదే తొలిసారి. వారణాసిలోని రోహానియా లేదా సేవాపురి అసెంబ్లీ నియోజకవర్గంలో రైతుల సదస్సు నిర్వహించే అవకాశం ఉన్నట్లు స్థానిక బీజేపీ నేతలు తెలిపారు. వేదిక ఏర్పాటుకు స్థలం ఎంపిక జరుగుతోందని పేర్కొన్నారు. ప్రధాని మోడీ వారణాసి పర్యటనకు సంబంధించి ఏర్పాట్ల కోసం గులాబ్ బాగ్‌లోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధికారుల సమావేశం జరిగిందని కాశీ ప్రాంతానికి బీజేపీ అధ్య క్షుడిగా వ్యవహరిస్తున్న దిలీప్ పటేల్ తెలిపారు. అందుకు సన్నాహాలు ప్రారంభించామన్నారు. వారణాసిలో ప్రధానికి ఘన స్వాగతం పలికేందుకు సిద్ధం కావాలని బీజేపీ కార్యకర్తలను కోరామన్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోడీ వరుసగా మూడోసారి వారణాసి స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆయనకే ప్రత్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ నేత అజయ్‌రాయ్‌ను 1.5లక్షల ఓట్ల తేడాదో ఓడించారు. ఎన్నికల్లో ఏన్డీయే కూటమి గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జూన్ 9న మోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు.

# విమానం అదృశ్యం కథ విషాదాంతం

## మలావీ ఉపాధ్యక్షుడు సౌలస్ షిలియా సహా 10 మంది దుర్మరణం



**బ్లాంటైర్, జూన్ 11:** ఆఫ్రికా దేశమైన మలావీలో విమానం అదృశ్యమైన ఘటన విషాదాంతమైంది. అది పర్వత ప్రాంతాల్లో కూలిపోయిందని, ఈ ఘటనలో ఉపాధ్యక్షుడు సౌలస్ షిలియా సహా 10 మంది దుర్మరణం చెందినట్లు ఆ దేశాధ్యక్షుడు లాజరస్ చక్వేరా వెల్లడించారు. గల్లంతైన విమానం శకలాలను గుర్తించామని.. అందులో ఎవరూ ప్రాణాలతో లేరని తెలిపారు. మలావీ ఉపాధ్యక్షుడు, మరో తొమ్మిది మందిని తీసుకెళ్తున్న సైనిక విమానం జూన్ 10న అదృశ్యమైంది. రాజధాని లిలోంగ్వే నుంచి బయలుదేరిన ఆ విమానం 370 కిలోమీటర్ల దూరంలోని జుజు అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగాల్సి ఉంది. ప్రయాణ సమయం 45 నిమిషాలు. అయితే, ప్రతికూల వాతావరణం కారణంగా అక్కడ దిగవద్దని తిరిగి లిలోంగ్వేకు వెళ్లిపోవాలని ఎటిసి సూచించింది. ఈ క్రమంలోనే రాడార్‌తో విమానం సంబంధాలు తెగిపోయాయి. గల్లంతైన విమానం కోసం మలావీ సైన్యం భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ వందల మంది సైనికులు, పోలీసులు, అటవీ అధికారులతో ముమ్మరంగా గాలించింది. పొరుగు దేశాల హెలికాప్టర్లు, డ్రోన్లను రంగంలోకి దించింది. అంగోలా దేశ అంతరిక్ష కేంద్రం సహాయాన్ని కోరింది. అమెరికా, బ్రిటన్, నార్వే, ఇజ్రాయెల్ కూడా సహాయం అందించేందుకు ముందుకు వచ్చాయని మలావీ ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలోనే కూలిపోయిన విమాన శకలాలను గుర్తించినట్లు తెలిపింది.

# ఒడిశా పిసిసిచీఫ్ భక్తచరణ్‌దాస్ రాజీనామా



**భువనేశ్వర్, జూన్ 11:** ఒడిశా ఎన్నికల్లో పార్టీ పరాజయంపై కాంగ్రెస్ నేత కేంద్రమాజీ మంత్రి భక్తచరణ్‌దాస్ ఒడిశా పిసిసి పదవికి రాజీనామా చేసారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీఘోర పరాజయానికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేస్తున్నట్లుప్రకటించారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కూడా పార్టీ పనితీరు అధ్వాన్నంగా ఉన్న సంగతి తెలిసిందే. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేకు రాసిన లేఖలో భక్తచరణ్‌దాస్ మాట్లాడుతూ తాను ఒడిశా పిసిసి కమిటీకి చీఫ్‌గా ఈ ఏడాది మార్చి 22వ తేదీ నియమితులయ్యానని, తనపై ఎంతో నమ్మకంతో తనకు పిసిసి పదవి ఇచ్చినందుకు సదా కృత జ్ఞతలు తెలుపుకుంటున్నానని, తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు తనశాయశక్తులా అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో పనిచేసానని దురదృష్టం కొద్దీ పార్టీ అఈంచనాలకు తగినట్లుగా ఫలితాలు రాలేదన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడుగా మీనుంచి, మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, ఇతర ఎఐసిసి నాయకులనుంచి అనితరసాధ్యమైన మద్దతు లభించిందని అయినప్పటికీ ఒడిశా ప్రజల తీర్పును శిరసావహించాల్సి వచ్చిందని, తన రాజీనామాను ఆమోదించాల్సిందిగా కోరుతూ దాస్ ఎఐసిసి నేత ఖర్గేకు లేఖరాసారు.

# ముంబయి విమానాశ్రయంలో 33 కేజీల బంగారం పట్టివేత



**ముంబయి, జూన్ 11 :** అంతర్జాతీయ విమానాశ్రయంలో జరిపిన తనిఖీల్లో భారీగా బంగారం పట్టుబడింది. ముంబయి విమానాశ్రయంలో రూ.19కోట్ల విలువైన 33 కేజీల బంగారు కడ్డీలను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ముంబయి విమానాశ్రయానికి చేరుకున్న నైరోబీకి చెందిన ఇద్దరు మహిళలు బంగారాన్ని లోదుస్తుల్లో దాచి అక్రమంగా తరలిస్తుండటాన్ని అధికారులు గుర్తించారు. విమాన ప్రయాణికుల నుంచి ఇంత పెద్ద మొత్తంలో బంగారం స్వాధీనం చేసుకోవడం ఈ ఏడాది ఇదే మొదటిసారి అని తెలిపారు. విమానం దిగిన తర్వాత గ్రీన్ ఛానల్ నుంచి బయటకు వెళ్తున్న మహిళా ప్రయాణికురాలు అంజల్ అబ్ది కాలా (26)ను అధికారులు అనుమతి లేని వస్తువుల గురించి ప్రశ్నించగా ఆమె దురుసుగా ప్రవర్తించారు. దాంతో అనుమానం వచ్చిన మహిళా అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళ లోదుస్తుల్లో 8 బంగారు కడ్డీల ముక్కలు, హ్యాండ్‌బాగ్‌లో టేప్‌తో చుట్టిన 20 బంగారు కడ్డీల ముక్కలను గుర్తించారు. స్వాధీనం చేసుకున్న బంగారం విలువ మొత్తం రూ.19 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. అదే విమానంలో వచ్చిన మరో మహిళా ప్రయాణికురాలు సైదా హుస్సేన్ (24) వద్ద టేప్‌తో చుట్టిన దాచిన 61 బంగారు కడ్డీలను గుర్తించామని అధికారులు పేర్కొన్నారు. ఆమె వద్ద మొత్తం 21.4 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఇద్దరు మహిళలపై కస్టమ్స్ అధికారులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. ప్రాథమిక విచారణలో వారు బంగారం తమది కాదని తెలిపినట్లు అధికారులు పేర్కొన్నారు. అంజల్ తరఫు న్యాయవాది ప్రభాకర్ త్రిపాఠి మాట్లాడుతూ అంజల్ ఎనిమిది నెలల గర్భిణి అని ఈ కేసు అన్యాయంగా ఆమెపై నేరం మోపారని అన్నారు. సైదా అనే మహిళ తన సామాను తీసుకెళ్లమని అంజల్‌ను అభ్యర్థించడంలో ఆమెకు సహాయం చేయబోయి ఈ కేసులో ఇరుక్కున్నారని పేర్కొన్నారు. ఓ గర్భిణి 20 కేజీల బంగారాన్ని శరీరం పైన ఎలా మోయగలదని ప్రశ్నించారు.

# తీరు మారని మొయిజ్జు, ఇటు భారత్‌లో పర్యటన.. అటు ఒప్పందాలపై దర్యాప్తు



**న్యూఢిల్లీ, జూన్ 11:** మహమ్మద్ ముయిజ్జు మాల్దీవులకు అధ్యక్షుడిగా ఎన్నికైన దగ్గరి నుంచి మన దేశంతో దౌత్యపరమైన సంబంధాల్లో ఒడిదొడుకులు నెలకొన్నాయి. ఈక్రమంలోనే కేంద్రంలో కొత్త సర్కార్ ప్రమాణస్వీకర కార్యక్రమంలో కోసం ఢిల్లీ వచ్చిన ఆయన మన నేతలతో కరచాలనాలు చేశారు. అభినందన సందేశాలు పంపారు. ఇక్కడ ఆయన పర్యటిస్తోన్న సమయంలో.. మాల్దీవుల పార్లమెంట్ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. తమ గత ప్రభుత్వం భారత్ చేసుకున్న ఒప్పందాలను సమీక్షించే ఉద్దేశంతో తీసుకు వచ్చారు. ఇది రెండు దేశాల సంబంధాలను మరింత దిగజార్చుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. హైడ్రోగ్రాఫిక్ సర్వే, ఉతురు థిలా ఫాల్హు డాక్‌యార్డ్ ప్రాజెక్ట్ నిర్మాణం, మానవతాసాయం, సహాయక చర్యల నిమిత్తం మాల్దీవుల సైన్యానికి ఇచ్చిన డార్నియర్ విమానం వంటి వాటి కోసం ఇరుదేశాల మధ్య గత ప్రభుత్వంలో కుదిరిన ఒప్పందాలను ఇప్పుడు పార్లమెంటరీ కమిటీ పరిశీలించనుంది. ఈ ఒప్పందాలు మాల్దీవుల సార్వభౌమత్వానికి ముప్పు కలిగిస్తాయని ఆరోపించడం గమనార్హం. మరోసారి విదేశాంగ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎస్.జైశంకర్‌ను దీనిపై పాత్రికేయులు ప్రశ్నించారు. ముయిజ్జుతో నేను సమావేశమయ్యాను. ఆయన ప్రధాని మోడీతో కూడా భేటీ అయ్యారు. విదేశాంగ విధానంలో చర్చల ద్వారా ఈ అంశాలపై ముందుకు వెళ్లాలనుకుంటున్నాను అని చెప్పారు. చైనా అనుకూలుడిగా పేరున్న ముయిజ్జు అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుంచి భారత్‌తో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తోన్న విషయం తెలిసిందే. ఇదివరకటి అధ్యక్షుల్లా భారత్‌లో కాకుండా తన తొలి పర్యటన తుర్కియే, ఆ తర్వాత చైనాలో జరిపారు. ఇంకో పక్క భారత్ బలగాలు మాల్దీవులను విడిచి వెళ్లిపోవాలని షరతు విధించారు. దేశంలో చేపడుతున్న పరిశ్రమలు, నిర్మాణ ప్రాజెక్టుల కోసం చైనా వైపు మొగ్గు చూపుతున్నారు. వీటన్నింటి మధ్య భారత్‌తో సన్నిహిత సంబంధాలను మరింత పటిష్టం చేసుకునే దిశగా ప్రధాని మోడీతో కలిసి పనిచేసేందుకు ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశలో సాగుతున్నాయనే సందేశం తన పర్యటన ద్వారా నిరూపితం అవుతుందని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు చూస్తుంటే ఆయన రెండు నాల్కల ధోరణి తేటతెల్లం అవుతోంది.

# 18న జమ్మూ నుంచి వైష్ణోదేవి ఆలయానికి హెలికాప్టర్ సర్వీసులు



**జమ్మూ, జూన్ 11:** జమ్మూ నుంచి త్రికూట పర్వతాల్లోని మాతా వైష్ణోదేవి క్షేత్రానికి ఈ నెల 18 నుంచి నేరుగా హెలికాప్టర్ సేవలను ప్రారంభించనున్నట్లు ఎస్ఎంవిడిబి ప్రకటించింది. భక్తులకు ఉత్తమ సేవలు అందించాలన్న ఉద్దేశంతో డైరెక్టుగా జమ్మూ నుంచి భవన్ వరకు హెలికాప్టర్ సర్వీసులను మొదలుపెట్టినట్లు వైష్ణోదేవి ఆలయ బోర్డు సిఇఒ అన్షుల్ గార్గ్ తెలిపారు. హెలికాప్టర్ సర్వీసు ప్యాకేజీ బుక్ చేసుకున్నవాళ్లకు బ్యాటరీ కార్ సేవ, ప్రత్యేక దర్శనం, ప్రసాదం, రోప్‌వే సేవలు కూడా కల్పించనున్నారు. వైష్ణోదేవి బోర్డు వెబ్‌సైట్ ద్వారా హెలికాప్టర్ ప్యాకేజీని బుక్ చేసుకోవచ్చు. ఆలయం వద్ద ఉన్న పంచీ హెలిప్యాడ్‌లో ల్యాండ్ అయిన తర్వాత భక్తులను నేరుగా భవన్ కు తీసుకెళ్తారు. దర్శనం తర్వాత భైరన్ ఆలయానికి వెళ్లేందుకు కేబుల్ కార్ టికెట్‌ను కూడా కల్పిస్తారు. ప్రస్తుతం కాట్రా, సంజిచాట్ నుంచి మాత్రమే వైష్ణోదేవి ఆలయానికి హెలికాప్టర్ సేవలు అందుబాటులో ఉన్నాయి. రయిసి జిల్లాలో ఉన్న వైష్ణోదేవి ఆలయానికి ప్రతియేడాది కోటి మంది భక్తుల వరకు వస్తుంటారు.

# ఎంపిగా ఉంటా.. ఎమ్మెల్యే సీటు వదిలేస్తా

## సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్



**న్యూఢిల్లీ, జూన్ 11:** సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఘన విజయం సాధించిన యూపిలోని కన్నౌజ్ లోక్‌సభ నియోజకవర్గం ఎంపిగా ఆయన కొనసాగనున్నారు. ఉత్తరప్రదేశ్ కర్హల్ అసెంబ్లీ సీటుకు రాజీనామా చేయనున్నారు. ఈ విషయాన్ని అఖిలేష్ యాదవ్ ప్రకటించారు. కాగా, కర్హాల్, మెయిన్‌పురి కార్యకర్తలను తాను కలుసుకున్నానని, రెండో చోట్ల ఎన్నికల్లో గెలిచినందున ఒక సీటును వదులుకోవాల్సి ఉంటుందని తెలియజేశానని అఖిలేష్ తెలిపారు. త్వరలోనే విధాన సభను వదులుకోనున్నట్లు చెప్పారు. మరోవైపు, సమాజ్‌వాది పార్టీ ప్రధాన ప్రతినిధి రాజేంద్రచౌదరి మీడియాతో మాట్లాడుతూ, అఖిలేష్ యాదవ్ లోక్‌సభలో పార్టీ నేతగా వ్యవహరించనున్నారని, ఇందుకు సంబంధించిన లాంఛనాలను ఢిల్లీలో పూర్తి చేయనున్నారని చెప్పారు. ఇందుకుగాను పార్లమెంటరీ పార్టీ నేత ఎంపిక జరగాల్సి ఉందని, అఖిలేష్ అధ్యతక్షతన కొత్తగా ఎన్నికైన ఎంపి లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇండియా కూటమి భాగస్వామిగా సమాజ్‌వాది పార్టీ ఇటీవల జరిగిన ఉత్తరప్రదేశ్ లోక్‌సభ ఎన్నికల్లో 37 స్థానాలను కైవసం చేసుకుంది.

# క్రిమినల్ చట్టాలు, భారతీయ న్యాయ సంహిత 2023 అమలుకు తొలి ప్రాధాన్యత: అమిత్ షా



**న్యూఢిల్లీ, జూన్ 11:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారథ్యంలో కేంద్ర హోం మంత్రిగా రెండోసారి అమిత్ షా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 2019 నుంచి ఆయన హోంమంత్రిగా ఉన్నారు. తిరిగి మోడీ 3.0 ప్రభుత్వంలోనూ అదే శాఖలో ఆయన కొనసాగుతున్నారు. కొత్తగా రూపొందించిన క్రిమిలన్ చట్టాలు, భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023, భారతీయ సాక్ష్య అధినియం 2023లను తక్షణం అమల్లోకి తీసుకురావడం ఆయన ప్రాధాన్యతా క్రమాల్లో ఒకటిగా ఉంది. అమిత్ షా 2019లో 370వ అధికరణ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం తీసుకురావడంలో మోడీ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించారు. ఈసారి పదవీకాలంలో భారతీయ శిక్షాస్మృతి, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ అండ్ ద ఇం డియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానే మరింత సమర్థవంతమైన చట్టలను అమల్లోకి తీసుకురావడంపై దృష్టి సారించనున్నారు. గత అయిదేళ్లలో ఈశాన్య ప్రాంతాల్లో వ్యూహాత్మక శాంతి ఒప్పందాల ద్వారా శాంతి పునరుద్ధరణ మావోయిస్టుల హింసాకాండకు ముకుతాడు వేయడానికి గట్టి కృషి చేశారు. బిజెపి సిద్ధాం తాల పట్ల అంకితభావం, పార్టీ ఎదుగుదలలో కీలక భూమి పోషించిన అమిత్ షా ప్రధాన మంత్రి మోడీ తర్వాత రెండవ కీలక వ్యక్తిగా ఎదిగారు.

# 'సరదా' కోసం విమానానికి బాంబు బెదిరింపు..13యేళ్ల బాలుడు అదుపులోకి

**న్యూఢిల్లీ, జూన్11 :** ఢిల్లీ నుంచి టొరంటో వెళ్లే 'ఎయిర్ కెనడా' విమానానికి బాంబు బెదిరింపు కేసులో 13 ఏళ్ల బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా.. పలు ఆశ్చర్యకర విషయాలు బయటపడ్డాయి. తనను పట్టుకుంటారా? లేదా? అని చెక్ చేసేందుకు సరదా కోసమే ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు తప్పుడు ఈ మెయిల్ పంపినట్లు చెప్పాడని పోలీసులు తెలిపారు.. 'గతంలో ముంబయి విమానాశ్రయంలో చోటు చేసుకున్న ఇలాంటి ఘటన గురించి బాలుడు తెలుసుకున్నాడు. ఈ క్రమంలోనే తప్పుడు బాంబు బెదిరింపు ఈ మెయిల్ పంపాలనే ఆలోచన వచ్చింది. ఇలా చేస్తే పోలీసులు పట్టుకుంటారా లేదా చూడాలనుకున్నాడు. బెదిరింపులకు కొన్ని గంటల ముందే తన ఫోన్‌లో ఈ మెయిల్ ఐడీ సృష్టించాడు. తనతల్లిఫోన్ వైఫై ఉపయోగించి మెయిల్ పంపడు. అనంతరం ఆ ఐడీని డిలీట్ చేశాడు' అని పోలీసులు వెల్లడించారు. భయంతో తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పలేదని మరుసటి రోజు బాంబు బెదిరింపు వార్తలు చూసి ఉత్సాహ పడ్డానని అతడు చెప్పినట్లు తెలిపారు. విమానంలో బాంబు ఉదంటూ ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు జూన్ 4న రాత్రి ఓ ఈమెయిల్ వచ్చింది. దీంతో విమానాశ్రయంలో హై అలర్ట్ ప్రకటించారు. ఫ్లైట్‌లో తనిఖీలు చేపట్టగా.. ఎలాంటి అనుమానస్పద వస్తువు కనిపించలేదు. 'ఎయిర్ కెనడా' ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్ మేరఠ్‌లో బాలుడిని పట్టుకున్నారు. అతడిని జువనైల్ జస్టిస్ బోర్డు ఎదుట ప్రవేశపెట్టామని తెలిపారు. రెండు ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

# విషవాయువు పీల్చి ముగ్గురు మృతి, మరికొందరి పరిస్థితి విషమం



**పాండిచేరి, జూన్ 11:** కలుషిత వాయువు పీల్చడంతో ఇద్దరు మహిళలు, 15 ఏళ్ల బాలిక మృతి చెందారు. వారి నివాసాల్లోని బాత్‌రూమ్‌లనుంచి వచ్చిన ఈ కలుషిత గ్యాస్ లీక్ అయి ఆ వాయువును పీల్చడం వల్లనే ఈ మరణాలు సంభవించినట్లు అధికారులు నిర్ధారించారు. పుదుచ్చేరిలోని రెడ్డియార్‌పళయంవదనద ఉన్న పుదునగర్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. మృతులు సెంతమరయి (72), ఆమె కుమార్తె కామాట్చి(55) పొరుగుననే ఉన్న 15 ఏళ్ల సెల్వరాణిలుగా అధికారులు గుర్తించారు. మరో ఇద్దరు భాగ్యలక్ష్మి, ఆమె కుమార్తె కామాట్చిలు కూడా ఈ గ్యాస్‌ను పీల్చడంవల్ల స్పృహ తప్పి పడిపోయారు. వారిని నగరంలోని ఇందిరాగాంధీ ప్రభుత్వ వైద్యకళాశాల పరిశోధనా సంస్థలో చేర్పించారు. మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. సెంతామార్రై టాయిలెట్‌కు వెళ్లగానే స్పృహ తప్పింది. ఆమె కుమార్తె ఈ వృద్ధురాలిని రక్షించేందుకు మరుగుదొడ్డిలోకి వెళితే ఆమె కూడా ఈ గ్యాస్ పీల్చడంతో స్పృహతప్పి పడిపెఓయింది. పొరుగుననే ఉన్న ఆరోగ్యదాస్ కుమార్తె సెల్వరాణి కూడా ఇదే పరిస్థితిలో స్పృహ తప్పినట్లు అధికారులు తెలిపారు. భాగ్యలక్ష్మి ఆసుపత్రిలోని ఐసియులో ఉంది. రాజేష్‌ఖన్నా అనే వ్యక్తికి ఇందిరా మెడికల్ కళాశాలలో చికిత్స జకరుగుతోంది. జిల్లా కలెక్టర్ ఎ కులోతుంగన్ ఆప్రాంతంలోని నివాసితులను ఖాళీచేయించారు. సుమారు 40 కుటుంబాలు పుదునగర్ నాలుగో వీధిలో నివసిస్తున్నాయి. నివాసితులు మాస్కులు ధరించాలని, ప్రజాపనులశాఖ సిబ్బంది వెంటనే భూగర్భడ్రైనేజిలో వారి మరమ్మతులు ప్రారంభించారు. పైపులైన్లలో ఏర్పడిన బ్లాక్‌లే ఈ దుర్వాసనకు కారణం అయినట్లుగా అధికారులు చెపుతున్నారు. వైద్యులు, నర్సులతో కూడిన బృందం ఇంటింటా పర్యటించి సర్వేలుచేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎన్ రంగసామి, ప్రజాపనులశాఖ మంత్రి లక్ష్మీనారాయణన్ సంఘటన ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిఇ తెలుసుకున్నారు. నివాసితులు వారి మరుగుదొడ్లను నేరుగా డ్రైనేజి లైన్లకు కలిపారని, మధ్యలో ఎలాంటి టాయిలెట్‌ఛాంబర్ లేకుండానే కనెక్ట్‌చేయడంవల్లనే ఇలా జరిగిందని చెప్పారు. సంఘటనకు సంబంధించి విచారణ జరిపిస్తున్నామని, విషవాయువు లీక్‌వల్ల మరణం జరిగిందా మరే ఇతర కారణాలు ఉన్నాయా అన్నదానిపైనా విచారణ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

# లోక్‌సభకు గెలవడంతో పది రాజ్యసభ స్థానాలు ఖాళీ



**న్యూఢిల్లీ, జూన్ 11:** సార్వత్రిక ఎన్నికల్లో పలువురు రాజ్యసభ సభ్యులు పోటీచేసి విజయం సాధించడంతో ఆసభలో ఇపుడు పదిస్థానాలు ఖాళీ అయ్యాయి. రాజ్యసభ సెక్రటేరియట్ ఈ వివరాలను మంగళవారం వెల్లడించింది. 18వ లోక్‌సభకు ఎన్నికైన నేపథ్యంలో జూఇన్4నుంచి వారిరాజ్యసభ సభ్యత్వం నిలిచిపోయినట్లు తెలిపింది. అస్సోం, బీహార్, మహారాష్ట్రలనుంచి రెండేసి స్థానాలు, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, త్రిపురలనుంచి ఒక్కొక్కటిచొప్పున ఖాళీ అయ్యాయి. రాజ్యసభ సభ్యులుగా కామాఖ్య ప్రసాద్ తాసా, శరబానంద సోనోవాల్(అస్సాం) బీహార్‌నుంచి మీసాభారతి వివేక్‌కుమార్, మహారాష్ట్రనుంచి ఉదయన్‌రాజే భోంస్లే పియూష్ గోయల్, హరియానానుంచి దీపేందర్‌సింగ్ హుడా, రాజస్థాన్‌నుంచి కేసి వేణుగోపాల్; త్రిపురనుంచి బిప్లబ్‌కుమార్ దేవ్, మద్యప్రదేశ్‌నుంచి జ్యోతిరాదిత్య సింధియాలు న్నారు. వీరంతా లోక్‌సభ ఎన్నికల్లో ఆయా స్థానాలనుంచి గెలిచారు. రాజ్యసభ సెక్రటేరియట్ నుంచి నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ఈ ఖాళీలభర్తీకి ఎన్నికల కమిషన్ తేదీలు ప్రకటించేందుకు కసరత్తులుచేస్తోంది.

# ఇజ్రాయెల్ దళాలు ముందుకు సాగితే బందీలు బతకరు: హమాస్ హెచ్చరిక



**టెల్‌అవీవ్, జూన్ 11:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధం ప్రారంభమై పది నెలలు కావొస్తున్నా ఇంకా ఆగలేదు. తగ్గేదే లేదంటూ.. ఒకరిపై మరొకరు పరస్పర దాడులు జరుపు కుంటున్నాయి. మరీ ముఖ్యంగా.. హమాస్‌ను అంత మొందించాలన్న లక్ష్యంతో ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడుతోంది. అమాయక ప్రజలు చనిపోతున్నా, ప్రపంచ దేశాల నుంచి అభ్యం తరాలు వ్యక్తమవుతున్నా.. వెనక్కు తగ్గకుండా దాడుల పరంపరను కొనసాగిస్తోంది. ఇలాంటి తరుణంలో.. హమాస్ ఓ హెచ్చరిక జారీ చేసింది. ఇజ్రాయెల్ దళాలు ముందుకు సాగితే.. బందీలను చంపాలని హమాస్ నాయకులు ఆదేశాలు జారీ చేశారు. ఇజ్రాయెల్ అధికారుల్ని ఉటంకిస్తూ.. న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. 'ఇజ్రాయెల్ దళాల కదలికలపై అనుమానాలు వచ్చిన వెంటనే..బందీలను హతమార్చండి' అని ముష్కరులకు హమాస్ నాయకుల నుంచి ఆదేశాలు అందాయని ఇజ్రాయెల్ అధికారులు పేర్కొన్నారంటూ న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది. ఇటీవల సెంట్రల్ గాజాలోని నుసెయిరత్ నుంచి నలుగురు బందీలను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) రక్షించిన తర్వాత.. ముష్కరులకు ఆ దేశాలు అందినట్లు తెలిసింది. ఇదే సమయంలో..ఇజ్రాయెల్ వైమానిక దాడుల వల్లే ముగ్గురు బందీలు చనిపోయారన్న హమాస్ వాదనల్ని ఇజ్రాయెల్ అధికారులు తోసిపుచ్చారు. తమ పౌరుల్ని బంధించిన ముష్కరులే.. ఆ ముగ్గురిని హతమార్చారని వాళ్లు ఆరోపించారు. కాగా.. ఇజ్రాయెల్ ఇప్పటిదాకా ఏడుగురు బందీలను విడిపించగలిగింది. కానీ, చాలామంది దాడుల కారణంగా మరణించారు. ఇదిలా ఉండగా ఈ యుద్ధం కారణంగా గాజాలో వేలాది మంది అమాయక ప్రజలు చనిపోతుండటంతో కాల్పుల విరమణకు అమెరికా తీర్మానించింది. దీనిని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆమోదించింది. మే 31న అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ రూపొందించిన ఈ తీర్మానానికి 14 ఓట్లు అనుకూలంగా పడ్డాయి. కాల్పుల విరమణకు పిలుపునివ్వడంతో పాటు బందీలను విడుదల చేయాలని ఈ తీర్మానం చేశారు. ఎలాంటి షరతులు లేకుండా, ఆలస్యం చేయకుండా నిబంధనల్ని పూర్తిగా అమలు చేయాలని ఈ తీర్మానం కోరింది. ఇందుకు ఇజ్రాయెల్, హమాస్ అంగీకారం తెలిపాయి. అయితే.. ఈ సంఘర్షణకు శాశ్వత ముగింపునకు హామీ ఇవ్వాలని హమాస్ డిమాండ్ చేయగా.. అందుకు ఇజ్రాయెల్ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. అందుకే యుద్ధం కొనసాగుతోంది.

# హత్యకేసులో ప్రముఖ నటుడు అరెస్టు



**బెంగళూరు,జూన్ 11:** హత్యకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ కన్నడ నటుడు దర్శన్ విచారణ నిమిత్తం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం మైసూర్‌లో ఆయనతోపాటు మరో పదిమందిని బెంగళూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం బెంగళూరుకు తరలించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం జూన్ 8న రేణుకాస్వామి అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఈ కేసు దర్శన్‌పై ఆరోపణలు వచ్చాయి. విచారణలో భాగంగా నిందితుడు దర్శన్ పేరు వెల్లడించారని చెప్పారు. అతడితో నటుడు నిరంతరం టచ్‌లో ఉండేవాడని తెలుస్తోంది. దాంతో దర్యాప్తు నిమిత్తం అయన్ను కస్టడీలోకి తీసుకున్నట్లు వెల్లడించారు.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



## వివిధరకాల సమస్యల పరిష్కారం కోసం వందలాదిగా జనం

## ప్రజాభవన్‌ను ఆకస్మికంగా సందర్శించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ (బేగంపేట), జూన్ 11, ప్రభాతవార్త :** ప్రజల సమస్యల సత్వర పరి ష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో ప్రారంభిం చిన ప్రజావాణి కార్య క్రమానికి మంగళవారం రాష్ట్రం లోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధరకాల సమస్యలపై విన్న వించుకునేందుకు ప్రజాభవన్‌కు వందల సంఖ్యలో తరలివచ్చారు. అవుట్ సోర్సి ంగ్ ఉద్యోగుల మార్గదర్శకాల కోసం, ఆరోగ్య భద్రత ఇస్తూ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, అవుట్‌సోర్సి ంగ్ ఉద్యోగులు విన్న వించుకు నేందుకు తరలివచ్చారు. దివ్యాంగుల పెన్షన్‌లలో ఆలస్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలంటూ వారు అధికారులకు దరఖాస్తు సమర్పించారు.

ఆర్‌టీసీ డిపార్ట్‌మెంట్‌లో సస్పెండ్ అయిన బాధితులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ పెద్దసంఖ్యలో ఆర్‌టీసీ సిబ్బంది ఆరు గ్యారంటీలను అమలు చేయా లని ప్రభుత్వానికి విన్న వించారు. ఉద్యోగభద్రత, ప్రజావాణి కార్యక్రమానికి తరలివచ్చి ఆందోళన చేసారు.

**ప్రజాభవన్‌ను ఆకస్మికంగా సందర్శించిన మంత్రి సీతక్క**

మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్‌ను పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రజావాణి కార్య క్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డితో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు అధికసంఖ్యలో హాజరై సమస్యలను ప్రజాప్రతినిధులకు, అధికారులకు వివరిం చారు. గ్రేటర్ హైదరాబాద్ డ్రైవర్ కమ్ ఓనర్ అసోసియేషన్ సభ్యులు ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగినందున ప్యాకేజీ పెంచాలని కోరారు. అన్ని విభాగాలకు సంబంధించి మొత్తం 702 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో రెవెన్యూ సమస్యలకు సంబంధించి 219 దరఖాస్తులు, మున్సిపల్ శాఖకు సంబంధించి 54, హోంశాఖకు సంబంధించి 287 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ప్రత్యేక అధికారి మున్సిపల్ శాఖ సంచాలకులు దివ్య, ఇతర అధికారులు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు స్వీకరించడంతోపాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# అర్హులకే డబుల్ బెడ్ ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యం

## మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయింపులో అర్హులకే ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గత ప్రభుత్వ హాయంలో గజ్వేల్ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూం ఇండ్లపై సర్వే చేయాలని కోరుతూ గజ్వేల్ నియోజకవర్గ నాయకులు మంగళవారం తెలంగాణ సచి వాలయంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖను కలిసి వినతిపత్రం సమ ర్పించారు.

సర్వే అనంతరం అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లను పంపిణీ చేయాలని వారు మంత్రి సురేఖను కోరారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మాజీ ము న్సిపల్ చైర్మన్ భాస్కర్, సిఐటీయూ జిల్లా అధ్య క్షుడు ఎల్లయ్య పాల్గొన్నారు.

# మల్టీజోన్-2లో 11 మంది సిఐల బదలీ

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగియడంతో పోలీసు శాఖలో బదలీలు మొదలయ్యాయి. మల్టీ జోన్-2లో 11 మంది ఇన్‌స్పెక్టర్లను బదలీ చేస్తూ ఐజి రంగనాథ్ మంగళవాకం ఆదేశాలు జారీచేశారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన ఇన్‌స్పెక్టర్లకు ఈ బదలీలలో మార్పులు చేశారు. బదలీ అయ్యింది 11 మందే అయినా కొందరికి ప్రాధాన్యత కలిగినచోట, మరికొందరికి లూప్‌లైన్‌లో పోస్టింగ్ ఇచ్చారు. ఇంకొందరిని ఆయా జిల్లాల కమిషనరేట్లతోపాటు జిల్లాలకు బదలీ చేశారు.

# రవాణా శాఖలో రెవెన్యూ పెంపునకు చర్యలు తీసుకోండి

## స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై తనిఖీలు నిర్వహించాలి

## రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి

## రవాణా శాఖపై ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి పొన్నం

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** రవాణా శాఖలో చట్టానికి లోబడి రెవెన్యూ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచిం చారు. త్రైమాసిక టాక్స్ వసూలుకు సంబంధించి తక్కువగా నమోదు చేసిన వివిధ జిల్లాల అధికారులు తమ పనితీరు మెరుగుపర్చుకోవాలని పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ సచి వాలయంలో రవాణా శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారులు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు, ఆర్టీవోలు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవాణా శాఖకు ఆదాయం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడుతూ రవాణా శాఖలో వంద శాతం పన్ను వసూలు చేసిన జిల్లా అధికారులను అభినందించారు. సమావేశానికి రాని అధికారులకు నోటీసులు ఇచ్చి వివరణ కోరాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ భవనాల్లో నడుస్తున్న రవాణా శాఖ కార్యాలయాలకు కావాల్సిన సొంత భవనాల కోసం ల్యాండ్ సర్చ్ చేయాలనీ, సీఎం రేవంత్‌తో చర్చించి సొంత భవనాల సమస్యను పరిష్కరించుకుందామని వెల్లడించారు. అధికారులు రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలనీ, అయితే, విచక్షణా రహితంగా వేధింపుల వల్ల కాకుండా చట్ట ప్రకారమే వ్యవహరించాలని స్పష్టం చేశారు. జిల్లాల్లో విధిగా వాహనాలు తనిఖీ చేయాలనీ, ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్లు పూర్తి చేయాలని సూచించారు. రోడ్డు భద్రతపై రవాణా శాఖ అన్ని స్కూల్లు, కాలేజీల్లో రోడ్డు సేఫ్టీ అవగాహన కల్పించేలా ప్రత్యేక ఏర్పాట్లు ఉంటేనే ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వాలని సూచించారు. ప్రతీ స్కూల్ బస్సును తనిఖీ చేయాలనీ, కచ్చితంగా ఫిట్నెస్ ఉంటేనే రోడ్డు ఎక్కేలా చూడాలని అధికారులకు సూచించారు. రోడ్డు భద్రతపై రవాణా శాఖ అధికారులు జిల్లాలలో కలెక్టర్ ప్రాభవిక వ్యక్తులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలనీ, వారం రోజుల పాటు స్కూల్‌లు, కాలేజీల్లో ఈ కార్యక్రమాలు అమలు చేయాలని తెలిపారు. ప్రతీ విద్యార్థికి భద్రతపై కనీస అవగాహన ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థికీ రోడ్డు భద్రతపై కనీస అవగాహన ఉండేలా చూసుకోవాలన్నారు. స్కూల్ బస్సుకి సంబంధించి డ్రైవర్, క్లీనర్, బస్సు సమయాలు తెలిపే విధంగా ప్రతీ పాఠశాల యాజమాన్యం స్కూల్ బస్ యాప్‌లో అప్డేట్ చేస్తే పూర్తి సమాచారం తల్లిదండ్రులకు ప్రమాదాలు నివారించేందుకు ఆస్కారం ఉంటుందని పలువురు అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పాటు గతంలో కారు డోర్లకు బ్లాక్ ఫిలిం గ్లాస్ ఉన్న వాటిపై విధిగా తనిఖీలు నిర్వహిం చాలన్నారు. చెక్ పోస్టులను ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత బలపరిస్తే అవినీతికి ఆస్కారం లేకుండా ఆదాయాన్ని పెంచుకోవచ్చని సూచించారు. సీజ్ అయిన వాహనాలకు సంబంధించి పాలసీలో ఉన్న విధంగా వ్యవహరించాలనీ, వాహనాలను బద్రపరిచే ప్రదేశాలపై జిల్లా పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అలాగే, డ్రైవింగ్ లైసెన్, రిజిస్ట్రేషన్ విషయంలో అవినీతికి ఆస్కారం లేకుండా డీసెంట్రలైజ్ చేస్తే ఎలా ఉంటుందనే అంశంపై అధ్యయనం చేయాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ సెక్రెటరీ విజయేంద్ర బోయి, రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రసాద్, జేటీసీలు ప్రవీణ్, రమేశ్, మమత పాల్గొన్నారు.



మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**మంత్రి పొన్నంను కలిసిన ఎంపి చామల, ఎమ్మెల్యే శ్రీగణేశ్**

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సచివాలయంలో భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరినీ మంత్రి పొన్నం అభినందించారు.

# అధిక సాంద్రత పత్తి సాగు చేయాలి

## రైతు నేస్తంలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** వాన కాలంలో అధిక సాంద్రత పత్తి సాగు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతాంగానికి సూచించారు. రైతు నేస్తం కింద మంగళవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ శాఖ కార్యకలాపాలపై రైతులకు అవగాహన కల్పించేం దుకు దీన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకూ 11 వారాలపాటు 38,794 మంది రైతులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కాగా ఇప్ప టి వరకూ సరిపడా పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు. ఇక రాష్ట్రంలో అవసరమైన మేరకు పత్తి విత్తనం అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, పలువురు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు ఛైర్మన్‌పై అవిశ్వాసం

## 20వ తేదీని ఖరారు చేసిన సహకార శాఖ

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మన్‌పై అవిశ్వాసం పెడుతూ నిర్ణయం తీసుకున్నారు. సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మన్ జి మహేం దర్‌రెడ్డికి మరో ఏడు నెలల గడువు ఉన్నా ఛైర్మన్ మార్చడం కోసం కొందరు డైరక్టర్లు వ్యూహాత్మ కంగా పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా 14 మంది డైరక్టర్లు అవిశ్వాస తీర్మా నంపై సంతకం చేసి సహకార శాఖ అధికారులకు సమర్పించారు. ప్రస్తుత ఛైర్మన్‌పై తీర్మానం ప్రవేశపెట్టేందుకు గాను ఈ నెల 20వ తేదని ఖరారు చేస్తూ అధికారులు నోటీసులు ఇచ్చారు.

# అమెరికా నాసా ఎన్‌ఎస్‌ఎస్‌ఐఎస్‌డిసి కాన్ఫరెన్స్-2024లో శ్రీచైతన్య స్కూల్ విజయకేతనం

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** అంతర్జా తీయ స్థాయిలో అమెరికా నాసా వారి అధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ నిర్వహించిన ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌కి ప్రపంచం నలుమూలల నుంచి సుమారు 30 దేశాలకు చెందిన అనేక మందలమంది విద్యార్థులు హాజరవగా వారిలో 167 మంది శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులే



ఉన్నారని శ్రీచైతన్య స్కూల్ అకడమిక్ డైరక్టర్ సుష్మ తెలిపారు. ప్రపంచంలో ఏ ఇతర విద్యాసంస్థ నుంచి ఇంత ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఈ కాన్ఫరెన్స్‌కి ఎంపిక కాలేదు. ఇటీవల అమెరికా నాసా వారి అధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ నిర్వహించిన స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్టలో ఒక్క భారతదేశం నుంచే 28000 మంది విద్యార్థులు పాల్గొనగా ఒక్క శ్రీచైతన్య మాత్రమే అంతర్జాతీయ స్థాయిలో 639 మంది విద్యార్థుల భాగస్వామ్యంతో 62 విన్నింగ్ ప్రాజెక్టులు గెలుచుకొని వరుసగా 11వ సారి వరల్డ్ నంబర్1గా వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ 62 విన్నింగ్ ప్రాజెక్టులలో వరల్డ్ ఫస్ట్ ప్రైజ్ 7 ప్రాజెక్టులు, సెకండ్ ప్రైజ్ 11 ప్రాజెక్టులు, థర్డ్ ప్రైజ్ 15 ప్రాజెక్టులు మరియు 29 ప్రాజెక్టులు హానరబుల్ మెన్షన్స్ సాధించాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్ మరియు విద్యార్థుల అభినందన సభలో సుష్మ మాట్లాడారు.

శ్రీచైతన్య స్కూల్ నుంచి తెలుగు రాష్ట్రాలకు చెందిన 35 మంది విద్యార్థులు ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. తెలంగాణ ఒడిశా, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి శ్రీచైతన్య స్కూల్ నుంచి తప్ప ఏ ఇతర పాఠశాల, సంస్థ ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌లో ఒక్క విద్యార్థి కూడా పాల్గొనలేదు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆర్టిస్టిక్ మెరిట్ కేటగిరీలో 500 డాలర్ల బహుమతి అందుకున్న ప్రపంచంలోని ఏకైక విద్యార్థి శ్రీచైతన్య విద్యార్థే. ఈ కాన్ఫరెన్స్‌లో లిటరరీ మెరిట్ కేటగిరీలో 500 డాలర్ల బహుమతి అందుకున్న ప్రపంచంలోని ఏకైక సంస్థ శ్రీచైతన్యనే.. శ్రీచైతన్య స్కూల్ గ్రూప్ మాత్రమే 13 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా అమెరికా వారి నాసా-ఎన్‌ఎస్‌ఎస్-ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌కి హాజరవుతూ ఒక సరికొత్త రికార్డును సృష్టించింది. భారతదేశంలో లేదా ప్రపంచంలోనిమరే ఇతర విద్యాసంస్థ ఈ ఘనత సాధించలేదు. కాన్ఫరెన్స్ జరిగిన రోజులలో మా స్కూల్ విద్యార్థులు ప్రసిద్ధ నాసా వ్యోమగాములు, జోస్ ఎం హెర్నాండెజ్, బ్రెన్ వెర్‌స్టేజ్, కాన్సె ప్చువల్ డిజైనర్, స్పాసెహాబస్ డాట్‌కామ్‌లను కలుసుకున్నారు. మరియు వారితో తమ అభిప్రాయాలను పంచుకున్నారు. శ్రీచైతన్య బృందం గ్రిఫిత్స్, అబ్జర్వేటరీ, కాలిఫోర్నియా సైన్స్ సెంటర్ మరియు యాపిల్ పార్క్, శాన్ ఫ్రాన్సికోలోని సిలికాన్ వ్యాలీలోని ఐబీఎం మ్యూజియంను సందర్శించి స్టెమ్ వర్క్‌షాప్‌కు హాజరై, అనేక ఇంజనీరింగ్ నైపుణ్యాలు మరియు అధునాతన సాంకేతిక పోకడల గురించి సమాచారాన్ని తెలుసుకున్నారు. పర్యటనలో విద్యార్థుల బృందం అమెరికా గురించి అపారమైన జ్ఞానాన్ని మరియు ఆ దేశం యొక్క సాంకేతిక, సామాజిక మరియు ఆర్థిక పురోగతి గురించి తెలుసుకున్నారు. తమ కోసం ఇంత మంది ఎడ్యుకేషనల్ టూర్‌ను ఏర్పాటు చేసినందుకు శ్రీచైతన్య యాజమాన్యానికి విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అమెరికాలోని లాస్ ఎంజెల్స్, సీఏలో జరిగిన ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌కి హాజరైన విజేతలైన విద్యార్థులందరినీ వారి తల్లిదండ్రులు బోధన మరియు బోధనేతర సిబ్బందిని డైరక్టర్ సీమ అభినందించారు.

## సిద్దిపేట మున్సిపాలిటీలో

# బిఆర్‌ఎస్ కౌన్సిలర్లు వర్సెస్ కమిషనర్

# కొనసాగుతున్న కోల్డ్‌వార్

## సెలవుపై వెళ్లిన కమిషనర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట మున్సిపాలిటీలో బిఆర్‌ఎస్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణిల మధ్య కోల్డ్ వార్ నడుస్తుందని తెలుస్తుంది. సోమవారం నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో వేదికపై చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణిలు కూర్చున్నారు. తీర ఏమైందో ఎమో కానీ వేదికపై కూర్చున్న మున్సిపల్ కమిషనర్ ప్రొటోకాల్ ప్రకారం వేదికపై కూర్చోవద్దని కిందికి దిగి అధికారులతో పాటు కూర్చోవాలని బిఆర్‌ఎస్ కౌన్సిలర్లు పట్టుబట్టినట్లు తెలుస్తుంది. వేదికపై దిగి రాకుంటే అవసరమైతే సమావేశాన్ని బహిష్కరిస్తాని ఒక దశలో కౌన్సిలర్లు హెచ్చరించడంతో చేసేదేమిలేక మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి వేదికపై నుంచి దిగి అధికారుల ముందు కుర్చీ వేసుకొని కూర్చున్నారు. సర్వసభ్య సమావేశం నిర్వహించే సమయంలో వేదికపై చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు కమిషనర్ సైతం కూర్చుంటారని బిఆర్‌ఎస్ కౌన్సిలర్లు కొత్త సంప్రదాయానికి తెరలేపు తున్నారని ఇది సరికాదని కాంగ్రెస్, బిజెపి కౌన్సిలర్లు మండిపడుతున్నారు. మహిళ కమిషనర్ అనే బిఆర్‌ఎస్ కౌన్సిలర్లు చిన్న చూపు చూస్తూ సమావేశ మందిరంలో వేదికపై నుంచి కిందికి రప్పించారని అరోపిస్తున్నారు. మహిళ కమిషనర్‌ను అవమాన పర్చడం బిఆర్‌ఎస్ కౌన్సిలర్లక తగదని కాంగ్రెస్, బిజెపి కౌన్సిలర్లు మరి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరించగా తాము మున్సిపల్ మహిళ కమిషనర్‌ను అవమానించలేదని బిఆర్‌ఎస్ కౌన్సిలర్లు సైతం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరించారు. ఇది ఇలా ఉండగా బిఆర్‌ఎస్ కౌన్సిలర్లు మాత్రం టౌన్‌ప్లానింగ్‌లో జరుగుతున్న అవినీతి, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యంపై తదితర సమస్యలపై ప్రశ్నిస్తే కమిషనర్ సమాధానం చెప్పడం లేదని అంటున్నారు. అలాగే వార్డుల్లో నెలకొన్న ప్రజల సమస్యలు విన్నవిస్తే పట్టించుకోవడం లేదని ఎద్దైనా పనిపై ఫోన్ చేస్తే ఫోన్ లేపడం లేదని వాపోతున్నారు. కాగా నిబంధనల ప్రకారం నడుచుకుంటే కొందరు కౌన్సిలర్లకు నచ్చడం లేదని మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో అధికారుల ముందే తనను కావాలనే అవమాన పర్చేలా వ్యవహారించన్న అవేదనతో కమిషనర్ సెలవుపై వెళ్లినట్లు తెలుస్తుంది. ఏది ఎమైనా బిఆర్‌ఎస్ కౌన్సిలర్లు, కమిషనర్ మధ్య నెలకొన్న కోల్డ్ వార్ ఎంత వరకు కొనసాగుతుందో వేచి చూద్దాం మరి.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌ను బెదరించిన వ్యక్తి అరెస్ట్

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను ఫోన్‌లో బెదిరించిన వ్యక్తిని సైబర్ క్రైమ్ పోలీసులు మంగళవారం శంషాబాద్ విమానాశ్రయంలో అరెస్ట్ చేశారు. నిందితుడు పాత నేరస్థుడైన మహమ్మద్ వసీమ్ (40)గా గుర్తించారు. చాంద్రాయణ గుట్టలోని ఫూల్ భాగ్ ప్రాంతానికి చెందిన వసీమ్ గత పదేళ్ళుగా సౌదీ అరేబియాలోని జీదా ప్రాంతంలో నివాసముంటున్నట్లు తెలిపారు. నిందితుడి పేరుమీద లుకౌట్ సర్క్యులర్ (ఎల్ఓసీ) నమోదు చేసి భారతదేశానికి రప్పించిన సైబర్ క్రైమ్ పోలీసులు విమానాశ్రయంలోనే అతడిని అరెస్ట్ చేశారు. ఇతడు వాయస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రొటోకాల్ (వాయప్) అప్లికేషన్లను వాడి, +61తో మొదలయ్యే నెంబర్లతో తన ఆచూకీ తెలియకుండా రాజాసింగ్‌ను బెదిరిస్తున్నట్లు పలుమార్లు ఫిర్యాదులు అందాయి. ఫోన్ చేసి దుర్భాషలాడుతూ కుటుం బంతో సహా రాజాసింగ్‌ను చంపుతామని బెదరిస్తు న్నాడని ఫిర్యాదులలో పేర్కొనడంతో అప్రమత్తమైన సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగారు. అంతే కాకుండా వాయస్ మెసేజిల రూపంలో కూడా రాజా సింగ్‌కు బెదిరింపులు రావడంతో పోలీసులు నిఘా పెంచారు. సాంకేతికంగా చేసిన దర్యాప్తులో భాగంగా బెదిరింపులకు పాల్పడిన అన్ని ఫోన్ నెంబర్లనూ ట్రేస్ చేసి అతడి వివరాలు సేఖరించారు. పక్కా సమాచారం అందు కున్న పోలీసులు అతడిని భారతదేశానికి రప్పించి శంషాబాద్ విమానాశ్రయంలో అదుపు లోకి తీసుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసిన అనంతరం దర్యాప్తులో భాగంగా నింది తుడు, ఉత్తర్‌ప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్‌ను కూడా చంపే పథకం రచించినట్లు సైబర్ క్రైమ్ పోలీసులు వెల్లడించారు.



నిందితుడు మహమ్మద్ వసీం

# ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : మంత్రి పొంగులేటి

## జిల్లాస్థాయి సమావేశంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యేలు

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 11, ప్రభాతవార్త:** ప్రజాసమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకా లను ప్రజలకు చేరువచేసేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబం ధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల జిల్లాస్థాయి సమావేశం, పత్రికా సమావేశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి మాట్లాడుతూ ప్రజాసమస్యలను త్వరితగతన పరి ష్కరించడానికి జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలతో సమన్వయం కావాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, తాగునీరు, విద్యా-వైద్యం, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, కల్వర్టుల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. అర్హులకు ఆసరా ఫించన్లను అందించాలని, పంచాయతీల్లో మౌలిక సదు పాయాల కల్పన, రోడ్లు, డ్రైనేజీలు, అంగన్‌వాడి పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాల న్నారు. ఉద్యోగులు ప్రజాసమస్యల పరిష్కరానికి చొరవ చూపాలన్నారు. రూ.39వేల కోట్లను ఖర్చు చేసిన మిషన్ భగీరథలో తాగునీటి సరఫరా అస్తవ్యస్థంగా ఉందని, తమ ప్రభుత్వం వచ్చాక మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని అన్ని గ్రామా ల్లో ఇళ్లకు తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టిందన్నారు. గిరిజన గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి అటవీశాఖ అభ్యంతరాలుంటే కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి రహదారులను పూర్తి చేయాలన్నారు. కొత్తగూడెం డివిజన్లో ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరగా పూర్తి చేయాల న్నారు. బడుల పునఃప్రారంభానికి ప్రజాప్రతి నిధులను ఆహ్వానించాలన్నారు. అదేరోజున విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు అందజేయాలన్నారు. రూ.650 కోట్ల వ్యయంతో పాఠశాలల అన్నిరకాల సదుపాయలను కల్పిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 80శాతం పనులు పూర్తి చేశామన్నారు. వారంలో పనులను పూర్తి చేసేలా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ధరణి దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను గిరిజన రైతులకు ఇబ్బంది కలుగ కుండా పూర్తి చేయాలన్నారు. ధరణి ఆన్‌లైన్ విధానంలో అవకతవకలకు పాల్పడితే ఆయా అధికారులపై కఠిన చర్యలుంటాయన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల 45వేల ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నా యని, ఎలక్షన్ కోడ్ అమలు లోకి రాకముందే లక్ష దరఖాస్తులను పూ ర్తి చేశామ న్నారు. నూతనంగా వ చ్చిన దరఖాస్తు లను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల 55 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. యుద్ధ ప్రాతిపదికను చర్యలు చేపట్టి వారంలో సమస్య లను పరిష్కరి స్తామన్నారు.

వానకాలంలో సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని గిరిజన గ్రామాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక అంబులెన్సులు, ఔషధాలను అందుబాటులో ఉంచుకోవాల న్నారు. వైద్యసిబ్బంది స్థానికంగా ఉండేలా వైద్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో త్రీఫేజ్ విద్యుత్‌కు సంబందించిన సర్వేను చేపట్టి ప్రతిపాదనలను సమర్పించాలన్నారు. జిల్లాలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను ఆగస్టు, సెప్టెంబర్ మాసం వరకు అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో జడ్పీ అధ్యక్షుడు కంచర్ల చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, మాలోతు రాందాసు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, కలెక్టర్ ప్రియాంక ఆల, ఐటీడీఏ పీవో ప్రతిక్‌జైన్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్‌వో రవీంద్రనాథ్, ఆర్డీవో మధు, దామోదర్, డీఎఫ్‌వో కృష్ణగౌడ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



మంగళవారం రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల జిల్లాస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# రామోజీరావు కుటుంబసభ్యులను పరామర్శించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 11:** రామోజీ గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు కుటుంబ సభ్యులను తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పరామర్శించారు. గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేరిన రామోజీరావు చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆ రోజు సిఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉండటంతో రామోజీరావు పార్థివ దేహానికి నివాళులర్పించలేకపోయారు. రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో రామోజీరావు పార్థివ దేహానికి నివాళులర్పించలేకపోయారు. రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో రామోజీరావు అంత్యక్రియలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఫిల్మ్‌సిటీలోని ఆయన నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. రామోజీరావు చిత్రపటం వద్ద నివాళుల ర్పించారు. రామోజీ చూపిన మార్గంలో వారి కుటుంబ సభ్యులు, సంస్థలు ప్రజల తరఫున నిలబడాలని ఆకాం క్షించారు. ఆయన ఆలోచనా విధానాలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రజల తరఫున నిలబడాలని ఆకాంక్షిం చారు. ఆయన ఆలోచనా విధానాలకు అనుగు ణంగా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని రేవంత్‌రెడ్డి చెప్పారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, మల్ రెడ్డి రాంరెడ్డి తదితరులు సిఎం వెంట ఉన్నారు.



రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

### రామోజీరావుకు నివాళులర్పించిన త్రిపుర గవర్నర్

దివంగత రామోజీరావుకు త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి నివాళులర్పించారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని ఆయన నివాసానికి వచ్చిన ఇంద్రసేనారెడ్డి, రామోజీరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మరణం తెలుగు ప్రజలకు తీరని లోటని, ఆయన అందరికీ ఆదర్శప్రాయుడు అని తెలిపారు.

# ఉద్ధవ్‌ఠాకరేకు గాలం వేస్తున్న బిజెపి

## కష్టం ఠాకరేది, ఫలితాలు వారికా? బిజెపి నేత ఫైర్



**ముంబయి, జూన్ 11:** లోక్‌సభ ఎన్నికల్లో అంచనాలకు భిన్నంగా ఫలితాలు వెలువడ్డాయి. మహారాష్ట్రలో ఎన్డీయే కూటమికి అనుకున్న దానికంటే తక్కువ స్థానాలు వచ్చాయి. ఇండియా కూటమి 29 సీట్లను దక్కించుకుంది. ఈ నేపథ్యంలోనే స్పందించిన బిజెపి ఎన్నికల ప్రచారంలో శివసేన యుబిటి అధ్యక్షుడు ఉద్ధవ్‌థాక్రేపై ప్రశంసలు కురిపించింది. ఎంవియెలోని కాంగ్రెస్ ఎన్సీపీ(ఎస్పీ)లపై విమర్శల దాడిచేసింది.

లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో ఉద్ధవ్‌ఠాక్రే మెరుగైన పనితీరు కనబరిచారు. ఆరోగ్యం సహకరించకపోయినా కూటమి కోసం ఎంతో కృషి చేసారని కానీ ఎన్నికల్లో మాత్రం ఆయన పార్టీకి బదులు కాంగ్రెస్ ఎన్సీపీలకే ఫలితం దక్కిందని, గతంలో ఎన్డీయే కూటమిలో ఆయన ఉన్నపుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఉద్ధవ్‌పార్టీకి 18 స్థానాల్లో విజయపతాకం ఎగురవేసింది. ప్రస్తుతం తొమ్మిది సీట్లే సాధించింది.

ఆయన ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని బిజెపి సీనియర్ నాయకుడు చంద్రకాంత్ పాటిల్ అన్నారు. మహారాష్ట్రలో 48 లోక్‌సభ స్థానాలుంటే ఇండియా కూటమితో కలిసిన ఉద్ధవ్‌పార్టీ 21 చోట్ల లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగింది. అయితే తొమ్మిది స్థానాలను మాత్రమే సొంతం చేసుకుంది. ఎన్డీయే కూటమికి భారీ షాక్ తగిలింది. 2019తో పోలిస్తే రాష్ట్రంలో ఎన్డీయే బలం సగానికి సగం తగ్గింది. బిజెపి తొమ్మిది సీట్లకే పరిమితం అయింది. ఈ ఏడాదిచివరిలో జరిగేఅసెంబ్లీ ఎన్నికలకోసం ఇపుడు ఉద్ధవ్‌ను తమవైపు తిప్పుకునే ప్రయత్నంలో భాగంగా బిజెపి పావులు కదుపుతున్నదన్న అంచనాలున్నాయి.

ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్ధవ్‌ఠాక్రే అందులో చేరే అవకావం ఉన్నట్లు రాష్ట్ర ఎమ్మెల్యే రవిరాణా ఇటీవల వ్యాఖ్యలు చేసారు. ఇపుడు ఆ వ్యాఖ్యలకు మరింత బలం చేకూరింది. ఇపుడు చంద్రకాంత్ చేసిన వ్యాఖ్యలు కూడా మరింత బలాన్నిచ్చాయి.

# రెరా చట్టాన్ని కఠినంగా అమలు చేయండి

## అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్మన్, సభ్యులకు సిఎం స్పష్టీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి. హైదరాబాద్, జూన్ 11:** రెరా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్మన్, సభ్యులకు సూచించారు. రెరా చట్టం అమలు ద్వారా కొనుగోలుదారులు మోసపోకుండా చట్టాన్ని అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. వారు మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిశారు. సిఎంను కలిసిన వారిలో చైర్‌పర్సన్ జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి, సభ్యులు పల్లె ప్రదీప్ కుమార్‌రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిత్రా రామచంద్రన్ ఉన్నారు.



# కమిట్మెంట్‌తో పనిచేయండి.. ప్రజల మన్ననలను పొందండి

## ట్రైనీ ఐఎఎస్ అధికారులతో సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీసిఎం భట్టి విక్రమార్క భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి. హైదరాబాద్, జూన్ 11:** మర్రి చెన్నారెడ్డి ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందుతున్న తెలంగాణ కేడర్‌కు చెందిన ఐఏఎస్ -2023 బ్యాచ్ అసిస్టెంట్ కలెక్టర్‌లతో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. తర్వాత ట్రైనీ ఐఎఎస్‌లు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కను కలిశారు. కమిట్మెంట్‌తో పనిచేసి ప్రజల మన్ననలను పొందాలని శిక్షణలో ఉన్న 2023 బ్యాచ్‌కి చెందిన ఐఎఎస్‌లకు దిశానిర్దేశం చేశారు. శిక్షణలో ఉన్న సమయంలో క్షేత్ర స్థాయిలోకి వెళ్లి లోతుగా అధ్యయనం చేయడం వల్ల ప్రజల సమస్యలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ శశాంక్ గోయల్ ట్రైనీ ఐఎఎస్ అధికారులను డిప్యూటీ సిఎంకు పరిచయం చేశారు.

# ఒఆర్ఆర్ పరిధి వరకు జిహెచ్‌ఎంసి డిజాస్టర్ రెస్పాన్స్ బృందాల విస్తరణ

## ఆకస్మిక వర్షాలు, వరదల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన వ్యవస్థ ఏర్పాటు చేయాలి

## సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్,నజూన్ 11, ప్రభాతవార్త:** భారీ వర్షాలు, ఇతర విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొని పౌరులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధి వరకు జిహెచ్‌ఎంసి డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలను విస్తరించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. మంగళవారం సచివాలయంలో మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, జిహెచ్‌ఎంసి ఇంచార్జ్ కమిషనర్ ఆమ్రపాలి, జిహెచ్‌ఎంసి ఈవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు పరిధి వరకు ఆకస్మిక వర్షాలు, వరదలు వచ్చినా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు రాకుండా తగు వ్యవస్థ ఏర్పాటు చేయాలని సిఎం ఆదేశాలు జారీ చేశారని, ఈమేరకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ జిహెచ్‌ఎంసిలోని డిజాస్టర్ రెస్పాన్స్ విభాగాన్ని మరింత పటిష్ట పటిష్ట పరుస్తున్నాని, ఇందుకుగానూ విపత్తులను ఎదుర్కొవడానికి అదనపు సిబ్బందిని, తగు యంత్ర పరికాలను అందజేయనున్నామని వివరించారు. ఇప్పటికే జిహెచ్‌ఎంసి పరిధిలో 30 డిఆర్ఎస్ బృందాలు పనిచేస్తున్నాయని, దీనికి తోడు మరో 15 బృందాలను అదనంగా ఏర్పాటు చేసిన వీటి సేవలను ఓఆర్ఆర్ వరకు విస్తరించనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ పరిధిలో పెద్ద సంఖ్యలో ఫార్మా కంపెనీలున్నందున కెమికల్ ఫైర్ ప్రివెన్షన్‌కు ప్రత్యేక శిక్షణతో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలసి సిఎస్ సూచించారు. హైదరాబాద్ నగరంలో 141 సమస్యాత్మక ప్రాంతాలలో మున్సిపల్ పోలీసు, విద్యుత్, జలమండలి తదితర సంబంధిత శాఖల సమన్వయంతో పౌరులకు ఏవిధమైన ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు చేపట్టాలన్నారు. హైదరాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్, ఖమ్మం తదితర నగరాలలో కూడా డిఆర్‌ఎఫ్ బృందాలను ఏర్పాటు చేయడం, ఇప్పటికే ఉన్న డిఆర్ఎస్ బృందాలను పటిష్టం చేయాలని ఆదేశించారు. విపత్తులు వచ్చినప్పుడు ఎన్‌డిఆర్‌ఎఫ్ విభాగంతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దేశంలో ప్రధాన మహానగాలు అయినా ముంబాయి, ఢిల్లీ, చెన్నై బెంగుళూరులలో డిజాస్టర్ రెస్పన్స్ బృందాల పనితీరుపై కూడా అధ్యయనం చేయాలన్నారు.

# రేపు లాసెట్, పిజి లాసెట్-2024 పరీక్ష ఫలితాలు

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయ శాస్త్ర కోర్సుల్లోని 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో చేరడానికి నిర్వ హించే లాసెట్-2024తోపాటు పీజీ లా కోర్సుల్లో చేరడానికి నిర్వహించిన పీజీ లాసెట్-2024కి సంబంధించిన పరీక్షల ఫలితాలను రేపు(గురువారం) విడుదల చేయనున్నారు. లాసెట్-2024 ఫలితాలను గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేయనున్నారు. పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఓయూ ఇన్‌ఛార్జి వీసీ ఐఎఎస్ అధికారి దాన కిషోర్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేయనున్నారు. పరీక్షలను ఈ నెల 3న నిర్వహించగా.. పరీక్షలకి 79.45 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. మూడు సంవత్సరాల లాసెట్-2024 పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించారు. లాసెట్, పీజీ లాసెట్ పరీక్షలకి మొత్తం 50,684 దరఖాస్తులు రాగా వారిలో 40,268 మంది హాజరయ్యారు. మొత్తంగా 14,605 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 12,275 మంది పరీక్షలకు హాజరయ్యారు. ప్రాథమిక కీని ఈ నెల 6న విడుదల చేయగా.. 7 వరకు అభ్యంతరాలను స్వీకరించారు. రేపు ఫలితాలను విడుదల చేయనున్నారు.

# ఢిల్లీలో హర్దీప్‌సింగ్, నితిన్ గడ్కరీలతో ఈటల రాజేందర్ భేటీ

**హైదరాబాద్,నజూన్ 11, ప్రభాతవార్త:** మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ ఢిల్లీలో బిజిబిజిగా ఉన్నారు. సోమవారం పలువురు కేంద్రమంత్రులు అమిత్ షా, భూపేంద్రసింగ్ యాదవ్, అశ్విని వైష్ణవ్‌లను కలిసారు. మంగళవారం కూడా పలువురు కేంద్ర మంత్రులను ఈటల రాజేందర్ కలిసారు. కేంద్ర మంత్రులైన హర్దీప్‌సింగ్ పూరి, నితిన్ గడ్కారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పార్టీన ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌లను కూడా మర్యాదపూర్వకంగా కలిసారు. ఈటల వెంట మాజీ ఎంపి బిబి పాటిల్‌లు ఉన్నారు.



# సమాచార కమిషనర్ల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి. హైదరాబాద్, జూన్ 11:** ప్రధాన, రాష్ట్ర సమాచార కమిషనర్ల నియమకానికి రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈనెల 29లోపు దరఖాస్తులు పంపించాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలోనూ సమాచార కమిషనర్ల నియామకానికి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. గతంలో దరఖాస్తు చేసిన వారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదని సిఎస్ శాంతికుమారి స్పష్టం చేశారు.

# ఇంజినీర్లందరూ 25లోపు అఫిడవిట్ సమర్పించాలని చెప్పాం

## జస్టిస్ పిసి ఘోష్ ముందు 20 మందికిపైగా ఇంజినీర్ల హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 11:** మేడిగడ్డ సహా కాళేశ్వరం ప్రాజెక్టు ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై ఇంజనీర్లు అందరూ ఈనెల 25వ తేదీలోగా అఫిడవిట్లు దాఖలు చేయాలని విచారణ కమిషన్ చైర్‌పర్సన్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ తెలిపారు. విచారణ ప్రక్రియలో భాగంగా కమిషన్ ముందు మంగళవారం నాడు నీటిపారుదల శాఖకు చెందిన 20 మందికి పైగా ఇంజనీర్లు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల నిర్మాణం, నాణ్యతా నిర్వహణ, డ్యాం సెఫ్టీ ఇంజనీర్లు ఇందులో ఉన్నారు. డిజైన్లు, ఆధ్యయనాలు, గమనించిన అంశాలు, తీసుకున్న చర్యలు, తదితరాల గురించి ఇంజనీర్లను విచారణ చేశారు. కమిషన్ ముందు చెప్పిన అంశాలను అఫిడవిట్ల రూపంలో దాఖలు చేయాలని కమిషన్ ఇంజినీర్లను ఆదేశించింది. మూడు ఆనకట్టల బాధ్యతలు చూసిన ఇంజనీర్ల విచారణ జరుగుతోందని, ఇంజనీర్లు అందరినీ ఈనెల 25వ తేదీలోపు అఫిడవిట్ దాఖలు చేయాలని చెప్పారు. అఫిడవిట్ ద్వారా అయితే అన్ని అంశాలు రికార్డు అవుతాయని అన్నారు. బ్యారేజీల విషయంలో లెక్కలు ఎక్కడో తప్పినట్లు కనిపిస్తోందన్న జస్టిస్, లోపం ఎక్కడుంది? ఎవరి ప్రమేయమైనా ఉందా? అనే విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. బ్యారేజీల నిర్మాణంలో సమస్యలు రాకపోయి ఉంటే ప్రజలకు చాలా ఉపయోపడేదని పేర్కొన్నారు. లోపం ఎక్కడుంది. ఏం జరిగిందన్న విషయమై తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఎవరి ప్రమేయం అయినా ఉందా అని కూడా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు జస్టిస్ ఘోష్ తెలిపారు.

# ఫ్లైయాష్ తరలింపులో మంత్రి పొన్నం అక్రమాలకు పాల్పడుతున్నారు

## పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 11:** రామగుండం ఫ్లైయాష్ తరలింపులో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భారీగా అక్రమాలకు పాల్పడ్డారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. బూడిద తరలింపులో మంత్రి అదనంగా రోజుకు రూ.50 లక్షలు అక్రమంగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. ఓవర్ లోడ్‌తో వెళ్తున్న 13 లారీలను తానే స్వయంగా పట్టుకున్నట్లు తెలిపారు. రవాణా శాఖ అధికారులు రెండు లారీలను మాత్రమే సీజ్ చేసి చేతులు దులుపు కున్నారని విమర్శించారు. ఇంత జరుగుతున్నా ఎన్టీపిసి అధికారులు ఎందుకు చోద్యం చూస్తు న్నారని ప్రశ్నించారు. అవినీతికి పాల్పడే అందరి పేర్లు రెడ్ బుక్‌లో రాస్తున్నాం, మేం అధికారం లోకి వచ్చిననాడు అందరి బండారం బయట పెడతామన్నారు. అక్రమాలపై ఇప్పటికైనా ప్రభు త్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఏడు వికెట్ల తేడాతో కెనడాపై పాక్ గెలుపు



**న్యూయార్క్, జూన్ 11:** టి20 ప్రపంచకప్ టోర్నీలో పాకిస్థాన్‌తో తలపడిన కెనడా జట్టు ఘోరంగా ఓటమి చవిచూసింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన కెనడా జట్టు ఏడు వికెట్ల నష్టానికి నిర్ణీత 20 ఓవర్లలో 106 పరుగులు మాత్రమే చేసి ప్రత్యర్థి పాకిస్థాన్‌కు 107 పరుగుల లక్ష్యం విధించింది. తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన పాకిస్థాన్ జట్టు మూడువికెట్ల నష్టానికి 17.3 ఓవర్లలోనే 107 పరుగులు సాధించి లక్ష్యాన్ని ఛేదించింది. ఏడు వికెట్ల తేడాతో పాక్ గెలిచింది. కెనడా నిర్దేశించిన స్వల్ప ఛేదనలో పాకిస్థాన్ తొలి వికెట్‌పడింది. బాబర్ ఆజాం స్థానంలో ఓపెనర్‌గా వచ్చిన సయీం ఆయూబ్ ఆరుపరుగులకే ఔట్ అయ్యాడు. పేసర్ డిల్లాన్ హేలిగర్ ఓవర్‌లో శ్రేయాన్‌మొవ్వచేతికి దొరికాడు. సీనియర్ ఓపెనర్ మహ్మద్ రిజ్వాన్ కెప్టెన్ బాబర్ ఆజంలు క్రీజులో కొంతసేపు కొనసాగారు. పవర్‌ప్లేలో పాక్ స్కోరు 28/1గా నిలిచింది. ముందు కెనడా బ్యాటర్లను కట్టడిచేయడంలో పాక్ బౌలర్లు సఫలీకృతులయ్యారు. హ్యారిస్ రవూఫ్, మహ్మద్ ఆమిర్‌లు చెరో రెండు వికెట్లు తీసారు. నసీమ్‌షా షహీన్ ఆఫ్రిదిలు చెరోకవికెట్‌తీసారు. పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. జ.ట్టులో ఇఫ్తికర్ అహ్మద్ స్థానంలో సయీమ్ ఆయూబ్‌ను చేర్చి కెప్టెన్ జాగ్రత్తలు తీసుకున్నాడు. సూపర్8 దశకు వెళ్లాలంటే కెనడాపై గెలవాల్సిందే. అందుకే ఈమ్యాచ్‌లో అతికష్టం మీద కెనడాపై పాక్ నెగ్గింది. జట్టులో రిజ్వాన్ 53 పరుగులుచేసాడు. కెప్టెన్ బాబర్ ఆజామ్33 బంతుల్లో 33పరుగులుచేసి రాణించాడు. ఆయూబ్ ఆరు, ఫకర్ జమాన్ నాలుగు పరుగులేచేసి నిరాశపరిచారు. కెనడా బౌలర్లలో డిల్లాన్ హేలిగర్ రెండు వికెట్లు తీస్తేజెరేమీ గోర్డాన్‌ఒక వికెట్ తీసాడు. ఇప్పటివరకూ మూడు మ్యాచ్‌లు ఆడిన పాక్‌కు ఇదే తొలి విజయం. ఇంతకుముందు అమెరికా భారత్‌చేతిలో ఆజట్టు ఓడిపోయింది. ఈ విజయంతో పాక్‌తన సూపర్8 అవకాశాలను సజీవంగా నిలుపుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్‌చేసినకెనడా నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 106 పరుగులుచేసింది. ఓపెనర్ ఆరోన్ జాన్సన్ 52 పరుగులు, అర్ధశతకం బాదాడు. కలీం సనా13, సాద్‌బిన్ జాఫర్ 10 డిల్లాన్ హేలిగర్ తొమ్మిది పరుగులుచేసారు. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా మహ్మద్ ఆమిర్ ఎంపికయ్యాడు.

# పశుసంవర్ధక శాఖ సిఇఓ రాంచందర్‌నాయక్ బర్తరఫ్

## గొర్రెల స్కాం ఎఫెక్ట్

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన గొర్రెల కొనుగోలు, పంపిణీ స్కాంలో వారం రోజుల క్రితం అరెస్టయిన పశు సంవర్ధక శాఖ సీఈఓ, ఎండి సభావత్ రాంచందర్ నాయక్‌ను ఉద్యోగం నుంచి భర్తరఫ్ చేశారు. ఈ మేరకు సర్కారు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఆరు నెలల క్రితం వెలుగు చూసి న ఈ స్కాంలో మొత్తం పది మంది నిందితులుగా గుర్తించిన ఎసిబి ఇందులో మొదట నలుగురిని, ఆ తరువాత రాంచందర్ నాయక్‌తో పాటు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ మాజీ ఓఎస్‌డి కల్యాణ్ కుమార్‌ను అరెస్టు చేయడం తెలిసిందే. వీరిద్దరిని ఎసిబి అధికారులు ప్రస్తుతం కస్టడీలోకి తీసుకుని విచారిస్తుండడం విది తమే. వీరి కస్టడీ బుధవారంతో ముగియనుంది. గొర్రెల స్కాంపై ఓవైపు ఎసిబి విచారణ సాగుతుండగానే మరోవైపు పశు సంవర్ధక శాఖ సీఈఓ, ఎండి సభావత్ రాం చందర్ నాయక్‌ను ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేయడం గమనార్హం.

# ఆరు నెలలైనా అమలుకాని హామీలు

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాసిన ఏలేటి

## లోకసభ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారు

## బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్,నజూన్ 11, ప్రభాతవార్త:** ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించి ఆరు నెలలు అయిందని, లోకసభ ఎన్నికల కోడ్ కూడా ముగిసిందని, ఇకనైనా సాకులు మాని, మీరు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డికి రాసిన బహిరంగ లేఖను విడుదల చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు కోసం కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రధాన హామీలను ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని పిసిసి చీఫ్‌గా అప్పుడు రేవంత్‌రెడ్డి మాట ఇచ్చారని, ఇప్పుడు ఆ మాటను మరిచిపోయారని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి సిఎంగా బాధ్యతలు చేపట్టి 99 రోజులకు పార్లమెంటుఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో ఎలక్షన్ కోడ్ కారణంగా హామీల అమల సాధ్యపడటం లేదన్నారు. ఇప్పుడు ఎన్నికల కోడ్ ముగిసిందని, మీరు అధికారంలోకి వచ్చి కూడా ఆరు నెలలు అయిందన్నారు. కానీ మీరు ఇచ్చిన 420 హామీల్లో ప్రధాన అంశాలు మాత్రం ఎప్పటి నుంచి అమలు చేస్తారనే స్పష్టత ఇవ్వకపోవమంటే మీకు ఓట్లు వేసి అధికారాన్ని అప్పగించిన ప్రజలను మోసం చేయడం కాదా అంటూ ప్రశ్నించారు.



రైతులకు రెండు లక్షల రూపాయల వరకున్న పంటరుణాలను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2023 డిసెంబరు 9వ తేదిన ఏకకాలంలో మాఫీ చేస్తామన్న మాటను నిలబెట్టుకోకుండా మాట తప్పి అన్నదాతలను మోసం చేశారన్నారు. దీంతో లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని గ్రహించి ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘిస్తూ రుణమాఫీ హామి అమలును ఆగస్టు 15కు వాయిదా వేసి రైతన్నల నమ్మకాన్ని కోల్పోయారన్నారు. ఫలితంగా లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ భంగపడిందన్నారు.

ప్రధానంగా రైతులతో పాటు వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత, నిరుద్యోగుల వంటి పలు వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు జాడే కనిపించడం లేదని మహేశ్వర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం క్యాంపు ఆఫీసులో ప్రతిరోజు ప్రజా దర్బారు అన్న హామీల అటకెక్కింది. ప్రజా దర్బార్ మొక్కుబడి తంతుగా సాగుతోందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జగిగిన కాళేశ్వరం కుంభకోణంపై న్యాయ విచారణ జరుగుతోందని, సరే మరి ధరణి పోర్టల్ ద్వారా అక్రమాలు జరిగియా లేదా జరిగితే అందుకు బాధ్యులపై చర్యలేవి, పౌర సేవల హక్కుల చట్టం తీసుకోస్తామని, కానీ దాని ఊసే లేదు, పథకాలు అమలు కోసం వాలంటరీ వ్యవస్తను ఏర్పాటు చేస్తామని కానీ అలాంటికదలికే లేదన్నారు. మీరిచ్చిన 420 హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి వేళ్ల మీద లెక్కించదగిన కొన్నింటిపై మాత్రమే మీ సర్కారు దృష్టి సారించిందిదన్నారు.

# చంద్రబాబు ప్రమాణస్వీకారానికి కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,నజూన్ 11, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ విజయవాడకు వెళ్లనున్నారు. మంగళవారం సాయంత్రం విజయవాడకు వెళ్లిన బండి సంజయ్‌కుమార్, బుధవారం ఉదయం ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం తిరిగి ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు.

# స్టేట్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్‌గా రవీందర్‌రావు

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ (టెస్కాబ్) ఛైర్మన్‌గా ఎం రవీందర్‌రావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే వైస్ ఛైర్మన్‌గా కె కుర్మ సత్తయ్యకు అవకాశం కల్పించింది. కాగా రవీందర్‌రావు వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసిబి) ఛైర్మన్‌గాను, సత్తయ్య హైదరాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ రాష్ట్ర ఛైర్మన్ కె రవీందర్‌రావు, వైఎస్ ఛైర్మన్ జి మహేం దర్‌రెడ్డి రాజీనామా చేయడంలో ఈ పదవులకు ఖాళీ ఏర్పడింది.

# హుందాతనం, క్రమశిక్షణ కోల్పోయిన ఎన్నికలు

## ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్ ఆవేదన



**న్యూఢిల్లీ, జూన్ 11:** లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కడా హుందాతనం, క్రమశిక్షణ అనుసరించలేదని ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్‌భగవత్ ఆవేదన వ్యక్తంచేసారు. అలాగే ఆధునిక టెక్నాలజీని తప్పుడు మార్గంలో వినియోగించేందుకే ఆసక్తి చూపించారని, దేశంలో ఇలాంటి పరిణామాలు మంచిది కాదని ఆయన అన్నారు. సామాజిక అసమానతలను తెరపైకి తెస్తూ ఎవరికి వారు యధేచ్ఛగా విమర్శల దాడులు చేసుకున్నారని, ఈతరుణంలో ఆర్‌ఎస్‌ఎస్‌ను కూడా ఈ వివాదంలోకి లాగారన్నారు. టెక్నాలజీ విని యోగం వల్లనే ఇలాంటి అనర్థాలు వస్తున్నా యన్నారు. ప్రతిపక్షం ప్రతిపక్షంలా కాకుండా ఒకవైపే వెళుతోందని, అదే రాచమార్గంగా భావిస్తున్నాయన్నారు. ఈశాన్యరాష్ట్రం మణిపూం లోని పరిస్థితిపై మొట్టమొదటిసారి భగవత్ నోరువిప్పారు. యేడాదికాలంగా మణిపూర్ శాంతి కోరుకుంటున్నదని, హింసను తక్షణమే కట్టడి చేయాలని, ప్రాధాన్యతాక్రమంలో శాంతిని నెలకొల్పాలని సూచించారు. పార్లమెంటులో కొంతమేర సామరస్యం పాటించాల్సి ఉందని, పోటీ తత్వం మంచిదే కాని, అది రానురాను యుద్ధంగా మారకూడదన్నారు. ఎన్నికల ప్రక్రియ అంటేనే ఒక ఏకాభిప్రాయసాధనకు జరిగే కసరత్తు లాంటిదన్నారు. గడచిన పదేళ్లకాలంలో భారత్‌లో జరిగిన ఆర్థికవృద్ధిని ఆయన ప్రశంసించారు. సైన్స్, టెక్నాలజీ, విద్యాపరంగా విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. ప్రతి సవాలును ఎదుర్కొన్న భారత్ అన్ని కష్టనష్టాలను అధిగమించిందన్నారు. కుటుంబ విలువలను పరిరక్షించాలని, ప్రతి కుటుంబం కూడా కొంతసమయం వారి సొంతవారి కోసం కేటాయిం చాలని, వారంలో ఒక్కరోజు అయినా సరే సమష్టిగా సహపంక్తి భోజనాలు చేయాలని భగవత్ సూచించారు.

# 'వరదరాజు గోవిందం' ప్రీరిలీజ్



సింహరాశి, శివరామరాజు, ఎవడైతే నాకేంటి లాంటి సూపర్ హిట్ సినిమాలకు దర్శకత్వం వహించిన వి సముద్ర తాజాగా రవి జంగు హీరోగా ప్రీతి కొంగన హీరోయిన్‌గా శివమహాతేజ ఫిలిమ్స్, వి.సముద్ర మూవీస్ బ్యానర్లపై విజయలక్ష్మి సమర్పణలో వి.సాయి అరుణ్ కుమార్ నిర్మాతగా 'వరదరాజు గోవిందం' చిత్రాన్ని రూపొందిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈచిత్రం ఆగస్టులో రిలీజ్‌కు సిద్ధం అవుతోంది. కాగా ఈ చిత్రం టీజర్ రిలీజ్ కార్యక్రమం చిత్ర ప్రముఖులు, శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ హీరో సుమన్, నటుడు శుభలేఖసుధాకర్, హీరో రవిజంగు, హీరోయిన్ ప్రీతి కొంగన, ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహరావు, ముప్పలనేని శివ, చంద్రమహేష్, రవికుమార్ చౌదరి, శివనాగు, నగేష్ నారదాసి, గోసంగి సుబ్బారావు, అమ్మరాజశేషర్ నిర్మాతల మండలి తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ నిర్మాత కెకె రాధ మోహన్ మాట్లాడుతూ, 'మా బ్యానర్లో ఫస్ట్ మూవీ సముద్రతో అధినేత ఫిల్మ్‌తీశాను. అక్కడ నుంచి ఇప్పటి వరకు 14 సినిమాలు నిర్మించాను. సముద్రకి సినిమా అంటే ఫ్యాషన్, కసి. సముద్రతో మా సంస్థలో ఇంకో సినిమా చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. హీరో సుమన్ మాట్లాడుతూ, సినిమా హిట్ అవ్వాలని బలంగా కోరుకుంటే అది కచ్చితంగా జరుగుతుంది. ఇక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరూ సముద్ర మీద ప్రేమతో వచ్చారు. అందరూ సినిమా హిట్ అవ్వాలని దీవించారు. అది గ్యారెంటీగా హిట్ అవుతుంది. ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రలో నటించాను. అలు పెరుగని శ్రామికుడిలా సముద్ర ఎప్పుడూ సెట్లో నవ్వుతూ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించాడు అన్నారు. శుభలేఖ సుధాకర్ మాట్లాడుతూ, 'భగవత్ గీత అంటే భారతదేశం.. భారతదేశం అంటే భగవత్ గీత అదే ఈ సినిమా ముఖ్య ఉద్దేశం. ఈ చిత్రంలో ఒక ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేశాను. సముద్ర అత్యద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు అన్నారు. దర్శక నిర్మాత వి.సముద్ర మాట్లాడుతూ కృష్ణుడు బ్యాక్ డ్రాప్‌లో ఈ చిత్రాన్ని రూపొందించాం. ఎన్‌టిఆర్, రవితేజ లాగా హీరో రవిజంగు ఫుల్ ఎనర్జిటిక్‌గా చేశాడు. హీరోయిన్ ప్రీతిచక్కగా కోపరేట్ చేస్తూ అద్భుతంగా చేసింది అన్నారు. కేయల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, ఇప్పుడొచ్చే సినిమాలు అన్నీ కాస్ట్ ఫెయిల్యూర్స్ అవుతున్నాయి. అదికాకుండా చూసుకుంటే బాగుంటుంది. సముద్రకి 24 క్రాఫ్ట్స్ మీద మంచి పట్టుంది. వేస్టేజీ లేకుండా సినిమా తీసే దర్శకుడు సముద్ర అన్నారు. హీరో రవి జంగు మాట్లాడుతూ, హిందీ, హర్యానా, అస్సోంలలో మూవీస్ చేశాను. తెలుగులో సినిమా చేయాలని నా డ్రీమ్. సముద్రగారు నన్ను నమ్మి ఈ సినిమాలో అవకాశం ఇచ్చారు అన్నారు. హీరోయిన్ ప్రీతి కొంగన మాట్లాడుతూ, ఈ చిత్రం లో మంచి క్యారెక్టర్ చేశాను. ఇంత మంచి ఛాన్స్ ఇచ్చిన సముద్ర గారికి థాంక్ అన్నారు.

# తెలుగు ఆడియన్స్‌కు చేరువగా 'మహారాజ'

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మోస్ట్ ప్రెస్టీజియస్ 50వ మైల్‌స్టోన్ మూవీ 'మహారాజ' రిలీజ్‌కి రెడీ అయ్యింది. నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో ఫ్యాషన్ స్టూడియోస్, ది రూట్ బ్యానర్స్‌పై సుధన్‌సుందరం, జగదీష్ పళనిసామి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అనురాగ్ కశ్యప్ పవర్‌ఫుల్ రోల్‌లో నటించారు. విజయ్‌సేతుపతికి ఇది 50వ సినిమా కావడంతో మెమరబుల్ హిట్ అందించడం కోసం దర్శకుడు చాలా కేర్ తీసుకున్నాడు. నిర్మాతలు ఈ ప్రాజెక్టని హ్యూజ్ బడ్జెట్‌తో లావిష్‌గా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేశాయి. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఎన్‌విఆర్ సినిమా ఈ మూవీని ఏపీ, తెలంగాణలలో మ్యాసీవ్‌గా రిలీజ్ చేయనుంది. ఈ సినిమా జూన్ 14న థియేట్రికల్ రిలీజ్ కానున్న నేపథ్యంలో గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్‌లో హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. రామోజీరావుకి అంజలి ఘటిస్తున్నాను. ఆయన మృతి ఎంతో బాధ కలిగించింది. హైదరాబాద్‌తో కంటే రామోజీ ఫిల్మ్‌సిటీతోనే నాకు మెమొరిస్ ఉన్నాయి. 2005లో ధనుష్ సినిమా కోసం తొలిసారి ఫిల్మ్‌సిటీకి వెళ్లాను. సినిమాకు సంబంధించి ఏం కావాలో అవన్నీ ఫిల్మ్‌సిటీలో కనిపించడం చూసి స్టన్ అయిపోయాను. ఎన్నో సంవత్సరాలుగా ఎంతో మంది దర్శకులు మంచి సినిమాలు తీస్తున్నారంటే అందులోని సదుపాయాలే కారణం. రామోజీరావు విజన్‌కు ఫిల్మ్‌సిటీనే నిదర్శనం. సినిమా పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు కృతజ్ఞతలు. పిజ్జా ప్రమోషన్స్‌కి ఇక్కడికి వచ్చాను. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ హైదరాబాద్ ప్రమోషన్స్‌కి రావడం ఆనందంగా వుంది. మహారాజ 50వ సినిమా. ఈ సినిమాపై చాలా కాన్ఫిడెన్స్‌తో వున్నాం. ఈ సినిమాని చాలా మందికి చూపించాం. చూసిన అందరికీ నచ్చింది. తెలుగు ప్రేక్షకులందరూ సినిమాని ఇష్టపడతారనే నమ్మకం వుంది. జూన్ 14న సినిమా విడుదలౌతుంది. తప్పకుండా అందరూ థియటర్స్‌కి వచ్చి సినిమాని చూడాలి' అని కోరారు. హీరోయిన్ మమతామోహన్‌దాస్ మాట్లాడుతూ.. తమిళ్‌లో కొంత బ్రేక్‌తర్వాత చేస్తున్న సినిమా ఇది. ఈ సినిమా భాగంకావడం గర్వంగా వుంది. చాలా మంచి స్క్రిప్ట్ ఇది. యూనిక్ స్క్రీన్‌ప్లే. ఇలాంటి సినిమా ఈ మధ్యకాలంలో చూడలేదు. ఆడియన్స్‌కి ఒక డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. సేతుకి నేను పెద్ద ఫ్యాన్‌ని. ఆయనతో వర్క్ చేయడం ఆనందంగా వుంది. డైరెక్టర్ నితిలన్ సామినాథన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మాది చిత్తూరు పక్కన చిన్న విలేజ్. చిన్నప్పటి నుంచి చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున ఇలా అందరి సినిమాలు చూస్తూ పెరిగాను. విజయ్‌సేతుపతి యాభైసినిమాతో మీ అందరినీ కలుసుకోవడం ఆనందంగా వుంది. ప్రేక్షకులు సినిమా అటలే చాలా ఇష్టం, ఫ్యాషన్. ఎన్వీ ప్రసాద్‌గారితో పాటు అందరికీ థాంక్స్' చెప్పారు. అభిరామి మాట్లాడుతూ, చాలా ఏళ్ల తర్వాత తెలుగు సినిమాతో ఇక్కడి రావడం ఆనందంగా వుంది. మంచి కథ, మాస్ ఎలిమెంట్స్, ప్రేక్షకుడికి కావల్సిన అన్ని అంశాలు ఇందులో వున్నాయి. అన్నింటికి మించి విజయ్‌సేతుపతి వున్నారు. డైరెక్టర్ అద్భుతంగా తీశారు అన్నారు.

ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌లో హీరో విజయ్‌సేతుపతి




# 14న 'రాజధాని రౌడీ'



సంతోష్ ఎంటర్‌టైన్మెంట్ పతాకంపై నిర్మాత సంతోష్‌కుమార్ నిర్మాణంలో, సంచలన విజయం సాధించిన కెజియఫ్ ఫేమ్ హీరోగా, షీనా హీరోయిన్‌గా, కె.వి రాజు దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'రాజధాని రౌడీ' ఈ చిత్రం జూన్ 14న విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా నిర్మాత సంతోష్‌కుమార్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు, మద్యపానం బారినపడి, నలుగురు యువకులు తమ జీవితాల్ని ఎలా నాశనం చేసుకున్నారు అనే కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'రాజధాని రౌడీ' వినోదానికి, సందేశాన్ని జోడించి రూపొందిన చిత్రమిది. చెడు పరిణామలను ఎత్తి చూపుతూ, ఆలోచనల రేకెత్తించే ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్ పోలీస్ ఆఫీసర్‌గా అద్భుతమైన నటన ప్రదర్శించారు. ముమైత్‌ఖాన్ తన అందాలతో కనువిందు చేస్తారు. అర్జున్‌జన్య అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఇలాంటి మంచి చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నందుకు గర్వంగా వుంది. అత్యధిక థియేటర్లలో ఈ నెల 14న విడుదల చేస్తున్నాం. తెలుగు ప్రేక్షకులందరు ఈ చిత్రాన్ని విజయవంతంచేయాలని కోరుకుంటున్నా అన్నారు.



# ఎమ్4ఎమ్ టీజర్ రిలీజ్

సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ జానర్ సినిమాలకు ఇప్పుడు థియేటర్, ఓటీటీలో మంచి ఆదరణ లభిస్తోంది. దర్శక నిర్మాత మోహన్ వడ్లపట్ల ఎమ్4ఎమ్ (మోటివ్ ఫర్ మర్డర్) అనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ మూవీ టీజర్‌ను ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ఎమ్4ఎమ్ టీజర్‌ను అమెరికాలో లాంచ్ చేశారు. టీజర్‌తో చిత్రంపై అందరిలోనూ అంచనాలను అమాంతం పెంచేశారు. సంబీత్ ఆచార్య, జోశర్మ జంటగా నటించిన ఎమ్4ఎమ్ (మోటివ్ ఫర్ మర్డర్) టీజర్‌ను గమనిస్తుంటే హై స్టాండర్డ్ విజువల్స్‌తో, క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో అందరినీ ఆకట్టుకునేలా కనిపిస్తోంది. కాలిఫోర్నియా ఫ్రీమాంట్‌లో ఉన్న సినీలాంచ్ సినిమాస్ వెండి తెరపై ప్రముఖ నిర్మాత డిస్ట్రిబ్యూటర్ దిల్‌రాజు విడుదల చేసి అభినందించారు. టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందని, ప్రేక్షకులకు రీచ్ అవుతుందని చిత్ర యూనిట్‌ని అభినందించారు. ఇక ఈ టీజర్‌లో సంబీత్ యాక్షన్, జోశర్మ గ్లామర్ ప్లస్ యాక్టింగ్ హైలెట్ అవుతోంది. వీరిద్దరి పర్ఫామెన్స్, సినిమాలోని థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటాయని, జో శర్మ యాక్షన్ మరింత అట్రాక్షన్‌గా నిలవనున్నట్లు టీజర్ చెబుతోంది. ఎమ్4ఎమ్ చిత్రాన్ని మోహన్ మీడియా క్రియేషన్స్ పతాకంపై అమెరికన్ కంపెనీ మెక్‌విన్ గ్రూప్‌తో కలిసి నిర్మించింది. త్వరలోనే ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళం ఐదు భాషల్లో విడుదలకు సిద్ధం కానుంది.

# 'కల్కి 2898 ఎడి' ట్రైలర్

మోస్ట్ ఎవైటెడ్ ఆఫ్ కమింగ్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898ఎడి', మ్యాసీవ్ అంచనాలతో ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న ట్రైలర్ రిలీజ్ అయ్యింది.'కల్కి 2898 ఎడి' సినిమాటిక్ యూనివర్స్‌ని ఎక్స్‌ట్రార్డినరీ పరిచయం చేస్తూ రెండు నిమిషాల యాభై ఒక్కసెకన్ల నిడివి గల ట్రైలర్ ప్రేక్షకులను ఇండియన్ మైథాలజీ వరల్డ్‌లోకి తీసుకెళ్లింది. ఎక్సయిట్మెంట్‌ని మరింతగా పెంచుతూఫ్యూజర్ వెహికల్, బెస్ట్ ఫ్రెండ్ 'బుజ్జి'తో ప్రభాస్ తన పవర్- ఫ్యాక్డ్ యాక్షన్, కెమిస్ట్రీతో అదరగొట్టారు. ట్రెయిలర్ హోరిజోన్‌లో 'నయా యుగ్' (కొత్త యుగం) రాబోయే బాటిల్ గురించి రిఫరెన్స్‌లతో నిండి ఉంది. పవర్ - ప్యాక్ట్ డైలాగ్‌లు, అద్భుతమైన బీజీఎం, టాప్ క్లాస్ విఎఫ్ఎక్స్‌తో, 'కల్కి 2898 ఎడి' ట్రైలర్ ప్రేక్షకులు ఆడ్రినలిన్ - ఫ్లూయిడ్‌తో కూడిన సినిమాటిక్ జర్నీని హామీ ఇస్తుంది. ప్రతి అంశంలోనూ అద్భుతం అనిపిస్తూ, బెస్ట్ ఇంటర్ నేషనల్ సినిమా ఎక్స్‌పీరియన్స్‌ని అందిస్తూ, ట్రైలర్ రిలీజ్ సందర్భంగా దర్శకుడు నాగ్‌అశ్విన్ మాట్లాడుతూ 'ఈ రోజు నా మనసు చాలా ఎమోషన్స్‌తో నిండి ఉంది. ఒక ఫిల్మ్ మేకర్స్‌గా ఇండియాన్ మెథాలజీ, సైన్స్‌ఫిక్షన్ పట్ల నాకు చాలా ఫ్యాషన్. 'కల్కి 2898 ఎడి'లో ఈ రెండు ఎలిమెంట్స్‌ని మెర్జ్ చేయడం మా ఆర్టిస్ట్‌లు టీం అద్భుతమైన ప్రతిభ అంకితభావం వల్ల సాధ్యమైంది. ఈ కలని సాకారం చేసుకోవడానికి మాకు సమయం పట్టింది. మా నిర్మాతలు, స్టార్‌కాస్ట్ నుంచి అద్భుతమైన క్రియేటివ్ మైండ్స్,'కల్కి 2898 ఎడి' మొత్తం సిబ్బంది, ప్రతి ఒక్కరి ఈ చిత్రానికి ప్రాణం పెట్టి పని చేశారు. ఈ ట్రైలర్ తెలుగు ప్రేక్షకులను, యావత్ దేశాన్ని గర్వించేలా చేస్తోందని, సినిమాకోసం వారిని ఎక్సయిట్ చేసేలా ఉంటుందని మేము ఆశిస్తున్నాము' అన్నారు. జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



నిధి అగర్వాల్ నయా లుక్



# రవితేజ 75వ చిత్రం పూజా కార్యక్రమం

మాస్ మహారాజా రవితేజ ఎందరో ఔత్సాహిక దర్శకులకు, నటీనటులకు స్ఫూర్తి. తన ప్రత్యేకమైన కామెడీ టైమింగ్, మాస్ యాటిట్యూడ్, విలక్షణమైన డైలాగ్ డెలివరీ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. స్వయంకృషితో స్టార్‌గా ఎదిగిన రవితేజ, యువప్రతిభను ప్రోత్సహించడంలో ఎప్పుడూ డెలివరీతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. స్వయంకృషితో స్టార్‌గా ఎదిగిన రవితేజ, యువప్రతిభను ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటారు. అలా యువ దర్శకులతో పనిచేసి పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలను, గుర్తుండిపోయే పాత్రలను అందించారు. తెలుగు చిత్రసీమలో అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాతో కలిసి రవితేజ 75వ చిత్రాన్ని ప్రొడక్షన్ నంబర్ 28గా నిర్మిస్తోంది. యువ రచయిత భాను భోగవరపు ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మాస్ మహారాజా రవితేజ పేరు వినగానే గుర్తొచ్చేది మాస్, కామెడీ. తనదైన మాస్ యాటిట్యూడ్, కామెడీ టైమింగ్‌తోనే ఆయన ఎందరో అభిమానులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు రవితేజ తన 75వ చిత్రంలో హాస్యంతో కూడిన మాస్‌పాత్రలో కనిపించనున్నారని చిత్రబృందం వెల్లడించింది. వినోదంతో కూడిన పూర్తిస్థాయి మాస్ పాత్రలో రవి తేజను చూడాలని అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంతో అభిమానుల కోరిక నెరవేరుతుందని చిత్రం బృందం హామీ ఇచ్చింది. బ్లాక్‌బస్టర్ చిత్రం'వాల్తేరు వీరయ్య'కి మాటల రచయితగా, మరో బ్లాక్‌బస్టర్ 'సామజవరగమన'కు కథ, స్క్రీన్‌ప్లే రచయితగా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. భాను బోగవరపు. నందమూరి భాలకృష్ణ కథనాయకుడిగా తెరకెక్కుతోన్న 'ఎన్‌బికె 109'కి సంభాషణలు అందిస్తున్నారు. ఇలా రచయితగా అనతికాలంలోనే తనదైన ముద్ర వేసిన భాను బోగవరపు, ఇప్పుడు రవితేజ కెరీర్‌లో ఓ మైలురాయి లాంటి ఈ చరిత్రలో దర్శకుడిగా మారుతున్నారు. ఈ చిత్రంతో అదిరిపోయే మాస్ ఎంటర్‌టైనర్ అందించడానికి సిద్ధమవుతున్నారు. ఈ సినిమాలో యువసంచలనం శ్రీలీల కథనాయికగా నటిస్తోంది. రవితేజ - శ్రీలీల జోడి గతంలో 'ధమాకా'తో బ్లాక్ బస్టర్ హిట్ అందించారు. అలాగే 'ధమాకా' విజయంలో కీలకపాత్ర పోషించిన సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు విధు అయ్యన్న ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భాను కథ - కథనం అందించిన ఈ చిత్రానికి నందు సవిరిగాన సంభాషణలు రాస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్రానికి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. జూన్ 11వ తేదీన ఉదయం 07: 29 గంటలకు పూజా కార్యక్రమంతో మేకర్స్ అధికారికంగా ఈ చిత్రాన్ని ప్రారంభించారు. ముహుర్తపు షాట్‌కి శ్రీలీల క్లాప్ కొట్టగా, భాను బోగవరపు దర్శకత్వం వహించారు. నేటి నుంచే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. తారాగణం: రవితేజ, శ్రీలీల, కథ, కథనం, దర్శకత్వం: భాను బోగవరు, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య, సంగీతం: భీమ్స్‌సిసిరోలియో, ఛాయాగ్రహణం: విధుఅయ్యన్న, కూర్పు: నవీన్ నూలి, సంభాషణలు: నందు సవిరిగాన, కళ: నాగేంద్ర తంగాల, పిఆర్‌ఒ: లక్ష్మీవేణుగోపాల్, బ్యానర్: సితార ఎంటర్‌టైనర్‌మెంట్.



# 'నేను-కీర్తన' మంచి బ్లాక్ బస్టర్

చిమటా రమేష్‌బాబు హీరోగా, స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'నేన కీర్తన' ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. సంచన దర్శకుడు - నిర్మాత సాయిరాజేష్. ఈ చిత్రంలోని 'సీతాకోకై ఎగిరింది మనసే' గీతం లిరికల్ వీడియోను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'నేను -కీర్తన'లో సక్సెస్ కళ కులుమనాలిలో చిత్రీకరించిన పాట చాలా బాగుంది. చిమటా రమేష్‌బాబుకి దర్శకుడిగా, హీరోగా ఉజ్వల భవిష్యత్ ఉందనిపిస్తోంది' అన్నారు. చిమటా ప్రొడక్షన్స్ పతాకంపై చిమటా రమేష్‌బాబు('సి.ఎస్.ఎ) సమర్పణలో చిమటా లక్ష్మీకుమారి నిర్మించిన చిత్రం 'నేను - కీర్తన' 'ఎంతో బిజీ షెడ్యూల్‌లో సైతం తమకోసం సమయాన్ని కేటాయించిన సాయిరాజేష్‌కు హీరో కమ్ డైరెక్టర్ చిమటా రమేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. నేను -కీర్తన' చిత్రాన్ని అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని' దర్శకుడు చిమటా రమేష్‌బాబు అన్నారు. మల్టీ జోనర్ ఫిల్మ్‌గా తెరకెక్కి సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫస్ట్ కాపీతో సిద్ధంగా ఉన్న 'నేను కీర్తన' చిత్రానికి బిజినెస్ పరంగానూ మంచి క్రేజ్ ఏర్పడింది. కులుమనాలిలో చిత్రీకరించిన పాటలతోపాటు.. ఆరు రోప్‌ఫైట్స్ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తాయని చిత్ర బృందం చెబుతోంది. ఈ చిత్రం విడుదల తేదీ అతిత్వరలో ప్రకటించనున్నారు. సంధ్య, జీవా, విజయరంగరాజు, జబర్దస్త్ అప్పారావు, జబర్దస్త్ సన్నీ, రాజ్‌కుమార్, ఇతర ముఖ్యపాత్రలు పోషించిన ఈ చిత్రానికి పి.ఆర్‌ఓ : ధీరజ్ - అప్పాజీ, డి.ఐ : భానుప్రకాష్, వి.ఎఫ్.ఎక్స్ : నవీన్, ఎస్.ఎఫ్. ఎక్స్: ఎ. నవీన్‌రెడ్డి, పోరాటాలు : నూనెదేవరాజ్, నృత్యాలు : అమిత్‌కుమార్ - సి.హెచ్. ఆర్. పాటలు : సి.హెచ్.ఆర్ - అంచల నాగేశ్వర రావు - శ్రీరాములు, సంగీతం : ఎం ఎల్.రాజా, ఛాయాగ్రహణం : కె.రమణ, కూర్పు : వినయ్‌రెడ్డి బండారపు, సమర్పణ : చిమటాజ్యోతిర్మయి (యు.ఎస్.ఎ), నిర్మాత : చిమటాలక్ష్మికుమారి, రచన - దర్శకత్వం : చిమటా రమేష్ బాబు (సి.హెచ్.ఆర్).

దర్శక నిర్మాత సాయి రాజేష్



# నిర్లక్ష్యం చేయొద్దు !



మహిళలు ప్రతి ఉదయం వ్యాయామంలో భాగంగా అరగంటసేపు పరుగుపెడతారు. అయితే తరచూ కీళ్లనొప్పి వస్తుండటంతో వైద్యులను సంప్రదిస్తే చికిత్స తప్పనిసరైంది. పరుగు పెట్టేటప్పుడు మనం చేసే కొన్ని పొరపాట్లవల్ల ఆరోగ్యానికి బదులుగా మరిన్ని అనారోగ్యాలు చుట్టుముట్టే ప్రమాదం ఉందని నిపుణులు. హెచ్చరిస్తున్నారు. కాబట్టి కొన్ని జాగ్రత్తలతో వీటి నుంచి తప్పించుకోవచ్చని చెబుతున్నారు. అవేంటో చూద్దాం.

★ పరుగుపెట్టడం ఆరోగ్యానికి మంచిదే కదా, అటువంటప్పుడు అనారోగ్యాలేంటి అనుకోకూడదు. వేగంగా పరుగెట్టేటప్పుడు కొన్నిసార్లు చీలమండ బెణకడం, ఒత్తిడి పెరగడంవంటి సమస్యలకు గురవుతుంటాం. కాబట్టి జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి. కొంచెం నొప్పే కదా.. పరుగు పెడుతుంటే అదే తగ్గుతుందనుకుంటే క్రమేపీ కండరాల అసమతుల్యత మొదలవుతుంది. ఇది దీర్ఘకాల సమస్యగా మారి, వెన్నునొప్పికి దారి తీస్తుంది.

★. చాలామంది రన్నర్లు ఓవర్‌స్ట్రైట్ రన్నింగ్‌గా అడుగులు దూరంగా వేస్తూ పరుగుపెడుతుంటారు. దీనివల్ల మోకాలిపై ఒత్తిడి పెరుగుతుంది. ఇది మోకాళ్లతోపటు చీలమండపైనా చెడు ప్రభావం పడేలా చేస్తుంది. కాలక్రమేణా ఉండాలంటే వేగంగా నడిచినా లేదా పరుగు పెట్టినప్పుడైనా అడుగుల మధ్య సహజమైన దూరాన్ని పాటించడం మంచిది.

★ అధికబరువు తగ్గాలనీ, లేదా నిత్యం వ్యాయామం ఆరోగ్యకరమనే నియమాన్నీ పాటించడానికి పరుగుపెడుతుంటాం. అటువంటి సమయంలో కొన్నిసార్లు అసౌకర్యంగా అనిపిస్తుంటుంది. పాదాలవద్ద బెణికినట్లు లేదా కీళ్ల వద్ద చిన్నగా నిప్పి మొదలవుతుంది. ఇటువంటివాటిని నిర్లక్ష్యం చేయకూడదు. నొప్పిని విస్మరించడానికి ప్రయత్నిస్తూ పరుగును కొనసాగించకూడదు. ఈ తీవ్రత పెరిగి కీళ్లకు సంబంధించిన అనారోగ్యాలు మొదలవుతాయి. మన శరీరం చెప్పేదానినన వినడం, వైద్యసలహా తీసుకోవడం మంచిది.

★ వ్యాయామానికే కాదు, పరుగు పెట్టే ముందు కూడా వార్మ్-అప్ తప్పనిసరి. లేదంటే కీళ్లగాయాలు మొదలవుతాయి. పరుగుపెట్టేటప్పుడు ఎటువంటి సమస్యలు తలెత్తకూడా సౌకర్యంగా ఉండాలంటే ముందుగా ఓ పది నిమిషాలపాటు వార్మ్-అప్ చేయాలి. దీనివల్ల కీళ్లు, పాదాలపై ఒత్తిడి కలగనివ్వకుండా, అలాగే పరుగుపెట్టడానికి కండరాలు కీళ్లను సిద్ధం చేస్తాయి.

★ పరుగెత్తేటప్పుడు సౌకర్యంగా ఉండటానికి మనం ధరించే బూట్లు కూడా సహకరించాలి. బిగుతైన పాదరక్షలు కీళ్లపై ఒత్తిడి పెంచుతాయి. ఫ్లాట్‌గా ఉండేవాటిని ఎంచుకోవాలి. నిపుణుల సూచనలు తీసుకుంటే పరుగు మన ఆరోగ్యాన్ని పరిరక్షిస్తుంది.

# ప్రతిష్ఠాత్మక వేదికపై పేదింటి అమ్మాయి



**పేరున్న తారలు, ప్రముఖ డిజైనర్లు రూపొందించిన దుస్తులు వేసుకొని రెడ్‌కార్పెట్‌పై నడవడం.. కేన్స్‌లో కనిపించే సన్నివేశమే ఇది. అలాంటి ప్రతిష్ఠాత్మక వేదిక మీదకి ఓ పేదింటి అమ్మాయి వెళ్లడం మాట అటుంచితే.. డిజైనర్‌గా మెరవడం ఊహించగలమా? నాన్సీ త్యాగి దాన్ని నిజం చేసి చూపించింది. అందుకే ఈమెవరా అని సామాన్యులూ, తారలతోపాటు విదేశీయులూ వెదికేస్తున్నారు. ఇంతకీ ఎవరీ అమ్మాయి?**

ఓ రోజు ఉదయాన్నే నిద్రలేచి ఆతృతగా ఫోన్ చెక్ చేసుకుంటోంది నాన్సీ ఒక్క ఫాలోయర్ అయినా పెరిగారేమో చేద్దామని ఆశ. ఆ సంఖ్య పెరగలేదు కానీ.. తిడుతూ మెసేజులొచ్చాయి. నీ మొహమెప్పుడైనా అద్దంలో చూసు కున్నావా? అచ్చం అస్థిపంజరంలా ఉన్నావంటూ కామెంట్లు మొదట్లో ఎలాగోలా సర్దిచెప్పుకొన్నా.. రోజురోజుకీ విమర్శలు మరింత పెరుగుతోంటే తట్టుకోలేక ఏడ్చేసింది 20 యేళ్లమ్మాయి. తన ఆసక్తిని నిరూపించుకోవాలనుకుంది. తీరా అవమానాలు ఎదురయ్యేసరికి దాని జోలికే వెళ్లొద్దు అనుకుంది. కొన్ని రోజులు అలా చేసింది కూడా. అలాగని ఆగిపోతే తన గురించి మనమూ చెప్పుకోవాల్సిన అవసరముండేది కాదు. కానీ ఆ బక్కపలుచని అమ్మాయి తన గుండెలో కొండంత ధైర్యాన్ని నింపుకొని పోరాడింది కాబట్టే.. కేన్స్ వరకూ వెళ్లింది.

**లాక్‌డౌన్ దారి మార్చింది..** ఉత్తర్‌ప్రదేశ్‌లోని బర్నావా నాన్సీది. ఊళ్లో బతకడం కష్టమై వాళ్ల కుటుంబం ఢిల్లీకి చేరింది. తల్లి ఫ్యాక్టరీలో పనిచేసేది, తండ్రి టివి మెకానిక్. సివిల్స్‌కి సన్నద్ధమవుతున్న సమయంలో లాక్‌డౌన్. తినడానికే కష్టమైంది. శిక్షణ కోసం దాచుకున్న డబ్బుతో ధైర్యం చేసి, కెమెరా కొంది నాన్సీ, నిజానికి అమెకది చాలా పెదనద అడుగే. విఫలమైతే అమ్మ కష్టమంతా వృథా చేసినట్లే. అయినా ప్రయతిననద్దామనుకుంటే వనయతిరేకత ఎదురైంది. బంధువులే కాదు తండ్రి కూడా అమ్మాయివి ఇవన్నీ చేసి, పరువు తీయొద్దు అనేవారు. అయిన తన ప్రయత్నం అపలేదు. మార్కెట్లన్నీ తిరిగి తక్కువ ఖర్చుతో వస్త్రం కొని, దుస్తులు కుట్టి, ఆ వీడియోలను పోస్ట్ చేసేది. ఆలియాభట్, జాన్వీ కపూర్ వంటి సెలెబ్రిటీల డిజైనర్‌వేర్‌ని తక్కువ ఖర్చులో చేసి చూపించేది. ఇక్కడా తనే మోడల్. వదులైన, చినిగిన దుస్తులే కాదు. పాత వాటిని అందంగా తిరిగి తీర్చిదిద్దడం వంటివెన్నో సలహాలిచ్చేది. ఆ వీడియోలు కాస్తా వైరల్ అయ్యాయి. అలా నెమ్మదిగా అనుసరించేవారు పెరిగారు. డిస్రప్టర్ ఆఫ్ ద ఇయర్, ఫేవరెట్ ఫ్యాషన్ హెరిటేజ్ ఐకాన్ వంటి అవార్డులూ అందుకుంది.

**భయపడిందట....** యూట్యూబ్, ఇన్‌స్టాల్లో లక్షలకొద్దీ ఫాలొయర్లు పెరగడం చూసి, నాన్సీ చాలా ఆనందించిందట. కానీ కేన్స్ నుంచి ఆహ్వానం అందినప్పుడు మాత్రం భయపడిది. కేన్స్ అంటే మాటలా? పెద్ద పెద్ద తారలు వస్తారు. వాళ్లతో పోటాపోటీగా నిలవడమంటే మాటలుకాదు కదా! ఇంకా ఏం వేసుకోవాలి? అనే సందేహం అప్పటివరకూ తను చేసినవన్నీ అనుకరణవే. అలాగని వేరేవాళ్ల సాయం తీసుకునే స్థోమత లేదు. చివరికి తనే డిజైనింగ్ మొదలు పెట్టింది. క్లాత్ బజార్‌కి వెళ్లి 1000 మీటర్ల వస్త్రాన్ని కొనుక్కొచ్చింది. తొలి గౌను చేయడానికి ఏకంగా 30 రోజులు పట్టింది. దాని బరువు 20 కేజీలు. తరవాతి నెలలో మిగతా



మూడు పూర్తిచేసింది. 20 కేజీల గులాబీగౌనే.. భారతీయత ఉట్టిపడేలా తీర్చిదిద్దిన మోడరన్ శారీ, సస్టెయినబుల్ ప్యాంట్‌సూట్.. ప్రతిదీ చూపురుల ప్రశంసలు అందుకుంది తొలిసారి రెడ్ కార్పెట్ మీద నడక అన్న భయం, ఇంగ్లీష్ రాదన్న బెరుకూ ఏమాత్రం లేకుండా తన డిజైన్లను ప్రదర్శించింది నాన్సీ. అడిగిన ప్రశ్నలకు హిందీలోనే సమాధానం చెప్పింది. ఆమె ప్రతిభకే కాదు.. ధైర్యానికీ ప్రశంసలు దక్కాయి. బాలీవుడ్‌నటి సోనమ్ కపూర్ ఆమె డిజైన్లను మెచ్చుకోవడమే కాదు తనకో డ్రెస్ చేసిమ్మని కోరింది. డిజైనర్ మసాబా గుప్తా, రణ్‌వీర్‌సింగ్ వంటి ఎందరో ఆమె సాయం కోరుతున్నవారే. అందుకే ఈమె ఎవరా అని వెదుకుతున్న వారూ పెరిగారు. అన్నట్టూ ఆమె సోషల్ మీడియాకీ అభిమానులు పోటెత్తారు. ఇన్‌స్టాలో 21 లక్షలు, యూట్యూబ్‌ని దాదాపు 15 లక్షలమంది అనుసరి స్తున్నారు. ఇప్పటికీ ఇదంతా కలలాగే ఉంది. మా తమ్ముడు, అమ్మ అండగా లేకపోతే నేనిక్కడి వరకూ వచ్చేదాన్ని కాదు. ఒకప్పుడు అస్థిపంజరం అన్నవారే ఇప్పుడు దేశానికి గర్వ కారణం అంటున్నారు. అది మాత్రం మార్చిపోలేను. ఇక నుంచి సొంత డిజైన్లతో సంస్థను ఏర్పాటు చేయాలన్నది నా ముందున్న లక్ష్యం అంటోంది 23 ఏళ్ల నాన్సీ. ఆల్ద బెస్ట్ చెబుదామా మరి?

# పనీర్ మంచిదేనా..



**చాలామందికి చాలా ఇష్టమైంది పనీర్. దీంతో చేసినకూరలు, స్నాక్స్.. ఏవైనా మహత్తరంగా ఉంటాయి. పనీర్ రుచే కాదు, బలం కూడా. అయితే మార్కెట్లో దొరుకుతున్న పనీర్ మంచిదో కాదో తప్పకుండా తెలుసుకోవాలి. ఎలాగంటారా? అందుకు ఐదు మార్గాలున్నాయి.**

✸ అసలు పనీర్‌ను చూడగానే అర్థమైపోతుంది. అది మంచిదో కాదో. తాజా పనీర్ తెల్లగా లేదా క్రీమ్ రంగులో ఉంటుంది. ముదురు పసుపు రంగులో ఉన్నా లేదా మొత్తం ఒకే రంగులో కాకుండా..కొంత ఒక రంగులో, మరికొంత ఇంకో రంగులో ఉన్నా.. అది స్వచ్ఛమైంది కాదని గ్రహించాలి.

✸ ఓ చిన్న ముక్కను నలిపి చూస్తే కొద్ది మెత్తగా తగులుతుంది. నాణ్యమైంది మరీ మెత్తగా లేదా మరీ గట్టిగా ఉండదు.

✸. వాసన చూస్తే తెలిసీ తెలియనట్టుగా కొద్దిగా పాల మిఠాయి వాసన వస్తుంది. అలా కాకుండా గాఢమైన లేదా పుల్లటి వాసన వచ్చిందంటే స్వచ్ఛంగా లేదన్నమాట.

✸ పనీర్ ముక్కను నీళ్ల గ్లాసులో వేస్తే.. మంచిదైతే మునిగిపోయి, అడుగున చెక్కుచెదరకుండా ఉంటుంది. కల్తీది కరిగిపోతుంది లేదా విరిగిపోతుంది.

✸పనీర్‌ను నూనె లేకుండా పెనం మీద వేడి చేయండి. మంచిదైతే ఆకారం మారదు. కొద్దిగా తేమ బయటికొస్తుంది. అదే కల్తీ పనీర్ అయితే కరిగిపోతుంది లేదా అందులోంచి చాలా నీరు వస్తుంది.

# గ్లాసుకో ఆకృతి !











**చల్లచల్లని పానీయాలు తాగే వారు వాటిని సాదాసీదా గ్లాసుల్లో తాగేస్తామా ఏంటి? చూడ్డానికి ఇలా వన్నెచిన్నెలున్న గ్లాసులని ప్రయత్నించండి ముచ్చటగా ఉంటాయి. పార్టీలకు డైనింగ్ టేబుళ్లకి కొత్తదనం మోసుకొస్తాయి.**














# మొటిమలను తగ్గించే కలబంద !



చర్మానికి చల్లదనాన్ని అందించడమే కాదు. మోముపై ఏర్పడిన మొటిమలు, మచనచల్ని తగ్గించడంలోనూ కలబందను మించిన ఔషధం మరొకటి లేదని చెప్పడంలో సందేహం లేదు అందుకే దీన్ని వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగి స్తుంటారు. ఈ క్రమంలో కలబందతో పాటు ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం రండి.

మూడు టేబుల్‌స్పూన్ల కలబంద గుజ్జుకు రెండు టేబుల్‌స్పూన్ల పసుపు, రెండు టేబుల్‌స్పూన్ల రోజ్‌వాటర్ కలిపి మిక్సీ పట్టుకోవాలి. ఇందులో టేబుల్‌స్పూన్ శెనగపిండి వేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే ఇందులో మరికొంత రోజ్‌వాటర్ లేదంటే శనగపిండి వేసుకొని పేస్ట్‌లాగా చేసుకోవలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని 20 నిమిషాల పాటు ఉంచి ఆపై గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల మొటిమల సమస్యను ఇట్టే తగ్గించుకోవ

## చెలి చిట్కా

○ ఖాళీ చేసిన నెయ్యి లేదా నూనె ప్యాకెట్‌లో పప్పులు నిలువ చేసిన ఎంతో కాలం నిలువవుంటాయి. ○ ఎండు కొబ్బరిని సులభంగా తురమాలంటే దానిపై కొద్దిగా నీళ్ల చల్లి ఫ్రిజ్‌లో ఉంచాలి.

# అసలైన భక్తి



ధర్మనిష్ఠ, దానధర్మాలు, అతిథి సత్కారాలకు పెట్టింది పేరుగా జీవించేవాడో భక్తుడు. ఓ రోజు రాత్రి కుటుంబసభ్యులు, పనివారు కూడా నిద్రపోయాక తలుపు చప్పుడైంది. అతడెళ్లి తలుపు తీస్తే ఓ వృద్ధుడు- అన్నం తిని వారమైంది అన్నాడు దీనంగా. హృదయం ద్రవించి, అయ్యా! భగవంతుడి తరఫున నా ఆతిథ్యం స్వీకరించి, అనుగ్రహించు అన్నాడు. వృద్ధుడు భిక్ష ఆరగించి 'అన్నం పెట్టిన మీకు కృతజ్ఞతలు. కానీ భగవంతుడి ప్రస్తావన ఎందుకు మధ్యలో? ఆయనపై నాకు నమ్మకం లేదు అన్నాడు. అది విని భక్తుడు నిశ్చేష్టుడయ్యాడు. పరమాత్మ ఉనికిని ప్రశ్నిస్తాడేంటని బాధపడ్డాడు. వృద్ధుడు అంతటితో ఆగకుండా కనిపించని ఆ దేవుణ్ణి నమ్మడం వృథా! అంటూ ఎద్దేవా చేశాడు. దాంతో భక్తుడు ఆగ్రహించి.. అతడి ముందున్న పళ్లెం లాక్కుని బయటకు గెంటేశాడు. ఆ రాత్రి కళలో దైవం కనిపించి ఆకలి తీరకుండానే ఆ వృద్ధుణ్ణి గెంటేశావేం నాయనా?అన్నాడు. అది విన్న పరమాత్మ 'నాయనా! ఏళ్ల తరబడి అతను నా ఉనికిని సందేహిస్తూ, నిందిస్తున్నా.. భరిస్తూనే ఉన్నాను. అతడి అవసరాలు తీరుస్తూనే ఉన్నాను. నాస్తికుల్నీ ఆదరించే స్వామి అవ్యాజ ప్రేమ ఆ భక్తుణ్ణి ముగ్ధుణ్ణి చేసింది.

ఆధ్యాత్మికం

# వాషింగ్ మెషీన్ ఉపయోగంలో జాగ్రత్తలు..

**వాషింగ్ మెషీన్‌ని ఎందుకు ఉపయోగిస్తారు? అదేం ప్రశ్న..బట్టలుతకడానికి అంటారా? అది నిజమే కానీ వాటితో పాటు మరికొన్ని వస్తువుల్ని సైతం ఇందులో శుభ్రం చేయచ్చంటున్నారు నిపుణులు. ఇంతకీ అవేంటి? వాటిని మెషీన్‌లో వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకుందాం..**



◆ పిల్లలు ఆడుకునే సాఫ్ట్ టాయ్స్, క్లాత్ లేదా ఫర్ మెటీరియల్‌తో తయారుచేసిన బొమ్మలు త్వరగా మురికి పడతాయి వాటిని కూడా మెష్ బ్యాగ్‌లో వేసి 'క్విక్ వాష్' ఆప్షన్ ఎంచుకుంటే చిటికెలో కొత్త వాటిలా మారపోతాయి.

◆. కిచెన్‌లో తరచూ ఉపయోగించే స్పాంజ్‌లు, సిలికాన్ ట్రివెట్స్ (వేడి గిన్నెల అడుగున వేసే మ్యాట్), వేడి గిన్నెలు దింపడానికి ఉపయాఎగించే సిలికాన్ మిట్స్/అవెన్ మిట్స్ సిలికాన్ గ్లౌజులు.. వంటివీ వాషింగ్ మెషీన్‌లో వేసి శుభ్రం చేసుకోవచ్చు. అయితే వీటి కోసం మరీ వేడి నీళ్లుకాకుండా గోరువెచ్చటి నీళ్ల వచ్చేలా ముందు మెషీన్‌లో ఆప్షన్‌ను సెట్ చేసుకోవాల్సి ఉంటుంది.

◆. ప్రస్తుతం సౌందర్య పోషణలో భాగంగా ఆప్షన్‌ను సెట్ చేసుకోవాల్సి ఉంటుంది.

◆ ప్రస్తుతం సౌందర్య పోషణలో భాగంగా లూఫా స్పాంజ్‌లను ఉపయోగించడం కామనైపోయింది. ఈ క్రమంలో చర్మంపై ఉన్న మురికి, మృతకణాలు ఇందులోకి చేరతాయి. కాబట్టి వీటినీ తరచూ శుభ్రం చేయాల్సిందే. ఈ క్రమంలో వీటిని మెష్ బ్యాగ్‌లో ఉంచి మెషీన్‌లో వేయచ్చు.

◆. హెయిర్ టైస్, హెడ్ బ్యాండ్స్, రబ్బర్ బ్యాండ్స్.. వంటి హెయిర్ యాక్సెసరీస్ త్వరగా జిడ్డుగా మారి పోతాయి. అయితే వీటిని కూడా మెష్ బ్యాగ్‌లో వేసి వాషర్‌లో వేసేయచ్చు.

◆. ప్రస్తుతం ఏ దుస్తులు వేసుకున్నా బెల్టు పెట్టుకోవడం ఫ్యాషనైపోయింది. కాబట్టి వీటిని ఉతకానుకున్నప్పుడు మెష్ బ్యాగ్‌లో వేసి వాషింగ్ మెషీన్‌లో వేసేయచ్చు. తద్వారా వాటికి ఉండే మెటల్ మార్డ్‌వేర్ పాడవకుండా జాగ్రత్తపడచ్చు.

# ఫేస్ మసాజ్ మంచిదే !

ముఖం మీద స్క్రబ్ రాసుకోవటం మంచిదే. దీనివల్ల మృత కణాలు తొలగిపోతాయి. ముఖ్యంగా దుమ్ము, ధూళి కారణంగా ముఖం మీద అట్టకట్టి నట్లుంది. దీనివల్ల సిబం ఉత్పత్తి అయి చర్మం జిడ్డుగా మారి రకరకాల సమస్యలు వస్తాయి. అందుకే స్క్రబర్స్‌తో ముఖాం రుద్దుకోవాలి.

స్క్రబ్ చేసే ముందు కచ్చితంగా ముఖాన్ని గోరు వెచ్చటి నీటితో కడిగేయాలి. ఆ తర్వాత మెత్తని టవ్‌లో తుడుచుకోవాలి. ఇలా స్మూత్‌గా ఉన్నప్పుడే స్క్రబ్ చేసుకోవాల్సి ఉంటుంది.

బొబ్బాయి స్క్రబ్, గ్రీన్ టీ స్క్రబ్, కోకనట్-నిమ్మ స్క్రబ్, కుకుంబర్ మింట్ స్క్రబ్. లాంటి చల్లని స్క్రబ్స్ మాత్రమే ముఖం మీద అప్లై చేయాలి. ఇలా చేయటం వల్ల చర్మం చల్లగా ఉంటుంది. స్క్రబర్స్‌తో మరీ గట్టిగా చర్మాన్ని రుద్దుకూడదు. దీనివల్ల చర్మం ఎర్రగా కందిపోతుంది. మరిన్ని చర్మ సమస్యలు వస్తాయి. మొత్తానికి ముఖ చర్మం బట్టి స్క్రబర్స్ ఎంపిక చేసుకోవాలి. ముఖ చర్మం మీద మసాజ్‌లా మెలగా రుద్దాలి. దీని వల్ల రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. ముఖం కాంతివంతంగా మెరుస్తుంది.

# ఎలిమినేషన్ అంచున పాక్

## క్లిష్ట పరిస్థితుల్లో దాయాది జట్టు

## టి 20లో తలకిందులైన అంచనాలు

## సూపర్ 8 రేసులో భారత్, అమెరికా




**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024, 9వ షెడ్యూల్ టోర్నీలో దాయాది పాకిస్థాన్ జట్టు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. అంచనాలను తల్లకిందులు చేస్తూ సూపర్ 8 రేసులో వెనుకబడి పోయింది. దీంతో దాదాపు ఎలిమినేషన్ అంచు వరకూ చేరుకుంది. ఈ వరల్డ్ కప్ టోర్నీలో మొత్తం 20 టీములు నాలుగు గ్రూపులుగా తలపడుతున్నాయి. ఆయా గ్రూపుల్లో టాప్ టూ పొజిషన్‌లో నిలిచిన జట్లు సూపర్ 8లోకి అడుగుపెడతాయి. టోర్నీ ప్రారంభంలో గ్రూప్ ఎ లో హేమాహేమీలైన భారత్, పాకిస్థాన్‌లు సూపర్ 8లోకి చేరతాయని అంచనాలు వేశారు. అయితే ఇప్పుడా అంచనాలన్నీ తల్లకిందులయ్యాయి. ఇండియాతో ఇటీవల జరిగిన మ్యాచ్‌లో పాక్ ఓడడంతో సూపర్ 8 అవశాం క్లిష్టం చేసుకుంది. ఇదే సమయంలో క్రికెట్‌పై పట్టు లేని అమెరికా వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిచి భారత్‌తో పాటు, సూపర్ 8 రేసులోకి చేరుకుంది. అనుకోని పరిస్థితుల్లో మిగిలిన రెండు మ్యాచ్‌లలోనూ పాక్ గెలిచినా ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇక గ్రూప్ ఎ లో సూపర్ 8కు అవకాశాలను చూస్తే పాకిస్థాన్ ఇప్పటికే వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇప్పుడు మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో భారీ విజయాలు అందుకుంటేనే పాక్‌కు సూపర్ 8కు అవకాశాలు ఉంటాయి. ఈ నెల 11న కెనడా, 16న ఐర్లాండ్‌తో పాక్ ఆడుతోంది. ఈ రెంటిలోనూ గెలిస్తే పాక్ ఖాతాలో 4 పాయింట్లు చేరి సూపర్ 8కి చేరుకునే వీలుంది. ఏ ఒక్కటి ఓడినా ఎలిమినేట్ అవుతుంది. కాగా ఇండియా వరుసగా ఐర్లాండ్, పాకిస్థాన్‌పై రెండు మ్యాచ్‌లోనూ నెగ్గింది. ఇప్పటికే భారత్ 4 పాయింట్లతో మెరుగైన రన్ రేట్ 1.455తో గ్రూప్ ఎ లో టాప్ పొజిషన్‌లో ఉంది. సూపర్ 8కి చేరాలంటే భారత్‌కు ఒక్క విజయం చాలు. ఈ నెల 12న అమెరికా, 15న కెనడాతో తలపడనుంది. వీటిలో ఏ ఒక్కటి నెగ్గనా సరిపోతుంది. రెంటిలోనూ నెగ్గితే గ్రూప్ ఎ లో టాప్ పొజిషన్‌లో ఉంటుంది. కాగా ఇప్పటి వరకూ అమెరికా రెండు విజయాలు అందుకుంది. బలమైన పాకిస్థాన్‌ను ఓడించి సంచలనం సృష్టించింది. ప్రస్తుతం 4 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. భారత్‌తో 12న, 14న ఐర్లాండ్‌తో ఆడనుంది. కానీ మరో సారి సంచలనం చేస్తే సూపర్ 8కి చేరుతుంది. అలాగే తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన ఐర్లాండ్‌కు సూపర్ 8కి చేరుకునే అవకాశాలు తక్కువ. ఐర్లాండ్‌కు ఉన్న ఈ కొద్ది అవకాశం కూడా మూడు జట్ల మీద ఆధారపడి ఉన్నాయి. అమెరికా, కెనడా, పాకిస్థాన్‌ను దాటి ఐర్లాండ్ సూపర్ 8లోకి వచ్చే ఛాన్స్ అరుదనే చెప్పవచ్చు. ఈ నెల 14న అమెరికా, 16న పాకిస్థాన్‌తో ఐర్లాండ్ తలపడనుంది. ఈ మ్యాచ్‌ల్లో ఒక్కటి ఓడినా టోర్నీ నుండి బయటకు వెళ్లాల్సిందే. ఇక మొదటి మ్యాచ్‌లో అమెరికాతో ఓడిన కెనడా, రెండో మ్యాచ్ ఐర్లాండ్‌పై అద్భుత విజయం అందుకుంది. పాయింట్ల పట్టికలో ఒక విజయం, 2 పాయింట్లతో కెనడా మూడవ స్థానంలో ఉంది. ఈ నెల 11న పాకిస్థాన్, 15న భారత్‌తో పోటీ పడనుంది. ఈ రెండు మ్యాచ్‌ల్లో కెనడా మళ్లీ సంచలనం చేస్తే తప్ప విజయం దక్కే అవకాశం లేదు. కెనడా ఒక్క మ్యాచ్ గెలిచినా సూపర్ 8 రేసు మరింత ఆసక్తికరంగా మారుతుంది.

## ఆట

## భారత్ టెన్నిస్ స్టార్‌కు కెరీర్ బెస్ట్ ర్యాంకు



**ఢిల్లీ:** కెరీర్ బెస్టు ర్యాంకును భారత్ టెన్నిస్ యువ సంచలనం సుమిత్ నాగల్ సాధించాడు. అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) తాజాగా ప్రకటించిన ర్యాంకులలో సుమిత్ 18 స్థానాలు ఎగబాకి 713 ఏటీపీ పాయింట్లతో 77వ ర్యాంకుకు చరాడు. జర్మనీ వేదికగా ముగి సిన హీల్‌బ్రోన్ నెకర్‌కప్ ఛాలెంజర్ ఈవెంట్‌లో టైటిల్ నెగ్గడంతో సుమిత్ ర్యాంకు మెరుగు పడింది. దీంతో అతడు రాబోయే పారిస్ ఒలింపిక్స్‌లో సింగిల్స్ విభాగంలో భారత్ తరఫున పాల్గొనేందుకు కోటాను దక్కించుకున్నట్లయింది. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కాగా ఈ ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్ నెగ్గిన ఇటలీకి చెందిన జానిక్ సిన్నర్ నొవాక్ జొకోవిచ్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానం దక్కించుకున్నాడు. 1973 నుండి ఏటీపీ ర్యాంకులు మొదలుకాగా, ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన తొలి ఇటలీ ప్లేయర్‌గా సిన్నర్ రికార్డులకెక్కాడు. భారత్‌కు చెందిన అల్కారజ్ 2వ ర్యాంక్‌కు ఎగబాకగా, తర్వాతి స్థానాల్లో జొకో, జ్వెరెఫ్ ఉన్నాయి. మహిళల సింగిల్స్‌లో ఇగా స్వియాటెక్ నంబవర్ వన్ ర్యాంకులో కొనసాగుతోంది.

## భారత్ అథ్లెట్ గుల్వీర్ సింగ్ సరికొత్త జాతీయ రికార్డు




**ఢిల్లీ:** భారత్ యువ అథ్లెట్ గుల్వీర్ సింగ్ సరికొత్త జాతీయ రికార్డును నెలకొల్పాడు. గత ఏడాది హాంగ్జో ఆసియా క్రీడల్లో కాంస్యం గెలిచిన భారత్ అథ్లెట్ గుల్వీర్ సింగ్ 5000 మీటర్ల రేసులో మరోసారి రికార్డు నెలకొల్పాడు. అమెరికా వేదికగా జరుగుతున్న పోర్ట్‌లండ్ ట్రాక్ ఫెస్టివల్‌లో ఈ ఉత్తరప్రదేశ్ యువకుడు గుల్వీర్ సింగ్ 13 నిముషాల 18.32 సెకన్లలో పరుగును పూర్తి చేసి రెండో స్థానంలో నిలిచాడు. ఇదే సమయంలో దీంతో పాటు, నేషనల్ రికార్డునూ బ్రేక్ చేశాడు. గతంలో ఈ ఘనత అవిశాశ్ సాబ్లె 13 నిముషాల 19.30 సెకన్ల పేరిట ఉండేది. పోర్ట్‌లండ్ ఈవెంట్‌లో అమెరికా అథ్లెట్ డైలన్ జాకబ్స్ 13 నిముషాల 18.8 సెకన్లతో అగ్రస్తానం దక్కించుకోగా, బారత్‌కు చెందిన కార్తీక్ కుమార్ 17వ స్థానంలో నిలిచాడు.

## భారత్ గడ్డపై హాకీ వరల్డ్ కప్



**ఢిల్లీ:** భారత్ గడ్డపై త్వరలో హాకీ విశ్వ సమరం జరగనుంది. ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పురుషుల జూనియర్ వరల్డ్ కప్ టోర్నీకి ఇండియా ఆతిథ్యమివ్వనుంది. ఈ మెగా టోర్నీ నిర్వహణకు సంబంధించిన హక్కులను భారత్‌కు అప్పగిస్తూ అంతర్జాతీయ హాకీ ఫెడరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో 2025 డిసెంబరులో ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ పురుషుల జూనియర్ వరల్డ్ కప్ టోర్నీ షురూ కానుంది. ఈ సారి రికార్డు స్థాయిలో టైటిల్ కోసం ఏకంగా 24 జట్లు పోటీ పడుతున్నాయి. గత ఏడాది మలేషియా 2024 హాకీ వరల్డ్ కప్ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చింది. అత్యంత ఆసక్తికరంగా జరిగిన ఈ టోర్నీలో జర్మనీ విజేతగా నిలిచింది. గతంలో మూడు సార్లు ఇండియాలో ఈ టోర్నీ జరిగింది. 2013, 2016, 2021లో భారత్ ఈ పోటీలకు ఆతిథ్యం ఇచ్చింది. కాగా దీనిపై మంగళవారం భారత్ హాకీ ఫెడరేషన్ అధ్యక్షుడు దిలీప్ టర్కీ స్పందిస్తూ వచ్చే ఏడాది జరిగే హాకీ వరల్డ్ కప్ టోర్నీ భారత్‌లో నిర్వహించేందుకు అంతర్జాతీయ హాకీ ఫెడరేషన్ నిర్ణయించిదని తెలిపారు. ప్రపంచ హాకీలో భారత్ పురోగతికి ఈ ప్రతిష్టాత్మక టోర్నీ కొలమానం కానుందన్నాడు. అంతేకాకుండా హాకీ అభివృద్ధి కోసం ఫెడరేషన్ పడుతున్న తాపత్రయం భావి తరాలకు తెలియనుందని చెప్పారు.

## ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ షూటర్ సురభికి రజతం



**ఢిల్లీ:** సురేంద్ర సింగ్ స్మారక జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ షూటర్ సురభి భరద్వాజ్ రజత పతకంతో మెరిసింది. భోపాల్ వేదికగా జరిగిన జాతీయ షూటింగ్ పోటీల్లో మహిళల 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో సురభి 621.8 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. అయితే రాజస్థాన్ షూటర్ మణిని కౌశిక్ 621.9 పాయింట్లతో స్వర్ణ పతకాన్ని దక్కించుకోగా, కేవలం ఒకే ఒక్క పాయింట్ తేడాతో సురభి పసిడి పతకాన్ని చేజార్చుకుంది. మరోవైపు మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్‌లో సురభి 425.9 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచి నిరాశ పరిచింది. ఈ విభాగంలో ప్రియ 461.4 పాయింట్లు, మాణిని 448.6 పాయింట్లతో పతకాలను కైవసం చేసుకున్నారు.

# వాణిజ్యం

## సెన్సెక్స్ డౌన్..నిఫ్టీ అప్!

### లాభపడిన మిడ్, స్మాల్‌క్యాప్ సూచీలు

**ముంబై జూన్ 11:** దేశీయ స్టాక్‌మార్కెట్లు వారంలో రెండోరోజు మందగమనంతో ముగిసాయి. నిఫ్టీ 23,300 స్థాయికి దిగువన ముగిసింది. మీడియా ఆయిల్ గ్యాస్ రియాల్టీ స్టాక్స్‌కు లాభాలు కలిగితే ఎఫ్ఎంసిజి, ఫార్మా, ప్రైవేటు బ్యాంకు షేర్లు క్షీణించాయి. స్టాక్ గణాంకాలనుచూస్తే ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 33.49 పాయింట్లు క్షీణించి 76,456.59 పాయింట్ల వద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచి 5.65 పాయింట్లు పెరిగి 23,264.85 పాయింట్ల వద్ద స్థిరపడింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచి 0.74శాతం, స్మాల్‌క్యాప్ సూచి 0.95శాతం పెరిగాయి. రెండు సూచీలు కూడా రెండువారాల గరిష్టాన్ని నమోదు చేసాయి. మార్కెట్‌పరంగా బిఎస్ఇలో 2475 షేర్లు పెరిగాయి. 1388 షేర్లు క్షీణించగా మరో 106 కంపెనీల షేర్లు స్థిరంగా కనిపించాయి. ఈవారంలో విడుదలయిన ఐపిఒ నీట్రావెన్యూస్ టెక్నాలజీకి భారీ స్పందన వచ్చింది. 7.16 రెట్లు కొనుగోళ్లుజరిగినట్లు స్టాక్ గణాంకాలు చెపుతున్నాయి. ముందురోజు ప్రారంభించిన బిడ్డింగ్ బుధవారం ముగుస్తోంది. ఐపిఒ ఇష్యూ ధరను 88 నుంచి 93 రూపాయలుగా నిర్ణయించింది. ఇన్వెస్టర్లు 161 ఈక్విటీషేర్లు ఆపై గుణిజాల్లో కొనుగోలు చేసుకోవచ్చు. నిఫ్టీలో మీడియా సూచి 1.83శాతం పెరిగింది. నజారా టెక్నాలజీస్ 5.17శాతం, సన్‌టివి నెట్‌వర్క్ 3.55శాతం, హాత్‌వే కేబుల్ డేటా కామ్ 3.39శాతం, పివిఆర్ ఐనాక్స్ 2.64శాతం, టిప్స్ ఇండస్ట్రీస్ 2.14శాతం, డిష్‌టివి ఇండియా 2.01శాతం, టివి18 0.61 శాతం, నెట్‌వర్క్ 18 మీడియా ఇన్వెస్ట్‌మెంట్స్ 0.28శాతం, జీ ఎంటర్‌ప్రైజెస్ 0.23శాతం సరేగామా ఇండియా 0.01శాతం చొప్పున పెరిగాయి. కీలకమైన స్టాక్స్ ఎస్‌బై 0.34శాతం పెరిగింది. మహీంద్ర కంపెనీ 0.82శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 0.11శాతం, రైల్ వికాస్ నిగమ్ 4.28శాతం చొప్పున పెరిగాయి. రైల్‌టెల్ కార్పొరేషన్ 8.89 శాతం పెరిగింది. 11.23 కోట్ల మేర వర్క్ ఆర్డర్ వచ్చిందని ప్రకటించడంతో షేర్లు పెరిగాయి. ట్రాన్స్ ఫార్మర్స్, రెక్టిఫయర్స్ ఐదు శాతం ఎగువన ముగిసాయి. సుజ్లాన్ ఎనర్జీ 1.79శాతం, పిటిసి ఇండస్ట్రీస్ 3.83శాతం, ఎన్ఎల్‌సి ఇండియా 1.50శాతం చొప్పున ముగిసింది. 9.95శాతం ఎన్బీసిసి పెరిగింది. యూరోపియన్ మార్కెట్లు క్షీణిస్తే ఆసియామార్కెట్లు దిగువస్థాయిలోనే ముగిసాయి. ఫెడ్‌రిజర్వు నిర్ణయాలు, అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలపై ఇన్వెస్టర్లు వేచిచూసేధోరణి అనుసరించారు. ఫెడ్ తన వడ్డీ రేట్ల నిర్ణయాలను 12వ తేదీ విడుదలచేయనున్నది. వాల్‌స్ట్రీట్ కొద్దిగా లాభాల్లోనే ముగిసింది. ఎస్అండ్‌పి 500 నాస్‌డాక్ రికార్డు స్థాయిలోముగిసాయి. డౌజోన్స్ సానుకూలంగా 0.2 శాతం పెరిగింది. ఎస్అండ్‌పి 500 0.3శాతం పెరిగాయి.



## అనిల్ అంబానీ షేర్ల ర్యాలీ..




**ముంబై, జూన్ 11:** దివాలా తీసిన బిలియనీర్, అంబానీ సోదరుడు అనిల్‌కు మంచిరోజులు రావడంతో ఆయన కంపెనీలు కూడా ఇన్వెస్టర్లలో కొత్త ఆశలు చిగురింపచేస్తున్నాయి. ఈ క్రమంలో గత కొన్ని నెలలుగా అనిల్ అంబానీకి చెందిన అనేక కంపెనీలు తుఫాన్ రాబడులను అందిస్తున్నాయి. రిలయన్స్ పవర్ షేర్లు మంగళవారం దాదాపు 7శాతం పెరిగి రూ.28 స్థాయికి చేరాయి. దీనికి ముందు సోమవారం నాటు కంపెనీ షేర్లు రూ.26.07 వద్ద ముగిసాయి. రిలయన్స్ పవర్ షేర్లు గత కొన్ని సంవత్సరాల్లో 2300శాతం కంటే ఎక్కువ రాబడిని ఇన్వెస్టర్లకు అందించింది. ఈ కాలంలో పవర్ కంపెనీ షేర్ల ధర ఒక్కోటి రూ.1 నుంచి రూ.28 కి పెరిగాయి. రిలయన్స్ పవర్ షేర్లు యేడాది గరిష్టస్థాయి రూ.34.35గా ఉండగా, యేడాది కనిష్ట స్థాయి ధర రూ.13.80గా ఉంది. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ షేర్లు భారీ పతనం తర్వాత గత 4యేళ్లలో మల్టీబ్యాగర్ రిటర్న్‌నపై ఇచ్చింది. రిలయన్స్ షేర్లు మార్చి 27, 2020న రూ.1.13 వద్ద ఉండగా, జూన్ 11, 2024న కంపెనీ షేర్లు రూ.28కి చేరుకున్నాయి. రిలయన్స్ పవర్ షేర్లు కేవలం 4 సంవత్సరాల వ్యవధిలో పెట్టుబడిదారులకు 2300శాతం కంటే ఎక్కువ రాబడిని అందించాయి. ఎవరైనా ఇన్వెస్టర్ మార్చి 27, 2020న రిలయన్స్ పవర్ షేర్లలో రూ.లక్ష పెట్టుబడి పెట్టి దానిని ఇప్పటి వరకు కొనసాగించి ఉన్నట్లయితే ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం దానివిలువ రూ.24.77 లక్షలుగా ఉండేది. జూన్ 12, 2023న రిలయన్స్ పవర్ షేర్లు రూ.15.85 వద్ద ఉన్నాయి. జూన్ 11, 2024న కంపెనీ షేర్లు రూ.28కి చేరుకున్నాయి. అలాగే గత నెలల్లో రిలయన్స్ పవర్ షేర్లు దాదాపు 40శాతం పెరిగాయి. మార్చి 13, 2024న కంపెనీ షేర్లు రూ. 20.38 వద్ద ఉన్నాయి. జూన్ 11, 2024న షేర్లు రూ.28 కి చేరుకున్నాయి.

## బెల్‌కాన్ కాగ్నిజెంట్ పరం!

**వాషింగ్టన్, జూన్ 11:** ప్రముఖ ఐటి కంపెనీ కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ కార్పొరేషన్ సిన్సినాటి, ఒహియోకు చెందిన ఇంజినీరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సర్వీస్ ప్రొవైడర్ 'బెల్‌కాన్'ను కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించింది. కాగ్నిజెంట్ కంపెనీ ఇప్పుడు బెల్‌కాన్‌ను 1.3 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనున్నట్లు తెలిసింది. అంటే భారతీయ కరెన్సీ ప్రకారం సుమారు రూ.10,800 కోట్లు. కాగ్నిజెంట్ ఈ కంపెనీని కొనుగోలు చేసిన తర్వాత తన పరిధిని మరింత విస్తరించనుంది. ఇక బెల్‌కాన్ విషయానికి వస్తే, ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా సుమారు 60 కంటే ఎక్కువ దేశాల్లో తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఇందులో ఏకంగా 10వేల కంటే ఎక్కువ మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. జనరల్ మోటార్స్, రోల్స్ రాయిస్, బోయింగ్, అమెరికా నేవీ, నాసా వంటి సంస్థలకు ఈ కంపెనీ సేవలు అందిస్తోం ది. కంపెనీ విక్రయానికి సంబంధించిన అధికారిక ప్రకటనను బెల్‌కాన్ అధికారికంగా ప్రకటించలేదు.



## ఓపెన్‌ఏఐతో ఆపిల్ టైఅప్

**వాషింగ్టన్, జూన్ 11:** ప్రపంచ నం.1 కంపెనీ ఆపిల్ తన ఉత్పత్తుల్లో చాట్‌జిపిటి చాట్‌బాట్‌ను వినియోగించేందుకు ఓపెన్‌ఏఐతో ఒప్పందం చేసుకుంటున్నట్లు ప్రకటించింది. సోమవారం కాలిఫోర్నియాలోని ప్రధాన కార్యాలయంలో జరిగిన వరల్డ్‌వైడ్ డెవలపర్ కాన్ఫరెన్స్ 2024లో ఈ మేరకు తమ భాగస్వామ్యాన్ని వెల్లడించింది. ఈ యేడాది చివరి వరకు ఆపిల్ ఉత్పత్తుల్లో చాట్‌జిపిటి అందుబాటులోకి వస్తుందని తెలిపింది. ఎలాంటి లాగిన్ వివరాలు అవసరం లేకుండానే ఈ చాట్‌బాట్‌ను వినియోగించుకోవచ్చని పేర్కొంది. మైక్రోసాఫ్ట్ పెద్ద మొత్తంలో ఇన్వెస్ట్ చేసిన ఓపెన్‌ఏఐతో ఆపిల్ ఒప్పందం చేసుకుంటున్నట్లు ప్రకటించిన కాసేపటికే ఆపిల్ షేర్లు పుంజుకున్నాయి. కానీ ఈ కాన్ఫ రెన్స్‌లో మరిన్ని జనరేటివ్ ఏఐలకు సంబంధించిన ప్రకటనలు వస్తాయని ఆశించిన దీర్ఘకాల పెట్టుబడిదారులకు నిరాశకలిగించింది. దాంతో సోమవారం మార్కెట్ ముగిసే సమయానికి ఆపిల్ షేర్లు రెండు శాతం నష్టపోయాయి. డెవలపర్ కాన్ఫరెన్స్‌లో భాగంగా ఆపిల్ విజన్ ప్రో మిక్స్‌డ్-రియాలిటీ హెడ్‌సెట్, ఐఓస్18 ఆపరేటింగ్ సిస్టమ్‌ను ఆవిష్కరించింది. రియాలిటీ హెడ్‌సెట్, ఐఓస్ 18 ఆపరేటింగ్ సిస్టమ్‌ను ఆవిష్కరించింది. రియాలిటీ హెడ్‌సెట్ విజన్ ప్రోను చైనా, జపాన్‌తో సహా మో ఎనిమిది దేశాల్లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపింది. 'సిరి'లోనూ కొన్ని మార్పులు తీసుకొచ్చినట్లు ఆపిల్ పేర్కొంది. అన్ని ఆపిల్ సూట్ యాప్స్‌లో 'ఆపిల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)'ను తీసుకురానున్నట్లు తెలిపింది.





## 50% పెరిగిన ఉల్లి ధర..

**ముంబై, జూన్ 11:** దేశంలో ఎన్నికల ముగిశాయి. కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి గంటలు కూడా గడవకముందే సామాన్యులకు ఉల్లి కన్నీరు పెట్టిస్తోంది. ఇప్పటికే పప్పు ఉప్పుల ధరలతో సతమతమవుతున్న వారు కూరగాయలు, ఉల్లి వంటి నిత్యావసరాలను కూడా కొనలేని పరిస్థితులు కొనసాగుతున్నాయి. తాజాగా ఉల్లి ధరలు పెరగడంతో హోటళ్లలో తినడం కూడా ఖరీదుగా మారిపోతోంది. వాస్తవానికి మహారాష్ట్రంలోని లాసల్‌గావ్ మార్కెట్‌లో ఉల్లి టోకు ధర సగటున 30శాతం నుంచి 50శాతం వరకు పెరగడంతో దేశంలో భారీగా ధరల పెరుగుదల కొనసాగుతోంది. గిరాకీ, సరఫరా మధ్య అంతరం పెరగడమే ధరల పెరుగుదలకు కారణమని భావిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో అవసరానికి అనుగుణంగా ఉల్లి సరఫరా కావడం లేదు. ఇటీవలి రోజుల్లో ఉల్లి ధరలు 30 నుంచి 50శాతం పెరిగాయి. లాసల్‌గావ్ మండిలో సగటు ఉల్లి ధర క్వింటాల్‌కు రూ.2130గా పలికింది. జూన్ 15 నాటికి ఉల్లి ధర క్వింటాల్‌కు రూ.2,250 వరకు పెరగవచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మండీలకు ఉల్లి రాక తగ్గడంతో ధరలపై ప్రభావం పడింది. ఒకవైపు ఖరీఫ్ సాగుతో రైతులు బిజీ బిజీగా ఉండగా, మరోవైపు ఉల్లి ఎగుమతిపై నిషేధం ఎత్తివేత కోసం కూడా ఎదురుచూస్తున్నారు. దీంతో గత 4 రోజులుగా ధరలపై ప్రభావంపడింది. ఎన్నికలు ముగిసిన తర్వాత ముంబైలో టమాటా, ఉల్లిపాయలు, బంగాళదుంపల ధరలు పెరగడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన వేడి, అకాల వర్షాల కారణంగా ఈ పంటకు భారీ నష్టం వాటిల్లడం పెరుగుదలకు దారితీసింది.



## సూపర్ సోలార్ ఐపిఒ..

**ముంబై, జూన్ 11:** మోడీ ప్రభుత్వందేశంలో సోలార్ విద్యుత్, గృహాలకు సోలార్ విద్యుత్ అందించడంపై దృష్టిసారించడంతో ఈ రంగంలోని కంపెనీలపై ప్రజల దృష్టి మళ్లుతోంది. సోలార్ కంపెనీ జీపి ఎకో సొల్యూషన్స్ ఇండియా జూన్ 14 నుంచి జూన్ 19 వరకు ఈ ఇష్యూలో జూన్ 13న యాంకర్ ఇన్వెస్టర్ల కోసం తెరవబడుతుంది. తాజా ఐపిఒలో ఒక్కో షేరుకు ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.90 నుంచి రూ.94గా నిర్ణయించింది. ఒక్కో షేరు ఫేస్ వాల్యూ రూ.10గా కంపెనీ నిర్ణయించింది. నోయిడాకు చెందిన ఈ కంపెనీ తాజా ఐపిఒ ద్వారా రూ.30.79 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పెట్టుబడిదారుల కోసం కంపెనీ లాట్ పరిమాణాన్ని 1,200 ఈక్విటీ షేర్లుగా నిర్ణయించింది. కార్పొరేట్ కేపిటల్‌వెంచర్స్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా ఉంది. కార్పొరేట్ కేపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇటీవలినెలల్లో క్రియేటివ్‌గ్రాఫిక్స్, ట్రస్ట్ ఫిన్‌టెక్, ఆల్పెక్స్ సోలార్, అస్కోనెట్ టెక్నాలజీస్, రాకింగ్‌డీల్స్, ఎక్స్‌సెంట్ మైక్రోసెల్, ఒరియానా పవర్, ద్రోణాచార్య, క్రేయాన్ అడ్వర్టైజింగ్‌లతో సహా విజయవంతమైన ఎస్ఎంఇ ఐపిఒలను పూర్తి చేసింది. నోయిడాకు చెందిన ఈ కంపెనీ తాజా ఐపిఒ ద్వారా రూ.30.79 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పెట్టుబడిదారుల కోసం కంపెనీలాట్ పరిమాణాన్ని 1,200 ఈక్విటీ షేర్లుగా నిర్ణయించింది. కార్పొరేట్ కేపిటల్ వెంచర్స్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా ఉంది. కార్పొరేట్ కేపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇటీవలి నెలల్లో క్రియేటివ్ గ్రాఫిక్స్, ట్రస్ట్ ఫిన్‌టెక్, ఆల్పెక్స్ సోలార్, అస్కోనెట్ టెక్నాలజీస్, రాకింగ్ డీల్స్, ఎక్స్‌సెంట్ మైక్రో సెల్, ఒరియానా పవర్, ద్రోణాచార్య, క్రేయాన్ అడ్వర్టైజింగ్‌లతో సహా ఎస్ఎంఇ ఐపిఒలను పూర్తిచేసింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.